



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు, రేపు 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు 4



# సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మూల మంత్రాలు

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేవలం సచివాలయానికే పరిమితం కాకుండా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పందువారిపేటలో బుధవారం నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' గ్రామసభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ గత పాలకులు తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని, రీ-సర్వే 2.0 పేరుతో జరిగిన పొరపాట్లను సరిదిద్ది అసలైన రైతులకు హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. 22(ఎ) జాబితా నుంచి 16 లక్షల ఎకరాలను మినహాయించి భూ సమస్యలకు పరిష్కారం చూపామన్నారు.

- గత పాలకుల పాపాల్ని కడిగి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- 16 లక్షల ఎకరాలు 22(ఎ) జాబితా నుంచి తొలగింపు
- రీ సర్వే 2.0తో రాష్ట్రంలో భూ వివాదాలన్నీ పరిష్కారం
- పి.గన్నవరం 'మీ భూమి-మీ హక్కు' గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు 2










# ఎన్ఆర్ఐల అండతో తెలుగుదేశం జెండా రెపరెపలు

- చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో ప్రవాసంధ్రులు అండగా నిలిచారు
- ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంలో వారి కృషి మరువలేనిది
- తెలుగు జాతిని నెం.1గా చేసే బాధ్యత తీసుకుందాం
- 2029 ఎన్నికల్లో ఎన్డీయేను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది
- గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి నారా లోకేష్ 6

టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు, చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐలు అందించిన మద్దతు, చూపిన చొరవ మరువలేనిదని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంలో విదేశాల్లోని తెలుగు వారి కృషి అత్యంత కీలకమైనదన్నారు. వారి అండతోనే రాష్ట్రంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడుతోందన్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగు జాతిని ప్రపంచంలోనే నెం.1గా తీర్చిదిద్దే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమిని తిరిగి భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ఎన్ఆర్ఐలపై ఉందన్నారు.

# నిజం గెలిచింది.. నీతి నిలిచింది

- చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు
- కుట్రపూరితంగా 53 రోజులు నిర్బంధం
- నాటి చీకటి రోజుకు నిరసనగా 53 కొవ్వొత్తులు వెలిగించిన టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్



ఉండవల్లి (చైతన్యరథం): సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదే రోజు రాజకీయ దురుద్దేశంతో జగన్ కుట్రపూరితంగా పెట్టించిన తప్పుడు కేసులో చంద్రబాబుని అర్ధరాత్రి వేళ అరెస్టు చేశారు. 53 రోజులు జైలులో నిర్బంధించారు. నాటి చీకటి రోజును నిరసిస్తూ.. 'నిజం గెలిచింది' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబుకి ప్రజలు సంఘీభావం ప్రకటించారు. ఉండవల్లిలోని నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ 53 కొవ్వొత్తులు వెలిగించారు. ఐదు దశాబ్దాల నిస్వార్థ రాజకీయ విలువల శిఖరం చంద్రబాబునాయుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆశీస్సులతో కడిగిన ముత్యంలా తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చారని లోకేష్ పేర్కొన్నారు. ప్రజా బలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబుకి శ్రీరామరక్ష అని ధీమా వ్యక్తం చేశారు.

# వైసీపీ విషనాగును మళ్లీ లేవనివ్వొద్దు

- ఆ బాధ్యత ప్రతి బీసీపైనా ఉంది 17
- బీసీలకు అసలైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు టీడీపీతోనే
- బీసీలకు అవకాశాలు కాలరాసింది జగన్‌రెడ్డే
- నర్సీపట్నం 'జయహో బీసీ' సభలో మంత్రి కొల్లు



# ఏపీలో ఈవీలకు ప్రోత్సాహం

- ముఖ్యమంత్రి దూరదృష్టికి ఇది నిదర్శనం
- ఈవీ పాలసీతో పర్యావరణహిత రవాణా వ్యవస్థ 9
- ఈవీల కొనుగోలుపై 5 శాతం రాయితీ..
- ఐదేళ్లపాటు రోడ్ ట్యాక్స్ మినహాయింపు
- 2029 నాటికి వినియోగ విస్తరణే లక్ష్యం
- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





# సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మూల మంత్రాలు

- గత పాలకుల పాపాల్ని కడిగి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- 16 లక్షల ఎకరాలు 22(ఎ) జాబితా నుంచి తొలగింపు
- రీ సర్వే 2.0తో రాష్ట్రంలో భూ వివాదాలన్నీ పరిష్కారం
- ప్రతి వారం ప్రజల మధ్యలోనే ఉంటున్నా
- పి.గన్నవరం 'మీ భూమి-మీ హక్కు' గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈపీడీసీఎల్ చేపట్టిన విద్యుత్ గ్రిడ్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన



పి.గన్నవరం (చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మూల మంత్రాలుగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ప్రతి వారమూ ప్రజల మధ్యలోనే ఉంటున్నానని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చేలా చేయడమే అసలైన సుపరిపాలన అని, దానికి కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పందువారిపేటలో బుధవారం నిర్వహించిన మీ భూమి-మీహక్కు గ్రామసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ప్రతి నెలలోనూ వీలైనన్నిసార్లు ప్రజల మధ్యకు వచ్చి బాగోగులు తెలుసుకుంటున్నానన్నారు. ప్రతినెలా మొదటి తేదీనే పేదల సేవలో 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ అందిస్తూ ప్రజల్ని కలుస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నానన్నారు. పీ4తో సామాజిక బాధ్యత కింద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. అభివృద్ధి చేస్తేనే సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని, జీవన ప్రమాణాలు పెంచి అంతా గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## భూమికి భద్రత ఇచ్చేలా...

ప్రతినెలా 9వ తేదీనే మీ భూమి-మీ హక్కు కార్యక్రమానికి హాజరై రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. భూమిపై రైతులు, యజమానులకు హక్కులు కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పాలకులు రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి వ్యవస్థను ధ్వంసం చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి ప్రజల భూముల్ని కాజేసే ప్రయత్నం చేశారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసేశామని తెలిపారు. గత పాలకులు రీ సర్వే పేరుతో అనేక ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని... పూర్వీకుల నుంచి వచ్చిన వారసత్వ భూములపై కూడా తమ ఫొటోలు వేసుకున్నారన్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదన్నారు. ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని 22(ఎ) జాబితాలో చేర్చి ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే పటిష్టంగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేసి ఎక్కడా అవకతవకలు లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఇస్తున్నామన్నారు. ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీలాంటి భద్రతా ఫీచర్లను పెట్టి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామన్నారు.



## రెవెన్యూ సంస్కరణలు

భూమికి భద్రత ఇవ్వడమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటిదాకా 8,234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 36 లక్షల రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చినట్టు సీఎం వివరించారు. వచ్చే మార్చినాటికి

(తరువాయి 3లో..)

చైతన్యరథం





# సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మూల మంత్రాలు

(2వ పేజీ తరువాయి.. )

8,582 గ్రామాల్లో 56 లక్షల పాస్ పుస్తకాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవల్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని రూ.వెయ్యికే పరిమితం చేశామని తద్వారా 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలిగిందన్నారు. తప్పులు సరిచేసి 16 లక్షల ఎకరాలను 22(ఎ) జాబితా నుంచి తొలగించి సమస్యను పరిష్కరించామని వివరించారు. శెట్టిపల్లి కంగుంది, వట్టిచెరుకూరు, ముదినేపల్లి లాంటిచోట్ల దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు విముక్తి కల్పించామన్నారు. కోనసీమ జిల్లాలోని మాచవరం, ముమ్మిడివరం, రామచంద్రపురంల్లో బ్రిటీష్ కాలంలో 1908 నుంచి 22(ఎ)1 కింద భూములు నిషేధంలో ఉన్నాయని, ఈ సమస్యను కూడా పరిష్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. 56.37 ఎకరాల భూమిని 1,410 మందికి లబ్ధి కలిగేలా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గొడ్డలి పార్టీ తారుమారు చేసిన రికార్డులను ప్రక్షాళన చేసి భూ సమస్యల్ని కొలిక్కి తెస్తున్నామని వివరించారు.




## నిత్యం ప్రజల గురించే తపన

నీటి భద్రతకు, భూమి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో తీవ్రమైన ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నుంచి ఈ ఏడాది వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలోకి వెళ్లిందన్నారు. ఆ నీటిని వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలిగేదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రంవాల్ కొట్టుకుపోయిందని.. రాజకీయ కక్షతో కాంట్రాక్టర్ని మార్చడంతో పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందని స్పష్టం చేశారు. 2024లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతు ఢిల్లీలోనూ సంజీవనిగా పనిచేసిందని, రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నట్టు వివరించారు. ప్రజలకు మరింతగా మేలుచేసే అంశంపై రెండు రోజుల పాటు కాంక్లేవ్ నిర్వహించి ఎమ్మెల్యేలకూ దిశానిర్దేశం చేశామన్నారు. జిల్లా కలెక్టర్లతోనూ సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో పౌరసేవల్ని అందించే అంశంపై స్పష్టంగా ఆదేశాలు ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఇన్ని రకాల ఆలోచనలతో ప్రజలకు మేలు చేస్తుంటే గొడ్డలి పార్టీ నిత్యం కుట్రలు పన్నుతూ అభివృద్ధిని అడ్డుకుంటోందని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. అంతకు ముందు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఈపీడీసీఎల్ రూ.240 కోట్ల వ్యయంతో చేపట్టిన త్రీఫేజ్ కరెంటు ఇచ్చేలా గ్రిడ్ ఆధునికీకరణ పనులకు సంబంధించి శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.












# ముఖ్యమంత్రి చంద్రబాబుకి కోనసీమలో ఘన స్వాగతం







పి.గన్నవరం (చైతన్యరథం): 'మీ భూమి-మీ హక్కు' గ్రామసభలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఆయనకు హెలిపాడ్ వద్ద కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అమలాపురం ఎమ్మెల్యే నక్కా ఆనందరావు ఘన స్వాగతం పలికారు.







### సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు, రేపు

## 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ నెల 10, 11 తేదీల్లో 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కలెక్టర్లతో పాటు మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, విభాగాల అధిపతులు పాల్గొంటారు. 7వ కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల నివేదికతో మొదటి రోజు సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆర్థిక వృద్ధి, సంక్షేమం, మానవాభివృద్ధి, సాంకేతికత, పెట్టుబడులు, శాంతిభద్రతలు వంటి కీలక విభాగాల వారీగా సమీక్షించనున్నారు. ప్రభుత్వ సేవలు, వివిధ పథకాల అమలు వంటి వాటిపై క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్నారు.

### రెండు రోజులు... 19 అంశాలు

మొదటి రోజున జీఎస్డీపీ, స్వర్ణాంధ్ర విజన్‌కు జిల్లాస్థాయి రోడ్ మ్యాప్‌లపై సమీక్షిస్తారు. అదే విధంగా సూపర్ సిక్స్ పథకాలు, తాగునీరు, గృహ నిర్మాణం, ఆరోగ్యం, విద్యా రంగంలో పురోగతి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, జలధార, జిల్లాల బెస్ట్ ప్రాక్టీసెస్ సదస్సులో పలువురు కలెక్టర్లు ప్రదర్శిస్తారు. రెండో రోజు సదస్సులో ఇ-గవర్నెన్స్, ఫైళ్ల పరిష్కారం, ఆర్టీజీఎస్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, జిల్లాల వారీ ర్యాంకింగ్స్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, నైపుణ్యాభివృద్ధి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం, శాంతిభద్రతలపై సమీక్షిస్తారు.


# అక్రమ అరెస్టుకు మూడేళ్లు

### ప్రజల మద్దతే నన్ను నిలబెట్టింది: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): 'ప్రజల కోసం నిలబడితే.. ప్రజలు మన వెంట నిలబడతారు. నిజం కోసం నిలబడితే... నిజమే మనల్ని నిలబెడుతుంది. ఇదీ నా నమ్మకం. మూడేళ్ల క్రితం కుట్రపూరితంగా జరిగిన ఓ పరిణామం నాలో ఆ నమ్మకాన్ని, విశ్వాసాన్ని మరింత పెంచింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే రోజున ఏ తప్పూ చేయని నన్ను అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు జైల్లో నిర్బంధించారు. నన్ను జైల్లో పెట్టగలిగారు కానీ నా స్థైర్యాన్ని దెబ్బకొట్టలేకపోయారు. వారి రాక్షస చర్యకు నేను కుంగిపోలేదు... లొంగిపోలేదు. దీనికి కారణం నాకు లభించిన ప్రజా మద్దతు. ఆ రోజు ప్రజాస్వామ్యం కోసం తెలుగు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు నిలబడ్డారు.

నాటి నిర్బంధ పరిస్థితుల్లో ప్రజలు చూపిన సంఘీభావం, తెగువ నా జీవితంలో ఎన్నటికీ చెరగని జ్ఞాపకం. నన్ను నిర్బంధించగలిగారు... కానీ దేశ, విదేశాల్లో నా కోసం మీరెత్తిన గొంతును నొక్కలేకపోయారు. ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని, సత్యాన్ని గెలిపించేందుకు మీరు పోరాడారు. 2024 ఎన్నికల్లో ఓటు ద్వారా మరింత బలంగా ప్రజలు మద్దతు చాటారు. కక్ష సాధింపు రాజకీయాలను ఓడించి... నిజాన్ని గెలిపించి రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను అప్పగించారు. నాటి ఘటనలను, పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ 'నిజం గెలిచింది' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం ప్రజల కోసం మరింత కష్టపడాలనే సంకల్పాన్ని ఇంకా బలపరిచింది. నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. తెలుగు జాతిని నెం.1 చేయాలనే నా కలను మీ అందరి సహకారంతో నిజం చేస్తానని మాట ఇస్తున్నాను.' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. తనను అక్రమంగా అరెస్టు చేసి ఈ రోజు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.






### #NijamGelichindi

### 'ఎక్స్'లో మొదటి స్థానంలో ట్రెండింగ్ అవుతున్న హ్యాష్ ట్యాగ్

అమరావతి (చైతన్యరథం): సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో #NijamGelichindi హ్యాష్‌ట్యాగ్ నేషనల్ లెవల్‌లో ట్రెండింగ్‌లో మొదటి స్థానంలో నిలిచింది. తన అక్రమ అరెస్టు జరిగి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా పంచుకున్న భావోద్వేగ సందేశం నెటిజన్లను, టీడీపీ శ్రేణులను విశేషంగా ఆకట్టుకుంది.

# 48 ఏళ్ల రాజకీయాల్లో ఏనాడూ విలువలు వదల్లేదు

## - పి.గన్నవరం వేదికగా వైసీపీ తీరుపై సీఎం చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు



పి.గన్నవరం (చైతన్యరథం): వైసీపీ హయాంలో జరిగిన తన అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తయ్యాయంటూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 48 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను పాటించిన విలువలు, పారదర్శకతను గుర్తుచేసుకుంటూనే... గత ప్రభుత్వ దుర్మార్గాలు, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నైజం, వైఎస్ వివేకానందరెడ్డి హత్యోదంతంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

'మూడేళ్ల క్రితం (సెప్టెంబరు 9) ఏ తప్పూ చేయకపోయినా నన్ను అన్యాయంగా అరెస్టు చేశారు. 31 ఏళ్ల క్రితమే సీఎం అయిన నాకు ధన వ్యామోహం లేదు. రాజకీయాలపై కుటుంబం ఆధారపడకూడదనే 36ఏళ్ల క్రితమే ఫ్యామిలీ బిజినెస్ ప్రారంభించి నా సతీమణికి అప్పగించాను' అని చంద్రబాబు స్పష్టం చేశారు. నంద్యాలలో తనను అరెస్టు చేసే ముందు కారణాలు అడిగినా చెప్పలేదని, అర్ధరాత్రి జైలుకు తరలించారని గుర్తు చేశారు. అయితే నాటి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను కోర్టులు కొట్టేయడమే కాకుండా ఈడీ వంటి కేంద్ర సంస్థలు కూడా అందులో ఏమీ లేదని తేల్చాయని వివరించారు. తాను జైల్లో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు హైదరాబాద్ ఐటీ టెకీలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్‌ఆర్‌ఐలు రోడ్లపైకి వచ్చారని చెప్పారు.

పవన్‌కల్యాణ్ ఆంక్షలను సైతం లెక్కచేయకుండా వచ్చి తనకు పూర్తి సంఘీభావం తెలిపారని కొనియాడారు. అధికారంలోకి వచ్చాక ప్రతీకారం తీర్చుకోవడం తనకు ఒక్క నిమిషం పని అని, కానీ తాను సహనంతో ఉంటూ తెలుగుజాతి పునర్నిర్మాణం కోసమే పనిచేస్తు న్నానని సీఎం తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలిపోటుతో కిరాతకంగా చంపి, నాటి సీఎంగా ఉన్న తనపై నిందలు మోపారని మండిపడ్డారు. సొంత పత్రికలో తప్పుడు వార్తలు రాయించి, చెల్లి సునీతను కూడా ఆ రోజుల్లో ఏమార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్య జరిగిన వెంటనే అసలు దోషులను అరెస్టు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే కేసును నీరుగార్చారని ధ్వజమెత్తారు. 'వైఎస్సార్ తన కొడుకు వైఖరి పట్ల తీవ్రంగా బాధపడేవారు. కొడుకు బాధలు భరించలేక బెంగళూరులోనే ఉంచారని వైఎస్ సతీమణి విజయమ్మ నాటి సీఎం రోశయ్య వద్ద వాపోయారు. ఈ విషయా న్ని స్వయంగా రోశయ్యే నా వద్ద ప్రస్తావించారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. నాటి నుంచి నేటి వరకు ఆస్తి కోసమే ప్రాధాన్యం ఇస్తూ, చివరికి కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లిని కూడా కోర్టులకు ఈడ్చుతూ మోసం చేస్తున్న వ్యక్తులతో రాజకీయం చేయాల్సిన దుస్థితి వచ్చిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

### 14 డీఎస్సీలు పెట్టాను.. ఏడాదిలోనే ఉద్యోగాలు ఇచ్చాం

రాష్ట్రంలో 14 డీఎస్సీలు నిర్వహించి ఏడాదిలోనే ఉద్యోగాలు ఇచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. అయితే ఏడాది తర్వాత డీఎస్సీ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిం చారు. డీఎస్సీ అంశంపై కొందరు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టులు చీవాట్లు పెట్టినా వారికి బుద్ధి రావట్లేదని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు సంజీవనిగా మారిందని చంద్రబాబు అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.




# ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి

- ప్రజా సమస్యల పరిష్కారంలో నేతలు ముందుండాలి
- కార్యకర్తలకు అన్నవేళలా అండగా ఉంటాం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

పి.గన్నవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటా చేరేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని బుడుంగపేట చేరుకున్న ఆయన కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి నేతలు ఎల్లప్పుడూ ముందుండాలని, కార్యకర్తలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కోనసీమ ప్రాంత సమగ్ర ప్రగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజాప్రతినిధులు స్థానిక సమస్యలపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు. స్థానిక నాయకత్వానికి, శ్రేణులకు తగిన మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు సీఎం మాచవరంలో రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.





చైతన్యరథం




- చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు
- ప్రజాప్రభుత్వం అధికారంలోకి రావడంలో వారి కృషి మరువలేనిది
- తెలుగు జాతి ఆత్మ గౌరవం ఎన్టీఆర్
- తెలుగు జాతిని నెం.1గా చేసే బాధ్యత తీసుకుందాం
- 2029 ఎన్నికల్లో ఎన్డీయేను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది
- ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి నారా లోకేష్

## ఎన్ఆర్ఐల అండతో

# తెలుగుదేశం జెండా రెపరెపలు



మంగళగిరి (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఎన్డీయేను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, తెలుగు జాతిని నెం.1గా చేసే బాధ్యత సమిష్టిగా తీసుకుందామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవానికి మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ సభ్యులతో ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్ అండ్ రిలేషన్స్ మినిస్టర్ కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణం చేయించారు. గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడిగా డాక్టర్ పి.గురురాజా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 'ప్రపంచంలో తెలుగువారు లేని దేశం లేదు. ఏ దేశానికి వెళ్లినా తెలుగులో మాట్లాడితే కనీసం 20మందైనా స్పందిస్తారు. తెలుగువారి ఆత్మగౌరవం స్వర్గీయ ఎన్టీఆర్. రాజకీయాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారు. రాజకీయాల్లో చదువుకున్న వారికి, మేధావులకు అవకాశం కల్పించారు. సమాజంలో మార్పు కోసం కృషి చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆయన ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో తొలిసారిగా 50శాతం స్థానాల్లో యువకులు గెలుపొందారు. ఏడుగురు ఎన్ఆర్ఐలకు కూడా అవకాశం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ఎంపీగా విజయం సాధించి కేంద్ర మంత్రిగా పనిచేస్తున్నారు.' అన్నారు.

చంద్రబాబు అరెస్టు సమయంలో ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు. 2019-24 మధ్య రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. ఆనాడు అమరావతి ఉద్యమానికి ఎన్ఆర్ఐలు మద్దతుగా నిలిచారు. కేసులు పెట్టినా భయపడలేదు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడారు.



చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసినప్పుడు 50 దేశాల్లో 200 పట్టణాల్లో ఎన్ఆర్ఐలు కార్యక్రమాలు నిర్వహించారు. నారా బ్రాహ్మణి మనకు రాజకీయాలు అవసరమా అని ప్రశ్నించారు. అలాంటి సమయంలో నిర్వహించిన 'ఐయామ్ విత్ సీబీఎన్' కార్యక్రమం మా కుటుంబానికి కొండంత బలంగా నిలిచింది. మళ్లీ ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నాం. ఐదు వేల డాలర్లు ఖర్చుపెట్టి ఓటు వేయడానికి రాష్ట్రానికి వచ్చారు. కొన్ని నెలల పాటు ఉద్యోగాలకు సెలవు పెట్టి గ్రామాల్లో తిరిగారు. ప్రజలను చైతన్యపరిచారు. ప్రజాప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములయ్యారు.

### ఎన్ఆర్ఐలు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్

ఎన్ఆర్ఐలు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మంచి ఉద్యోగాలు చేస్తున్నా... నమ్ముకున్న పార్టీ కోసం, తెలుగు జాతి కోసం నిలబడ్డారు. మీ పిల్లలకు అద్భుతమైన తెలుగు నేర్పిస్తున్నారు. తెలుగుదనాన్ని ఏనాడూ మర్చిపోలేదు. సొంత గ్రామాలపై మమకారం, సేవాభావం ఎక్కువ. మీరు చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చించారు. అదీ మీ కమిట్‌మెంట్. ఇందుకు మీకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నా.

### తెలుగు జాతిని నెం.1గా చేసే బాధ్యత తీసుకుందాం

తెలుగు జాతి గురించి ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ. టీడీపీ అధికారంలో ఉన్నా, లేకపోయినా ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రత్యేక విమానం పెట్టి తెలుగువారిని రక్షించాం. ఉక్రెయిన్‌పై దాడుల సమయంలో తెలుగువారికి అండగా సీబీఎన్ నిలిచారు. గతేడాది

(తరువాయి 7లో.. )







# ఎన్ఆర్ఐల అండతో
# తెలుగుదేశం జెండా రెపరెపలు



(2వ పేజీ తరువాయి.. )

సంక్షోభం కారణంగా నేపాల్‌లో చిక్కుకుపోయిన తెలుగువారి కోసం ప్రత్యేక విమానం ఏర్పాటుచేసి వారిని సురక్షితంగా ఇళ్లకు తరలించాం. ఎన్ఆర్ఐలు తెలుగుజాతికి బ్రాండ్ అంబాసిడర్లు. తెలుగుజాతిని నెం.1గా చేసే బాధ్యత తీసుకుందాం. ఇందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. మీరు పనిచేసే కంపెనీలు ఏపీకి వచ్చేందుకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి.

దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వస్తున్నాయి. ఏపీ అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వామ్యం కావాలి.

**ఎన్ఆర్ఐ సభ్యత్వం తీసుకురావాలి**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మీరు చేసిన కృషి మరువలేనిది. ఎన్ఆర్ఐ సభ్యత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది. మీరంతా 'మై టీడీపీ యాప్'తో అనుసంధానం కావాలి. 2019–24 మధ్య అనేక మంది న్యూట్రల్స్‌కు ఫోన్ చేసి ఎన్నికల్లో గెలుపునకు కృషి చేశారు. తిరిగి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించాలి. డాక్టర్ గురురాజాపై బాధ్యత పెరిగింది. ఏ దేశంలో పది మంది ఉన్నా ఎన్ఆర్ఐ టీడీపీ కమిటీ ఉండాలని కోరుతున్నా. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్నీ జయప్రదం చేయాలి. రాబోయే 30 రోజుల్లో ఇప్పుడున్న కమిటీలను పూర్తిచేద్దాం. కష్టపడిన వారికి కమిటీల్లో స్థానం కల్పించాలి.

**2029 ఎన్నికల్లో ఎన్డీయేను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది**

చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి నేటికి మూడేళ్లు. దొంగ కేసు పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేశారు. రూ.3వేల కోట్ల అవినీతి అన్నారు. తర్వాత మూడొందల కోట్లు, తర్వాత 3 కోట్లు అన్నారు. చివరకు ఒక్క రూపాయి అవినీతిని కూడా నిరూపించలేకపోయారు. ఐటీ, ఈడీ, కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. చంద్రబాబు ఏ తప్పూ చేయలేదు. ఆయన అభివృద్ధి చేసిన జైల్లోనే నిర్బంధించారు. మనమంతా 24 గంటలు పోరాడాం. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌ల్లో తెలుగువారు రోడ్లపైకి వచ్చారు. అదే మా కుటుంబానికి కొండంత బలం. తెలుగుజాతి నెం.1గా ఉండాలని ఎప్పుడూ ఆలోచించే వ్యక్తి చంద్రబాబు. అలాంటి నాయకుడికి అందరం అండగా నిలవాలి. 2029 ఎన్నికల్లో ఎన్డీయేను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మరోసారి పిలుపునిచ్చారు.











చైతన్యరథం



## టీడీపీ కేంద్ర కార్యాలయంలో

# మంత్రి లోకేష్ ప్రజా దర్బార్

### ప్రజల నుంచి వినతుల స్వీకరణ

మంగళగిరి (చైతన్యరథం): ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం అనంతరం బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులను కలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

























## తెలుగు జాతి చరిత్రలో సెప్టెంబర్ 9 చీకటి రోజు

- గొడ్డలి పార్టీ పతనానికి పునాది పడిన రోజూ అదే..
- నాడు చంద్రబాబు అరెస్ట్.. వైసీపీ నిరంకుశత్వానికి నిదర్శనం
- అక్రమ నిర్బంధాన్ని జయించి.. నిజం గెలిచింది
- 53 రోజుల నిర్బంధంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

అమరావతి (చైతన్య రథం): ప్రజాసేవకు అంకితమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులతో అరెస్టు చేసి 53 రోజులపాటు నిర్బంధించడం నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సెప్టెంబర్ 9 తెలుగు జాతి చరిత్రలో ఎన్నటికీ మర్చిపోలేని చీకటి రోజుగా మిగిలిపోయిందని పేర్కొన్నారు. చంద్రబాబును అక్రమ కేసులో నిర్బంధించిన రోజు ఇదేనని గుర్తుచేస్తూ పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన అరెస్టు అనంతరం 53 రోజులపాటు రాష్ట్రంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు స్వచ్ఛందంగా 'నిజం గెలవాలి' అంటూ చంద్రబాబుకు మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజలనుంచి లభించిన ఆ మద్దతు చంద్రబాబుపై ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్ని కుట్రలు, అవరోధాలు ఎదురైనా చంద్రబాబు నీతి, నిజాయితీ, ప్రజాసేవను ఎవరూ అణచివేయలేకపోయారని పల్లా శ్రీనివాసరావు అన్నారు. న్యాయస్థానాల్లో నిజం గెలిచి, అక్రమ కేసులు నిలవకపోవడం ద్వారా ధర్మం, న్యాయం చివరకు గెలుస్తాయనే విషయం మరోసారి రుజువైందని తెలిపారు. చంద్రబాబు నిర్బంధ సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఏకతాటిపైకి వచ్చి ఆయనకు మద్దతుగా నిలిచారని, 'నిజం గెలవాలి' అంటూ నిర్వహించిన కార్యక్రమాలు ప్రజల్లో ఆయనకు ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించాయని అన్నారు.

అనంతరం చంద్రబాబు నిర్బంధం నుంచి విడుదల కావడం, న్యాయస్థానాల్లో కేసులకు ఎదురుదెబ్బ తగలడం నిజం గెలిచిన విజయంగా ఆయన అభివర్ణించారు. నాటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ చంద్రబాబుకు అండగా నిలిచిన తెలుగుజాతి ప్రజలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రజల చైతన్యం, సంఘీభావం కీలక పాత్ర పోషించాయన్నారు. చంద్రబాబు తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన అందించిన సేవలు, రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి తెలుగు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని తెలిపారు.

## గరివిడి వెటర్నరీ కళాశాలపై

# మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

- అధికారంలో ఉండీ.. ఒక్క బోధనా పోస్టూ భర్తీ చేయలేదు
- కళాశాల నెలకొల్పింది టీడీపీ.. నిర్వీర్యం చేసింది వైసీపీ
- ఆరు నెలల్లో 253 బోధనా పోస్టుల భర్తీ..
- వీసీఐ అనుమతుల పునరుద్ధరణకు చర్యలు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యపు సమస్యకు కూటమిని నిందిస్తారా?
- వైసీపీ నేతలు తమ ఐదేళ్ల పాలనపై ఆత్మపరిశీలన చేసుకోవాలి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హితవు



అమరావతి (చైతన్య రథం): గరివిడి వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతులు లభించకపోవడంపై వైసీపీ నేతలు మాట్లాడటం చూస్తుంటే.. అసలు వారికి ఆ అంశంపై మాట్లాడే నైతిక హక్కు ఎవరిచ్చారని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి కళాశాల అభివృద్ధిని పట్టించుకోని వారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రజలకు మెరుగైన పశువైద్య సేవలు అందించడంతోపాటు, ఈ ప్రాంతంలో వెటర్నరీ విద్యను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 2016లో గరివిడిలో వెటర్నరీ కళాశాలను ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. 2017 ఏప్రిల్‌లో రూ.81.72 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేశామని, 2018 ఫిబ్రవరిలో సుమారు 90 ఎకరాల భూమిని కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించామని వివరించారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన ఐదేళ్ల సమయం అధికారంలో ఉన్న వైసీపీ ఏం చేసింది? అని మంత్రి నిలదీశారు. ఐదేళ్లలో ఒక్క బోధనా పోస్టునైనా భర్తీ చేశారా? అవసరమైన ప్రయోగశాల పరికరాలు సమకూర్చారా? వీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించారా? నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేశారా? కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారా? ఈ ప్రశ్నలకు వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

2024 ఆగస్టు నాటికి పూర్తికావాల్సిన నిర్మాణ పనులు గత ప్రభుత్వ హయాంలో పూర్తి కాలేదని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు కూడా ముందుకు సాగలేదని తెలిపారు. పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించిందని స్పష్టం చేశారు. గరివిడి వెటర్నరీ కళాశాలలో మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ప్రధాన లోపాలు లేవని తాజా వీసీఐ పరిశీలన స్పష్టం చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. వీసీఐ జూలై 27, 28 తేదీల్లో కళాశాలను తనిఖీ చేసిందని, భవనాలు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. ఒక వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతులు రావాలంటే ఎలాంటి ప్రమాణాలు పాటించాలో మీకు తెలుసా? ఐదేళ్లలో కళాశాలకు అవసరమైన ల్యాబ్ పరికరాలు సమకూర్చారా? మౌలిక సదుపాయాలు కల్పించారా? అవసరమైన భవనాలు నిర్మించారా? కనీసం ఒక్క బోధనా పోస్టునైనా భర్తీ చేశారా? కేవలం 4 ప్రొఫెసర్లు, 8 మంది అసోసియేట్ ప్రొఫెసర్ల కొరత కారణంగానే అనుమతి నిరాకరించబడిందని తెలిపింది. ఇది కూడా వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే ఏర్పడిన సమస్య కాదా? అని మంత్రి నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన ప్రయోగశాల పరికరాలు సమకూర్చడంతో పాటు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, క్లినికల్ కాంప్లెక్స్, బాలురు, బాలికల వసతిగృహాల నిర్మాణ పనులను పూర్తి చేసిందన్నారు. వీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా దాదాపు 99 శాతం మౌలిక వసతుల పనులు పూర్తయ్యాయని తెలిపారు. కళాశాలలో సిబ్బంది కొరతను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కలిపి మొత్తం 253 బోధనా పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి పొందామని మంత్రి తెలిపారు. ఇప్పటికే వీసీఐ సూచనల మేరకు కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించి మొత్తం బోధనా సిబ్బంది సంఖ్యను 77కు పెంచామని చెప్పారు.

కొన్ని సాంకేతిక కారణాల వల్ల రెగ్యులర్ నియామక ప్రక్రియలో ఆలస్యం జరిగిందని, అయితే ఆరు నెలల్లో నియామక ప్రక్రియను పూర్తి చేసి వీసీఐ అనుమతులను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం గత ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మంత్రి మండిపడ్డారు. గత పాలనలో వదిలివేసిన సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందన్నారు. తాము చేసిన తప్పులకు కూడా కూటమి ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తే ప్రజలు నమ్ముతారని వైసీపీ నేతలు భావించవద్దని హెచ్చరించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎవరు ఏం చేశారో ప్రజలకు తెలుసన్నారు.

గరివిడి వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతుల పునరుద్ధరణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైన బోధనా సిబ్బంది నియామకాలను పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఇకనైనా వైసీపీ నేతలు విమర్శలు చేసే ముందు తమ ఐదేళ్ల పాలనను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అచ్చెన్నాయుడు హితవు పలికారు.

# ఏపీలో ఈవీలకు ప్రోత్సాహం

- ముఖ్యమంత్రి దూరదృష్టికి ఇది నిదర్శనం
- ఈవీ పాలసీతో పర్యావరణహిత రవాణా వ్యవస్థ
- ఈవీల కొనుగోలుపై 5 శాతం రాయితీ..
- ఐదేళ్లపాటు రోడ్ ట్యాక్స్ మినహాయింపు
- 2029నాటికి ఈవీ వినియోగ విస్తరణే లక్ష్యం
- రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి




తాడేపల్లి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిబద్ధతతో రాష్ట్రంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని మరింతగా పెంచేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. 2024-29 సస్టెయినబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ ద్వారా విద్యుత్ వాహనాల తయారీదారులతోపాటు కొను గోలుదారులకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. విద్యుత్ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు, రవాణా వాహనాలు, ట్రాక్టర్ల కొనుగోలుపై ఎక్స్‌షోరూమ్ ధరలో 5శాతం వరకు రాయితీ కల్పించామని తెలిపారు. ఈ ప్రోత్సాహకం 2027 మార్చి వరకు వర్తిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో రిజిస్టర్ చేసుకునే విద్యుత్ వాహనాలకు ఐదేళ్లపాటు రోడ్ ట్యాక్స్ మినహాయింపు కల్పించడం ద్వారా ప్రజలు ఈవీల వైపు మళ్లేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ మౌలిక వసతులను విస్తరించేందుకు తొలి 5,000 ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఖర్చుల్లో 25 శాతం వరకు, గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు ప్రోత్సాహకం అందిస్తున్నామని తెలిపారు.

దేశవ్యాప్తంగా ఈవీలకు పెరుగుతున్న ఆదరణ దేశంలో విద్యుత్ వాహనాల విక్రయాలు వేగంగా పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఆగస్టులో దేశవ్యాప్తంగా సుమారు 2.98 లక్షల విద్యుత్ వాహనాలు విక్రయించబడటం, గత ఏడాదితో పోలిస్తే 52.9 శాతం వృద్ధి నమోదవడం ఈ రంగానికి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమన్నారు. మొత్తం వాహన మార్కెట్‌లో ఈవీల వాటా 9.5 శాతం నుంచి 12.3 శాతానికి పెరగడం భవిష్యత్ రవాణా వ్యవస్థలో విద్యుత్ వాహనాల ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు.

### ఏపీలో ఈవీ విప్లవానికి చంద్రబాబు నాయకత్వం

2029 నాటికి రాష్ట్రంలో 2 లక్షల విద్యుత్ ద్విచక్ర వాహనాలు, కనీసం 10 వేల త్రిచక్ర వాహనాలు, 20 వేల కొత్త విద్యుత్ కార్లను ప్రోత్సహించడంతో పాటు ప్రజా రవాణాలో ఈవీల వినియోగాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రతి 30 కిలోమీటర్లకు ఒక విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ అందుబాటులోకి తీసుకురావడం, ఈ-మొబిలిటీ నగరాల అభివృద్ధి, స్టార్టప్‌లకు ప్రోత్సాహం వంటి చర్యలు రాష్ట్రంలో పర్యావరణహిత రవాణా వ్యవస్థకు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన, దూరదృష్టి, నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# చించినాడ బ్రిడ్జిపై ఆత్మహత్యల నివారణకు చర్యలు

- అధికారులతో కలసి బ్రిడ్జిని పరిశీలించిన మంత్రి నిమ్మల
- తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశం
- సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు, ధైర్యంగా ఎదుర్కోవాలి.
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు హితవు



చించినాడ (చైతన్య రథం): గోదావరిపై నిర్మితమైన చించినాడ బ్రిడ్జిపై వరుసగా చోటుచేసుకుంటున్న ఆత్మహత్యల ఘటనల నివారణకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోనున్నట్లు జలవనరుల మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇటీవల వరుస ఆత్మహత్యల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలను చర్చించేందుకు పాలకొల్లులోని మంత్రి కార్యాలయంలో బుధవారం నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. చించినాడ గోదావరి బ్రిడ్జి వద్దకు వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. చేపట్టాల్సిన రక్షణ చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చించినాడ గోదావరి బ్రిడ్జి ఆత్మహత్యలకు నిలయంగా మారిందన్నారు. ఇటువంటి ఘటనలను శాశ్వతంగా రూపుమాపేందుకు బ్రిడ్జికి ఇరువైపులా మొత్తం 2.4 కిలోమీటర్ల పొడవునా సమగ్ర రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు మంత్రి తెలిపారు. బ్రిడ్జిపై ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించామని, అదేవిధంగా నేషనల్ హైవే మోర్తను కోరమన్నారు. గోదావరి అందాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, అదే సమయంలో ఎవరూ బ్రిడ్జి నుంచి దూకే అవకాశం లేకుండా పటిష్టమైన నిర్మాణం ఉండాలని స్పష్టం చేశారు. ఫెన్సింగ్‌కు సంబంధించిన పలు నమూనాలు, డిజైన్లను మంత్రి పరిశీలించారు. అవసరమైతే ఎంత ఖర్చయినా భరించి ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా శాశ్వత పరిష్కారం అమలు చేయాలని అధికారులకు సూచించారు. చించినాడ బ్రిడ్జికి సంబంధించి ఇప్పటికే పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నేషనల్ హైవే అథారిటీకి పలు లేఖలు రాసిన విషయాన్ని కూడా మంత్రి వివరించారు.

నేషనల్ హైవే అథారిటీ రీజనల్ మేనేజర్ ఆర్.కే.సింగ్‌తో మంత్రి నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఫెన్సింగ్ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బ్రిడ్జిపై రాత్రి వేళల్లో భద్రతను మరింత పెంచేందుకు ఇరువైపులా తొమ్మిది మీటర్ల ఎత్తులో మొత్తం లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు ప్రజలకు హితవు పలుకుతూ.. "అప్పులు, ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత కష్టాలు జీవితంలో తాత్కాలికమే. కానీ ప్రాణం అమూల్యమైనది. సమస్యలకు ఆత్మహత్య ఎప్పటికీ పరిష్కారం కాదు. ధైర్యంగా ఎదుర్కొంటే ప్రతి సమస్యకూ మార్గం ఉంటుంది. గోదావరిలో దూకి ప్రాణాలు తీసుకోవద్దు. మీపై ఆధారపడిన కుటుంబ సభ్యులు, పిల్లలు, బంధువుల గురించి ఆలోచించాలి" అని సూచించారు. చించినాడ బ్రిడ్జిపై ఇకపై ఎలాంటి విషాద ఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రక్షణ చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, రుద్రరాజు సత్యనారాయణరాజు, నేషనల్ హైవే ఈఈ వెంకటరమణ, డిఇ శ్రీనివాస్ రావు, ఏఈఈ సబిరా, కన్జర్వేన్సీ ఈ శ్రీనివాస్, ఏఈ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు 'మహా మార్గం'!



- ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి రూ.300 కోట్ల నిధులు
- సీఎం ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ తక్షణ ఆమోదం
- 6 జిల్లాల పరిధిలో 78 రోడ్లకు మహర్దశ
- గోదావరి పరిసరాల్లో మారనున్న రోడ్ల రూపురేఖలు
- 275 కి.మీ మేర స్టేట్ హైవేలకు రూ.185.75 కోట్ల నిధులు
- 155 కి.మీ మేర జిల్లా ప్రధాన రహదారులకు రూ.114.25 కోట్ల నిధులు
- భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టనున్న గోదావరి పుష్కరాలు-- 2027కు తరలివచ్చే కోట్లాది మంది భక్తులకు అత్యుత్తమ, సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆర్అండ్‌బీ రహదారుల మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం రూ.300 కోట్ల నిధులకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. గోదావరి పరిసర ప్రాంతాల్లోని 6 జిల్లాల్లో పూర్తిగా దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించ డానికి, భక్తుల ప్రయాణాన్ని సుగమం చేయడానికి యుద్ధ ప్రాతిపదికన ఈ నిధులను కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు.

**6 జిల్లాల్లో 431 కి.మీ మేర రహదారుల పునర్నిర్మాణం, రోడ్ల ఆధునీకరణ**

గోదావరి తీర, పరిసర ప్రాంతాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, పోలవరం, ఏలూరు జిల్లాల్లో రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ జిల్లాల పరిధిలోని 78 రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మంజూరైన రూ.300 కోట్ల నిధులతో ఈ 6 జిల్లాల వ్యాప్తంగా దాదాపు 431 కిలోమీటర్ల పొడవైన స్టేట్ హైవేలు (SH), జిల్లా ప్రధాన రహదారులను అభివృద్ధి చేయనున్నారు. స్టేట్ హైవేల పనులకు సంబంధించి 275 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 41రోడ్ల పనుల కోసం రూ.185.75కోట్ల నిధులు కేటాయించారు. జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి 155 కిలోమీటర్ల మేర గల 37 కీలక రహదారుల అభివృద్ధి కోసం రూ.114.25కోట్ల నిధులను ఖర్చు చేయనున్నారు. గోదావరి పుష్కరాల వంటి ఆధ్యాత్మిక వేడుకకు దేశవ్యాప్తంగా భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్,ప్రయాణ ఇబ్బందులు కలగకుండా, ఈ రూ.300 కోట్ల నిధులతో గోదావరి తీరప్రాంత రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## వెయ్యి ఎకరాల్లో దేశంలోనే

# మొదటి రెన్యూవబుల్ ఎనర్జీ జోన్

- సీఎంఆర్ఎఫ్‌తో కోట్లాది పేదలకు కార్పొరేట్ వైద్యం
- పేదలకు మంచి చేసినందుకే చంద్రబాబుపై కేసులు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి (చైతన్య రథం): అద్దంకి నియోజకవర్గంలో దేశంలోనే మొదటదిగా ఏర్పాటు కాబోయే రెన్యూవబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్‌తో భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రెమ్స్‌కు భూము లిచ్చిన రైతులకు బుధవారం పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. సంతమాగులూరు, బల్లికురవ మండలాలకు చెందిన 64 మంది రైతులకు సుమారు రూ.19.09 కోట్ల విలువైన చెక్కులను మంత్రి గొట్టిపాటి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. రెమ్స్‌ను వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే 500 ఎకరాలు సేకరించామని మంత్రి తెలిపారు. మొత్తం భూమి అందుబాటులోకి వచ్చిన వెంటనే పరిశ్రమల స్థాపన చేపడతామ న్నారు. రెమ్స్ తరహా రెన్యూవబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు దేశం లోనే తొలిసారిగా జరుగుతోందని పేర్కొన్నారు. ఎనర్జీ జోన్ ద్వారా అద్దంకితోపాటు ప్రకాశం జిల్లాకు చెందిన ఎంతోమంది నిరుద్యోగులకు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి లభిస్తా యని స్పష్టం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి., త్వరగా పూర్తి చేసి భూములను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు.

**128 మందికి రూ.1.04 కోట్ల చెక్కులు పంపిణీ**

అద్దంకిలో 128మంది లబ్ధిదారులకు రూ.1.04కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి గొట్టిపాటి బుధవారం పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఇప్పటి వరకు 3802 మందికి రూ.31.14 కోట్లను సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించామని తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో మెడికల్ సబ్ సెంటర్ల ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నా రు. అద్దంకిలో ఏఆర్టీ సెంటర్ ఏర్పా టుతో ఎనిమిది మండలాలకు చెందిన హెచ్ఐవీ బాధితులకు మరింత వెసులు బాటు కలుగుతుందని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ఆస్పత్రుల్లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేసి, కమిటీ సభ్యుల ద్వారా సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కోట్లాది రూపాయలతో సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు వైద్య సహాయం అందిస్తున్నామన్నారు.

**ఎన్ని కేసులు పెట్టినా క్లీన్‌చిట్‌తో బయటపడ్డారు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అబద్ధాలతో చంద్రబాబు నాయుడిపై కేసులు పెట్టి అనవసరంగా ఇబ్బందులకు గురిచేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టినా, అన్యాయంగా అసత్యాలతో కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబును అనవసరంగా ఇబ్బందిపెట్టి 50 రోజులకుపైగా జైలులో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని అబద్ధపు కేసులు పెట్టినా చంద్రబాబు క్లీన్‌చిట్‌తో బయటపడ్డారని గుర్తు చేశారు. అందుకే గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. మంచి పక్షాన నిలిచిన ప్రజలు కూటమికి ఓటు వేసి అధికారాన్ని అప్పగించారని మంత్రి పేర్కొన్నారు.



# జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నాడు



- చంద్రబాబును అరెస్ట్ చేసి పెద్ద తప్పుచేశాడు
- ఆనాటి ఘట్టాన్ని గుర్తు చేసుకున్న మంత్రి నిమ్మల
- పాలకొల్లులో 53 కొవ్వొత్తులతో మానవ హారం

పాలకొల్లు (చైతన్య రథం): నాడు చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు గుర్తుగా, నిజం గెలిచింది పేరుతో పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో మానవహారం నిర్వహించారు. 53 కొవ్వొత్తులు పట్టుకుని చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతూ నినాదాలు చేసిన కూటమి నాయకులు, చంద్రబాబును 53 రోజులు అక్రమ నిర్బంధానికి నిరసనగా ఈరోజు బ్లాక్‌డే పాటిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. ఎటువంటి తప్పుచేయని చంద్రబాబుపై తప్పుడు ఆరోపణలు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించిన రాక్షస, కిరాతక, నియంతృత్వ గొడ్డలి పార్టీ ప్రభుత్వంపై మంత్రి విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. "ఏపీకే కాదు, యావత్ తెలుగుజాతికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించి, జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నాడు. గొడ్డలి పార్టీ ఐదేళ్ల దుష్పరిపాలనకు చంద్రబాబు నాయుడి అరెస్ట్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చరమగీతం పాడారు. యావత్ తెలుగు జాతి మొత్తం చంద్రబాబుకు అండగా నిలబడి, గొడ్డలి పార్టీకి సమాధి కట్టింది.

అక్రమ నిర్బంధంలో 53 రోజులు జైల్లో ఉన్నా, కార్యకర్తలకు, నాయకులకు మనోధైర్యం నింపిన నాయకుడు చంద్రబాబు. చంద్రబాబు ఏ తప్పు చేయలేదంటూ న్యాయస్థానాలే తీర్పునిచ్చాయి. చంద్రబాబుపై ఎన్ని కుట్రలు చేసినా, చివరికి గెలిచింది నిజమే, ప్రజల తీర్పే గెలిచింది. 4 దశాబ్దాల చరిత్ర ఉన్న టీడీపీని చంద్రబాబు అరెస్ట్‌తో అణగదొక్కాలని జగన్ చేసిన ప్రయత్నం, తన పతనానికి నాంది పలికింది. నాడు చంద్రబాబుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో పాటు అండగా నిలిచిన యావత్ తెలుగుజాతి మొత్తానికి పేరు పేరునా ధన్యవాదాలు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమం దిశగా చంద్రబాబు ముందుకు తీసుకు వెళ్తున్నారు" అని నిమ్మల పేర్కొన్నారు.

# నిజాయితీకి నిలువుటద్దం చంద్రబాబు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




అమరావతి (చైతన్య రథం): మూడేళ్ల కిందట ఇదే రోజు నీతి, నిజాయితీకి నిలువుటద్దమైన సీఎం చంద్రబాబునాయుడును ఆనాటి వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో నిర్బంధించిందని, కోర్టులు, ప్రజలే కాకుండా మొత్తం ప్రపంచమే ఆయనకు అండగా నిలిచిందని, చివరికి కడిగిన ముత్యంలా అక్రమ కేసుల నుంచి బయటపడ్డారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. తన రాజకీయ జీవితంలో సీఎం చంద్రబాబునాయుడు ఏనాడూ అవినీతి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. అటువంటి నేతపై కక్షసాధింపులకు పాల్పడిన వైసీపీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టారన్నారు. 2023 ఇదే రోజున సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత నేతృత్వంలో కూటమి నాయకులు, మహిళలు కొవ్వొత్తులు బుధవారం రాత్రి వెలిగించారు. సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, నిజమే గెలిచిందంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, తన అసమర్థ పాలనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతతోపాటు సీఎం చంద్రబాబుకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రజామద్దతును చూసి జగన్ ఓర్వలేకపోయారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఏనాడూ అవినీతి, అక్రమాలకు పాల్పడని సీఎం చంద్రబాబుపై ఆనాడు తప్పుడు కేసులు పెట్టి జైల్లో 53 రోజులు బంధించారన్నారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ఆనాడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా ఏక కంఠంతో ఖండించారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ధర్నాలు, రాస్తారోకోలతో నిరసన తెలియజేశారన్నారు. చివరికి కోర్టులు సైతం సీఎం చంద్రబాబు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని తీర్పునివ్వడంతో, జగన్ పెట్టిన తప్పుడు కేసుల నుంచి సీఎం చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకొచ్చారన్నారు. ఎప్పటికైనా నిజం, ధర్మమే గెలుస్తుందని సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టు రుజువు చేసిందన్నారు. జగన్ ఎన్ని రాజకీయ కుట్రలు చేసినా, అక్రమంగా జైల్లో నిర్బంధించినా వెనుకంజ వేయలేదని, ప్రజల పక్షానే సీఎం చంద్రబాబు నిలిచారని అన్నారు. 53 రోజుల పాటు చంద్రబాబు విడుదల కోసం పరితపించిన రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు, విదేశాలకు చెందిన ఎన్ఆర్ఐలకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాల్లో కక్షసాధింపులకు తావు లేదన్నారు. చింత చచ్చినా పులుపు చావనట్లు ప్రజలు గుణపాఠం చెప్పినా, జగన్ బుద్ధి మారడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న జగన్ తన నీలిమీడియాలో తప్పుడు వార్తలు ప్రచురిస్తూ విషం కక్కుతున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలిస్తున్న సీఎం చంద్రబాబునాయుడును, కూటమి ప్రభుత్వాన్ని అబాసుపాల్జేసేలా కుట్ర పన్నుతున్న గొడ్డలి పార్టీకి, జగన్‌కు స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం

## న్యాయం గెలిచింది.. సత్యం నిలిచింది: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్య రథం): మూడేళ్ల క్రితం అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులతో అరెస్టు చేసి 53 రోజుల పాటు నిర్బంధించడం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సెప్టెంబర్ 9వ తేదీ తెలుగుజాతి చరిత్రలో ఎన్నటికీ మరచిపోలేని రోజని పేర్కొన్నారు. బుధవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు కొవ్వొత్తులు వెలిగించి, ఆనాటి ఘటనలను గుర్తు చేసుకుంటూ న్యాయం గెలిచింది.. సత్యం నిలిచింది అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. రాజకీయ కక్షసాధింపుతో చంద్రబాబు నాయుడిపై పన్నిన కుట్రలు ఆయన రాజకీయ ప్రస్థానాన్ని అడ్డుకోలేకపోయాయని మంత్రి అన్నారు. ఒక ప్రజా నాయకుడిని జైలులో నిర్బంధించగలిగారు కానీ, ప్రజల గుండెల్లో ఆయనకు ఉన్న స్థానాన్ని మాత్రం ఎవరూ నిర్బంధించలేకపోయారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో రాష్ట్రంలోనే కాకుండా దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు సైతం తీవ్రంగా స్పందించారని అచ్చెన్నాయుడు అన్నారు. 53 రోజుల పాటు చంద్రబాబు విడుదల కోసం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐలు చేసిన పోరాటం, సంఘీభావాన్ని ఎన్నటికీ మరువలేమని తెలిపారు. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్ని రాజకీయ కక్షలు, కుట్రలు, నిర్బంధాలు ఎదురైనా చంద్రబాబు నాయుడు ప్రజల పక్షాన నిలిచారని మంత్రి అన్నారు. ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం, రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడిని రాజకీయంగా దెబ్బతీయాలనే ప్రయత్నాలే చివరకు వైసీపీ పతనానికి నాంది పలికాయని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ప్రజల తీర్పు ముందు ఎలాంటి కుట్రలు, కక్షసాధింపులు నిలబడవని మరోసారి రుజువైందన్నారు. చింత చచ్చినా పులుపు చావనట్లు ప్రజలు గుణపాఠం చెప్పినా జగన్ బుద్ధి మారడం లేదు అని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ అనుకూల మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారని ఆరోపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలిస్తున్న చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వంపై కుట్రపూరిత ప్రచారాలు చేస్తున్న వారికి ప్రజలే తగిన సమాధానం చెప్పాలని అన్నారు. రాజకీయాల్లో కక్షసాధింపులకు తావు ఉండకూడదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.



మూడేళ్ల క్రితం చీకటి రోజు ఉంటే.. నేడు న్యాయం గెలిచిన రోజని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన దిశగా నడిపిస్తోందని అచ్చెన్నాయుడు అన్నారు. గతంలో జరిగిన అన్యాయాలను ప్రజలు మర్చిపోలేదని, అందుకే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్--2047 లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధిలో అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడి సేవలు, పోరాటం, ప్రజల కోసం ఆయన చేసిన కృషి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సత్యాన్ని, న్యాయాన్ని ఎంతకాలం అణచివేసినా చివరకు న్యాయమే గెలుస్తుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# అంతర్జాతీయ పర్యాటక పటంపై నవ్యాంధ్ర

- విశాఖ వేదికగా 41వ ఐఏటీఓ జాతీయ సదస్సు..
- దేశ, విదేశీ టూర్ ఆపరేటర్లకు ఏపీ ఆతిథ్యం
- పర్యాటక రంగంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు..
- 2029 నాటికి 50 వేల కొత్త గదుల లక్ష్యం
- ఏఐ, టెక్నాలజీతోపాటు తొలిసారి 'కార్బన్ ఆడిట్'..
- బాధ్యతాయుత పర్యాటకానికి పెద్దపీట
- కర్టెన్ రైజర్ ప్రెస్‌మీట్‌లో పర్యాటక మంత్రి దుర్గేష్




విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తున్నామన్నారు. విశాఖ వేదికగా ఈనెల 10నుంచి 12 వరకు జరగనున్న 41వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ (ఐఏటీఓ) జాతీయ సదస్సు వివరాలను బుధవారం నోవాటెల్‌లో నిర్వహించిన కర్టెన్ రైజర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. 'ఇండియా–ది వరల్డ్స్ నెక్స్ట్ టూరిజం ఆపర్చునిటీ' థీమ్‌తో జరిగే సదస్సుకు దేశవ్యాప్తంగా 1,000 మందికిపైగా పర్యాటక రంగ ప్రతినిధులు, టూర్ ఆపరేటర్లు, విధాన నిర్ణేతలు, పారిశ్రామికవేత్తలు హాజరవుతారని తెలిపారు. నవ్యాంధ్ర ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా ఐఏటీఓ జాతీయ సదస్సు జరుగుతుండటం విశేషమన్నారు. గురువారం సాయంత్రం జరిగే ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. విశాఖ సదస్సు ద్వారా ఏపీకి ఉన్న 1,000 కిలోమీటర్లకు పైబడిన సముద్ర తీరం, తిరుపతి, శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు, అరకు లోయ, గిరిజన సంస్కృతి, బౌద్ధ క్షేత్రాలు, ప్రకృతి అందాలను అంతర్జాతీయ పర్యాటక మార్కెట్‌కు పరిచయం చేసే అవకాశం లభిస్తుందని మంత్రి చెప్పారు. సదస్సు అనంతరం ఐఏటీఓ సభ్యుల కోసం రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు ఆరు ప్రత్యేక పోస్ట్–కన్వెన్షన్ టూర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

### స్థానిక టూర్ ఆపరేటర్లకు ప్రత్యేక వెసులుబాటు

రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లు, హోటళ్లు, ఇతర పర్యాటక భాగస్వాములను ఐఏటీఓతో అనుసంధానించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించిందని దుర్గేష్ తెలిపారు. సాధారణంగా రూ.10 వేలుగా ఉన్న ఐఏటీఓ ప్రవేశ రుసుమును ఏపీ భాగస్వాములకు 2026 డిసెంబర్ 31 వరకు పూర్తిగా రద్దు చేశామని చెప్పారు. ఇతరులకు రూ.8,500 వరకు ఉండే రిజిస్ట్రేషన్ ఫీజును రాష్ట్ర ప్రతినిధులకు రూ.3,000గా నిర్ణయించామని తెలిపారు. గత రెండేళ్లలో పర్యాటక రంగంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని మంత్రి వెల్లడించారు. పర్యాటక పాలసీ 2024--29లో ల్యాండ్ అలాట్‌మెంట్, హోమ్‌స్టే, క్యారవాన్, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పాలసీలను సరళతరం చేశామన్నారు. విశాఖలో రూ.5,529 కోట్ల విలువైన 16 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చామని, వీటి ద్వారా 950 కొత్త గదులు, 10 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని తెలిపారు. 2029 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కొత్త గదులు అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు.

### అఖండ గోదావరి నుంచి బౌద్ధ సర్క్యూట్ వరకు

కేంద్ర ప్రభుత్వ 'శాస్కి' పథకం కింద రూ.94.44 కోట్లతో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్టును వేగంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాజమహేంద్రవరంలోని హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, పుష్కర్ ఘాట్ అభివృద్ధి, నిత్య గోదావరి హారతి, బ్రిడ్జిలంకలో టెంట్ సిటీలు, కడియం నర్సరీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, బోటింగ్, వే సైడ్ రెస్టారెంట్లు తదితర పనులు ఇందులో ఉన్నాయన్నారు. గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో ఆరు జిల్లాల్లో ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. యాత్రికుల కోసం టెంట్ సిటీలు, హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విశాఖ-పాండిచ్చేరి-చెన్నై క్రూయిజ్ సర్వీసులను నవంబర్ నుంచి రెగ్యులర్ చేస్తామని, విజయవాడ–శ్రీశైలం సీప్లేన్ ప్రయోగం విజయవంతమైందని తెలిపారు. గోదావరి, కృష్ణా నదుల్లోనూ సీప్లేన్ సేవలకు చర్యలు తీసుకుంటామన్నారు. రుషికొండ భవనాలను ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, పర్యాటకులకు ఉపయోగపడేలా ప్రతిష్ఠాత్మక హాస్పిటాలిటీ సంస్థలకు కేటాయించే అంశంపై కేబినెట్ సబ్‌కమిటీ నివేదికను సీఎంకు సమర్పించిందని, ఈ నెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధులను ఆకర్షించేందుకు అమరావతి, తొట్లకొండ, బొజ్జనకొండ, నాగార్జునకొండలను అనుసంధానిస్తూ బౌద్ధ సర్క్యూట్ అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. అరసవిల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం, శాలిహుండం, రామతీర్థాలను కలిపి ఉత్తరాంధ్ర టెంపుల్ సర్క్యూట్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అరకు, లంబసింగికి ప్రత్యేక బస్సులు, రైలు సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. వెలిగొండను జలవనరులతో పాటు పర్యాటక కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందని, శ్రీశైలం, త్రిపురాంతకం, కంభం, భైరవకోన, నల్లమలను కలుపుతూ ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌కు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టానికి లోబడి పర్యాటక అవకాశాలను స్థానిక గిరిజనులకే అందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడతామన్నారు.

### బాధ్యతాయుత పర్యాటకమే లక్ష్యం

రాష్ట్రంలో ఇప్పటివరకు 850 మందికిపైగా హోమ్‌స్టేలకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను పర్యాటకులు ప్రత్యక్షంగా అనుభవించేలా ఈ విధానాన్ని మరింత సరళతరం చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో భక్తులు, పర్యాటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. యోగా, ఆయుర్వేదం ఆధారిత వెల్‌నెస్ టూరిజాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పర్యాటక అభివృద్ధిలో దేవాదాయ, అటవీ, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ శాఖల మధ్య భూ కేటాయింపులు, అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేశామని, ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించామని చెప్పారు. ఐఏటీఓ జాతీయ అధ్యక్షుడు రవి గోసేన్ మాట్లాడుతూ ఆధ్యాత్మికత, బీచ్‌లు, సంస్కృతి, ప్రకృతి సౌందర్యంతో ఏపీ అంతర్జాతీయ పర్యాటకులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఎదగగలదన్నారు. ప్రభుత్వం, పర్యాటక రంగాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడానికి సదస్సు దోహదపడుతుందని తెలిపారు.

సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీ, మారుతున్న పర్యాటకుల ప్రాధాన్యతలపై కీలక చర్చలు జరగనున్నాయి. 'స్వచ్ఛ పర్యాటన్ అభియాన్'లో భాగంగా పర్యావరణహిత పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నామని ఐఏటీఓ ప్రతినిధులు తెలిపారు. దేశ పర్యాటక చరిత్రలో తొలిసారిగా ఒక పర్యాటక సంఘం తన సదస్సు ద్వారా విడుదలయ్యే కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను లెక్కించేందుకు 'కార్బన్ ఆడిట్' నిర్వహిస్తోందని చెప్పారు. ఐఏటీఓ అవార్డులు, 'ఐఏటీఓ గాట్ టాలెంట్--కారోకే మ్యూజిక్' పోటీలు సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

# సంక్షేమంపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

- రూ.2 వేల పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచేందుకు ఐదేళ్లు కాలయాపన
- కూటమి వచ్చాక రూ.4 వేలకు పెంపు..
- దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు
- 6 లక్షల పెన్షన్లు తొలగించామన్న ఆరోపణలు అవాస్తవం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఉద్ఘాటన

మంగళగిరి (చైతన్య రథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను రూ.3 వేలనుంచి రూ.4 వేలకు పెంచిందని చిన్న తరహా పరిశ్రమలు, ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం రూ.2 వేల పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచుతామని చెప్పి, ఏటా రూ.250 చొప్పున పెంచుతూ ఐదేళ్లు కాలయాపన చేసిందన్నారు. తమ ప్రభుత్వం 26 నెలల్లోనే రూ.73 వేల కోట్లను పెన్షన్ల రూపంలో లబ్ధిదారులకు అందించిందని తెలిపారు. వలస వెళ్లే పేదలకు ఇబ్బంది లేకుండా వరుసగా మూడు నెలల పెన్షన్‌ను ఒకేసారి తీసుకునే అవకాశం కల్పించామని, పెన్షనర్ మరణిస్తే వెంటనే జీవిత భాగస్వామికి స్పౌస్ పెన్షన్ అందించే విధానం తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 2.60 లక్షల స్పౌస్ పెన్షన్లు మంజూరు చేశామన్నారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు, డయాలసిస్ బాధితుల పెన్షన్‌ను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మంచానికే పరిమితమైన వారికి రూ.5 వేలనుంచి రూ.15 వేలకు పెంచామని తెలిపారు.

### 6 లక్షల పెన్షన్లు తొలగించామన్నది పచ్చి అబద్ధం

కూటమి ప్రభుత్వం 6 లక్షల పెన్షన్లు తొలగించిందన్న మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వం వచ్చిన 26 నెలల్లో ఫిర్యాదులపై విచారణ జరిపి రద్దు చేసినవి కేవలం 3 వేల పెన్షన్లు మాత్రమేనన్నారు. ప్రస్తుతం 62.10 లక్షల మందికి పెన్షన్లు



అందుతున్నాయని, సంఖ్య తగ్గడానికి సుమారు 4.5 లక్షల మంది లబ్ధిదారులు మరణించడమే కారణమని తెలిపారు. అదే సమయంలో 2.6 లక్షల కొత్త స్పౌస్ పెన్షన్లు మంజూరు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా కొత్త దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, 7 పనిదినాల గడువు ఇచ్చామని తెలిపారు. ఇప్పటికే 2.30 లక్షల దరఖాస్తులు నమోదయ్యాయని చెప్పారు. కొత్త నిబంధనలు తెచ్చామంటూ వైసీపీ చేస్తున్న ప్రచారంలో నిజం లేదని, పాత నిబంధనల ప్రకారమే పారదర్శకంగా దరఖాస్తుల పరిశీలన జరుగుతోందని స్పష్టం చేశారు.

### ఏటా రూ.33 వేల కోట్ల పెన్షన్లు

దేశంలోనే అత్యధికంగా ఏటా రూ.33 వేల కోట్లను పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచేందుకు ఐదేళ్లు తీసుకుంటే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.4 వేలకు పెంచిందన్నారు. 'సూపర్ సిక్స్' పథకాలతో పాటు రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, డిజిటల్ ఆరోగ్య సేవల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టుకు నష్టం కలిగిస్తే, కూటమి ప్రభుత్వం ఆ సమస్యలను సరిదిద్దుతూ పనులను వేగవంతం చేసిందన్నారు. అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్‌నూ తొలగించలేదని, వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# భవిష్యత్ నగరాలకు 'జల భద్రతే' పునాది

- ఐఫాట్ ఇండియా-2026లో ఏపీ సమగ్ర నీటి ప్రణాళికకు అంతర్జాతీయ గుర్తింపు
- మురుగునీటి శుద్ధి, పునర్వినియోగం, వర్షపు నీటి సంరక్షణకు పెద్దపీట
- డిజిటల్ టెక్నాలజీతో నీటి నష్టాలు, వరద ముప్పుల ముందస్తు అంచనా




ముంబయి (చైతన్య రథం): పట్టణ నీటి భద్రత, మురుగునీటి పునర్వినియోగం, వాతావరణ మార్పులను తట్టుకునే మౌలిక వసతులు, సాంకేతిక ఆధారిత పట్టణ నిర్వహణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానం ఐఫాట్ ఇండియా--2026 వేదికగా అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శితమైంది.ముంబైలో జరుగుతున్న మూడు రోజుల ఐఫాట్ ఇండియా--2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి పట్టణాభివృద్ధి, ప్రజారోగ్యం, పారిశుధ్య రంగాలకు చెందిన ఉన్నతాధికారులతో కూడిన ప్రతినిధి బృందం పాల్గొంటోంది. ఈ బృందానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ నాయకత్వం వహిస్తున్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి.సునీల్ కుమార్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. నీరు, మురుగునీరు, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ రంగాల్లో ఆధునిక పరిష్కారాలపై చర్చించేందుకు విధాన నిర్ణేతలు, మున్సిపల్ అధికారులు, పట్టణ సంస్థలు, సాంకేతిక సంస్థలు, నిపుణులను ఐఫాట్ ఇండియా-2026 ఒకే వేదికపైకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ ప్లీనరీలో ఎస్ సురేష్‌కుమార్ కీలక ప్రసంగం చేశారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా జరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో భవిష్యత్ నగరాల ప్రణాళికలో నీటి భద్రతను అంతర్భాగంగా చూడాల్సిన అవసరాన్ని సురేష్ కుమార్ వివరించారు. ప్రస్తుతం ప్రపంచ జనాభాలో సుమారు 55 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తుండగా, 2050 నాటికి ఈ సంఖ్య 68 శాతానికి చేరే అవకాశం ఉందన్నారు. భారతదేశ పట్టణ జనాభా 2020లోని 48 కోట్ల నుంచి 2050 నాటికి 95.1 కోట్లకు దాదాపు రెట్టింపు కానుందని పేర్కొన్నారు. "నగరాలకు మరింత నీటిని వెతకడం మాత్రమే భవిష్యత్ నీటి భద్రతకు పరిష్కారం కాదు. తక్కువ నీటితో అవసరాలను తీర్చుకునేలా, నీటి వృథాను తగ్గించేలా, ఎక్కువగా పునర్వినియోగించేలా, వర్షపు నీటిని సమర్థంగా ఒడిసిపట్టేలా, ముందుగానే సమస్యలను అంచనా వేసేలా నగరాలను తీర్చిదిద్దాలి" అని ఎస్ సురేష్ కుమార్ తన ప్రసంగంలో సూచించారు.

సాంప్రదాయ నీటి సరఫరా విధానం నుంచి నీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, శుద్ధి, పునర్వినియోగం, భూగర్భ జలాల పునర్భరణ, నిల్వ వంటి అంశాలతో కూడిన సమగ్ర సర్క్యులర్ విధానానికి మారాల్సిన అవసరాన్ని సురేష్ కుమార్ వివరించారు. నీటి సరఫరా, డ్రైనేజీ, రహదారులు, చెరువులు, పార్కులను విడివిడిగా కాకుండా ఒకే పట్టణ వ్యవస్థలో భాగంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని సూచించారు. పట్టణ విస్తరణకు ముందుగానే నీటి భద్రతను ప్రణాళికలో భాగం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ విధానంలో భాగంగా రాష్ట్రంలోని 121 పట్టణ స్థానిక సంస్థల్లో గ్యాప్ అసెస్‌మెంట్ రిపోర్టులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు పూర్తయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయి. నీటి సరఫరా, పంపిణీ వ్యవస్థలు, గృహ కనెక్షన్లు, మురుగునీటి శుద్ధి మౌలిక వసతుల విస్తరణ, బలోపేతంవంటి పనులు చేపడుతున్నారు. రహదారి అభివృద్ధి పనులతో డ్రైనేజీ పనులను అనుసంధానం చేస్తూ, వర్షపు నీటి నిర్వహణతోపాటు పట్టణాల వాతావరణ స్థిరత్వాన్ని పెంచేలా కొత్త పార్కులను కూడా ప్రణాళిక చేస్తున్నారు. అమరావతిలో ఈ సమగ్ర విధానాన్ని ప్రణాళిక దశ నుంచే అమలు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్‌లో నెట్-జీరో లిక్విడ్ డిశ్చార్జ్, శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం, ప్రత్యేక నీటి యుటిలిటీ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి ఆర్థిక సహకారం లభిస్తోంది. పట్టణ నీటి నిర్వహణలో డేటా, డిజిటల్ సాంకేతికతల వినియోగం భవిష్యత్‌లో మరింత కీలకం కానుందని సురేష్ కుమార్ పేర్కొన్నారు. నీటి నష్టాలను గుర్తించడంతో పాటు పైప్‌లైన్ వైఫల్యాలను ముందుగానే అంచనా వేయడం, వరద ముప్పును ముందుగా గుర్తించడం వంటి సామర్థ్యాలను పట్టణ వ్యవస్థల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఐఫాట్ ఇండియా-2026లో ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్యం ద్వారా పట్టణ నీటి భద్రత, పారిశుధ్యం, మురుగునీటి పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణ, సర్క్యులర్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలను సమగ్రంగా ముందుకు తీసుకెళ్తున్న రాష్ట్ర విధానం జాతీయ, అంతర్జాతీయ వేదికపై ప్రదర్శితమైంది. భవిష్యత్ నగరాల కోసం నీరు, పారిశుధ్యాన్ని వేర్వేరు అంశాలుగా కాకుండా సమగ్ర పట్టణ వ్యవస్థలో భాగంగా చూడటం, నీటిని ఆదా చేయడం, పునర్వినియోగాన్ని పెంచడం, మౌలిక వసతులను మరింత స్థిరంగా తీర్చిదిద్దడం, సాంకేతికతతో ముందుగానే సవాళ్లను గుర్తించడం వంటి అంశాలపై ఆంధ్రప్రదేశ్ దృష్టి సారిస్తోంది.

## నీటి వనరులను కాపాడుకుంటేనే భవిష్యత్తు




- సోలార్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- అద్దంకి ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేస్తాం
- నైపుణ్య శిక్షణ కేంద్రంతో మహిళలకు కుట్టు శిక్షణ
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి (చైతన్య రథం): నీటి వనరులను కాపాడుకుంటూ, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు సూచించారు. అద్దంకిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకాన్ని మంత్రి గొట్టిపాటి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నీటి వనరుల ఆవశ్యకతను మంత్రి గొట్టిపాటి ప్రజలకు వివరించారు. చెరువులు, కాలువలు ఆక్రమణలకు గురికాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేసుకోవాలని కోరారు. నీటి వినియోగంపై ప్రజలు బాధ్యతగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అధిక ఎండలు, ఎల్‌నినోవంటి పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలంటే నీటి వనరులను సంరక్షించుకోవడం కీలకమన్నారు. అదేవిధంగా సబ్సిడీతో వచ్చే పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకునే సుమారు 6 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. మూడు కిలోవాట్ల సోలార్ యూనిట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.78 వేల సబ్సిడీ అందిస్తుందని, బీసీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.20 వేలు సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. సోలార్ విద్యుత్ ద్వారా ఇంటి అవసరాలకు కావాల్సిన విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా అద్దంకిలో చేతివృత్తుల కోసం ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, వారు స్వయం ఉపాధి పొందేలా ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తామని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలతో మహిళలు ఆర్థిక స్వావలంబన పొందవచ్చని వెల్లడించారు.

### రూ.65 లక్షలతో ఏఆర్టీ కేంద్రం

అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రిలో హెచ్ఐవీ బాధితుల కోసం రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో రూ.65 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఏఆర్టీ కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి బుధవారం ప్రారంభించారు. సెంటర్ ఏర్పాటు చేసిన రిలయన్స్ ప్రతినిధులను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులను పరామర్శించి వైద్య సేవల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఇన్‌ఛార్జి డాక్టర్, ఇతర వైద్య సిబ్బందితో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పారిశుద్ధ్య సమస్య, ప్రహరీగోడ నిర్మాణం, పడకల పెంపు తదితర అంశాలను కొందరు సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి.. అద్దంకి మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి పారిశుధ్య సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రికి సంబంధించిన ఇతర సమస్యలను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

### ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో

## ఏపీ వక్ఫ్ బోర్డుకి స్థానం

- తాలీమ్-ఎ-హునర్‌కు అంతర్జాతీయ గుర్తింపు
- అధికారిక రికార్డ్ హోల్డర్‌గా ఏపీ వక్ఫ్ బోర్డు
- విద్యారంగంలో వినూత్న కార్యక్రమానికి అరుదైన గౌరవం
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చరిత్రలో మరో అరుదైన ఘనత నమోదైంది. పేద, ప్రతిభావంతమైన ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన ఉచిత రెసిడెన్షియల్ విద్యను అందించేందుకు చేపట్టిన ప్రతిష్ఠాత్మక తాలీమ్-ఎ-హునర్ కార్యక్రమానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. కార్యక్రమాన్ని గుర్తిస్తూ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డును అధికారికంగా రికార్డ్ హోల్డర్‌గా ప్రకటించింది. మోస్ట్ మెరిటోరియస్ స్టూడెంట్స్ గాట్ ఫ్రీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఏపీ వక్ఫ్ బోర్డు పేరును సంస్థ తన అధికారిక రికార్డుల్లో నమోదు చేసి, ఇందుకు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లోనూ ప్రచురించింది. ఈ సందర్భంగా ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు విద్యారంగంలో చేపట్టిన తాలీమ్-ఎ-హునర్ కార్యక్రమానికి అంతర్జాతీయ గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ఆర్థిక పరిస్థితి కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల కలలు ఆగిపోకూడదనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పుడు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఏపీ వక్ఫ్ బోర్డు అధికారిక రికార్డ్ హోల్డర్‌గా స్థానం సంపాదించడం మా కృషికి లభించిన గొప్ప గుర్తింపుగా అభివర్ణించారు. ఈ విజయం కేవలం వక్ఫ్ బోర్డుదే కాదని, తాలీమ్-ఎ-హునర్ ద్వారా కొత్త భవిష్యత్తును నిర్మించుకుంటున్న ప్రతి విద్యార్థిదీ అని పేర్కొన్నారు. "ఈ గుర్తింపు మాపై మరింత బాధ్యతను పెంచింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టి పేద, ప్రతిభావంతమైన విద్యార్థులకు అండగా నిలుస్తాం" అని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేశ్, మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ప్రోత్సాహం, సహకారంతో వక్ఫ్ బోర్డు విద్యా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

ఈ అంతర్జాతీయ గుర్తింపు సాధనలో కృషి చేసిన వక్ఫ్ బోర్డు సభ్యులు, అధికారులు, సిబ్బంది, పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అభినందనలు తెలిపారు. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారిక 'రికార్డ్ హోల్డర్'గా నమోదు కావడం బోర్డు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మైలురాయిగా అభివర్ణించారు.

## చేయని తప్పుకు చంద్రబాబును
# అక్రమంగా అరెస్టు చేశారు

- ఆ రోజే వైసీపీ పతనం ప్రారంభమైంది
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- కొండపిలో కొవ్వొత్తులు వెలిగించిన మంత్రి స్వామి




కొండపి (చైతన్య రథం): చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నేటితో మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా కొండపిలో కొవ్వొత్తులు వెలిగించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు ప్రజలందరికీ నేడు చీకటి రోజు. సరిగ్గా 3 ఏళ్ల క్రితం ఇదే రోజున చేయని తప్పుకు నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబుని అక్రమ అరెస్టు చేశారు.

ఆరోజే వైసీపీ పతనం ప్రారంభమైంది. చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు నిరసనలు తెలిపారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుంచి బయటకి వచ్చారు. ఎప్పటికైనా నిజం గెలుస్తుందనేదానికి ఇదే నిదర్శనం. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తోనే ప్రజలు వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఫ్యాన్ రెక్కలు విరిచారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లు

**వైసీపీ అక్రమ కేసులు, కక్షపూరిత రాజకీయాలపై చివరికి నిజమే గెలిచింది**

**పార్టీ పిలుపు మేరకు కొవ్వొత్తుల ప్రదర్శనలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**



తాడేపల్లి (చైతన్య రథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లు పూర్తైన సందర్భంగా పార్టీ పిలుపు మేరకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన నివాసంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసి, కక్షపూరిత రాజకీయాలతో 53 రోజులపాటు జైలులో నిర్బంధించారని మంత్రి పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా నీతి, నిజాయితీ, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన చంద్రబాబుపై ఎన్ని కుట్రలు, కక్షపూరిత చర్యలకు పాల్పడినా చివరకు నిజమే గెలిచిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చంద్రన్న పదిలం

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్య



తాడేపల్లి (చైతన్య రథం): టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో 'నిజం గెలిచింది' కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు నిర్వహించిన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జగన్ పాలనా హయాంలో అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును అరెస్ట్ చేసిన ఘట్టంలో.. చంద్రబాబు జైలులో గడిపిన 53 రోజులకు ప్రతీకగా 53 కొవ్వొత్తులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు సమయంలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలంతా ఏకమై వెన్నంటి నిలిచారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. అక్రమ అరెస్టు తర్వాతే రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు పునాది పడిందని, ఆ క్షణమే వైసీపీ పతనానికి నాంది పలికిందని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల మద్దతు, న్యాయం, సత్యం అంతిమంగా గెలిచాయని అంటూ.. చంద్రబాబును అణచివేయాలని చూసినా ప్రజల గుండెల్లో ఆయన స్థానాన్ని చెరపలేకపోయారని మంత్రి జనార్ధన్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# నిజం గెలిచింది... నీతి నిలిచింది



- చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు
- కుట్రపూరితంగా 53 రోజుల నిర్బంధం
- నాటి చీకటి రోజుకు నిరసనగా కొవ్వొత్తులు వెలిగించిన మంత్రి ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి
- నంద్యాలలో భారీ బహిరంగ సభ

నంద్యాల (చైతన్య రథం): ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో నిస్వార్థ సేవకు మారుపేరుగా నిలిచిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిపై గత పాలకులు బనాయించిన అక్రమ కేసుల కుట్ర వీగిపోయిందని, అంతిమంగా 'నిజం గెలిచి, నీతి నిలిచింది' అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి అన్నారు. చంద్రబాబు నాయుడుగారిని అక్రమంగా అరెస్టు చేసి మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా, ఆనాడు ఆయనను నిర్బంధించిన నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌వద్ద బుధవారం భారీ బహిరంగ సభను నిర్వహించి 53 కొవ్వొత్తులు వెలిగించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సరిగ్గా మూడేళ్ళ క్రితం (9 సెప్టెంబర్ 2023) వేళ రాజకీయ దురుద్దేశంతో, కక్షపూరితంగా జగన్ ప్రభుత్వం చంద్రబాబు గారిని నంద్యాలలో అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించిందని గుర్తుచేశారు. ఎలాంటి తప్పు చేయని చంద్రబాబు గారు ప్రజల ఆశీస్సులు, న్యాయస్థానాల తీర్పులతో కడిగిన ఆణిముత్యంలా తప్పుడు కేసుల నుంచి బయటకువచ్చారని అన్నారు. ప్రజాబలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు గారికి శ్రీరామరక్ష అని, నాడు చీకటి రోజును సృష్టించిన వారికి ప్రజలే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. నాటి అక్రమ అరెస్టు, 53రోజుల నిర్బంధానికి నిరసనగా 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజాసేవకే అంకితమైన చంద్రబాబు నాయుడు గారికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది తెలుగు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 'నిజం గెలిచింది' నినాదంతో ప్రజలు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు గారికి సంఘీభావం ప్రకటించారని అన్నారు.

# 'నిజం గెలిచింది' కార్యక్రమంలో ఆనం

## తాడేపల్లిలోని నివాసంలో కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం

తాడేపల్లి (చైతన్య రథం): తెలుగు దేశంపార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎదుర్కొన్న 53 రోజుల నిర్బంధాన్ని గుర్తు చేసుకుంటూ నిర్వహించిన 'నిజం గెలిచింది' కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంఘీభావం తెలిపారు.తాడేపల్లిలోని తన నివాసంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొవ్వొత్తులు వెలిగించి కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పట్ల గత ప్రభుత్వం వ్యవహరించిన తీరును మంత్రి ఆనం తీవ్రంగాఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, న్యాయం, ప్రజా విశ్వాసం కోసం చంద్రబాబు నాయుడు ఎన్ని అవరోధాలు ఎదురైనా వెనుకడుగు వేయలేదని మంత్రి పేర్కొన్నారు. ఆయనపై జరిగిన పరిణామాలు టీడీపీ శ్రేణులను మరింత ఐక్యం చేశాయని తెలిపారు.'నిజం గెలిచింది' కార్యక్రమం ద్వారా ప్రజల ఆకాంక్షలకు, న్యాయానికి, ప్రజాస్వామ్య విలువలకు కూటమి ప్రభుత్వం, టీడీపీ శ్రేణులు కట్టుబడి ఉన్నాయనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రగతి, సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ, సాంకేతిక రంగంలో అభివృద్ధివంటి అంశాల్లో చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి ఆనంతోపాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొని చంద్రబాబు నాయుడుకి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.



## మైలవరం వెంకన్నను దర్శించుకున్న దేవాదాయ మంత్రి



మైలవరం (చైతన్య రథం): ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించారు. ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దత్తత ఆలయమైన మైలవరం వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని మంత్రి దర్శించుకున్నారు. మంత్రి ఆనంకి ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయంలో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం మంత్రికి వేద పండితుల వేద ఆశీర్వచనం అందించారు. మైలవరంలో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపాన్ని మైలవరం ఎమ్మెల్యే వట్టి వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించిన మంత్రి ఆనం, ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరులో విద్యా యజ్ఞం

- ప్రభుత్వ బడులకు మహర్దశ!
- పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట
- 16న లోకేష్ చేతుల మీదుగా ఆర్ఎస్ఆర్, డిఎస్ఆర్ స్కూళ్ల ప్రారంభం
- చివరి దశకు చేరిన ఆధునీకరణ పనులు.
- కుమార్తె షరణితో కలిసి పరిశీలించిన మంత్రి నారాయణ




నెల్లూరు (చైతన్య రథం): నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టనుంది. పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటైన విద్య, వసతులు అందించాలనే లక్ష్యంతో ఆధునీకరిస్తున్న ఆర్ఎస్ఆర్, డిఎస్ఆర్ హైస్కూల్స్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈనెల 16న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రెండు పాఠశాలలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలల ఆధునీకరణ పనులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ బుధవారం తన కుమార్తె షరణితో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 15లోపు మిగిలిన పనులన్నీ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం మూసివేసిన వీఆర్‌సీని ముందుగా ఆధునీకరించామని తెలిపారు. అక్కడ సీటు కోసం సుమారు 5 వేలమంది పేద విద్యార్థులు పోటీ పడటం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ఉన్న డిమాండ్‌కు నిదర్శనమన్నారు.నెల్లూరు సిటీలోని 15 ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. వక్ఫ్ బోర్డు స్థలంలో సుమారు రూ.20 కోట్లతో అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మలి విడతలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ హైస్కూల్స్‌ను కూడా ఆధునీకరిస్తామని చెప్పారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. అందుకు అనుగుణంగా మంత్రి నారాయణ నెల్లూరు సిటీలోని ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించే యజ్ఞాన్ని మంత్రి నారాయణ చేపట్టారని, నగరంలోని 15 ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారని పేర్కొన్నారు. సొంత నిధులతో పాటు దాతల సీఎస్ఆర్ నిధులను సమీకరించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అసత్య ఆరోపణలు చేస్తున్న వైఎస్ఆర్సీపీకి అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతున్నారని అన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చే గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని అన్నారు. పేద పిల్లలకు విద్యను ఆస్తిగా ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. కుమార్తె షరణికి బాధ్యతలు అప్పగించి పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి మించిన సదుపాయాలు కల్పిస్తున్నారని చెప్పారు. అభివృద్ధిని కాంక్షించే వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం నెల్లూరు సిటీ ప్రజల అదృష్టమని అన్నారు.

### విద్యార్థులతో కలిసి బాస్కెట్‌బాల్ ఆడిన మంత్రి

పనుల పరిశీలన సందర్భంగా డిఎస్ఆర్ హైస్కూల్‌లో విద్యార్థులతో మంత్రి నారాయణ సరదాగా మమేకమయ్యారు. విద్యార్థులతో కలిసి బాస్కెట్‌బాల్ ఆడి గోల్ వేసి సందడి చేశారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను అభినందిస్తూ చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన వెంకట సత్యనారాయణ రాజు,కమిషనర్ నందన్, డీఈఓ బాలాజీ రావు, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు కిన్నెర మాల్యాద్రి, కరీముల్లా, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, వీపీఆర్ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణారెడ్డి, డిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి అనీల్ రెడ్డి, టీడీపీ నేతలు బీసీ బాబు, తిరుమల నాయుడు, అన్నంగి ప్రసాద్, గండవరం నాని తదితరులు పాల్గొన్నారు.

# గోబెల్స్ ప్రచారమే వైసీపీ అస్త్రం



- మెగా డీఎస్సీపై పక్కా లెక్కలతో సర్కారు సమాధానం
- ప్రతిభ చూపిన యువతను 'నకిలీ' అంటూ వేధిస్తున్నారు
- గ్రూప్-1 కేసునుంచి దృష్టి మరల్చడమే వైసీపీ వ్యూహం
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ధ్వజం

మంగళగిరి (చైతన్య రథం): మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ హిట్లర్, గోబెల్స్ తరహా దుష్ప్రచారానికి పాల్పడుతోందని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ప్రతి నియామకంపై స్పష్టమైన ఆధారాలు, పక్కా లెక్కలతో సమాధానం ఇచ్చినా పదేపదే అసత్య ప్రచారం చేయడం వైసీపీ నేతలకే చెల్లిందని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదు నెలలుగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని రాంగోపాల్‌రెడ్డి అన్నారు. సొంత మీడియా, కొన్ని టీవీ ఛానళ్ళు, యూట్యూబ్ వేదికల ద్వారా గందరగోళం సృష్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మెరిట్‌తో పరీక్ష రాసి ఉద్యోగాలు సాధించిన యువతను వేధించే హక్కు ఎవరికీ లేదన్నారు. కడప జిల్లాలో మెరిటోరియస్ స్పోర్ట్స్ కోటాలో అర్హత సాధించిన ఏడుగురు అభ్యర్థులను 'నకిలీ టీచర్లు'గా చిత్రీకరించడం వారి వ్యక్తిత్వ హననమేనని మండిపడ్డారు. డీఎస్సీ నిబంధనల ప్రకారం టెట్ ఉత్తీర్ణులైన క్రీడాకారులకు ప్రతిభ ఆధారంగా నియామకాలు జరిగాయని స్పష్టం చేశారు.

కుల ధ్రువీకరణపై రాజకీయ రాద్ధాంతం

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో ఉద్యోగాలు సాధించిన వారిపైనా వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆరోపించారు. 2020 వరకు బలిజ కులస్తులకు బీసీ ధ్రువీకరణ పత్రాలు జారీ కాగా, 2022లో న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు వారిని ఓసీలుగా పరిగణిస్తూ అధికారులు వ్యవహరించారని తెలిపారు. ఈ వ్యవహారాన్నీ రాజకీయ లబ్ధి కోసం వక్రీకరిస్తున్నారని విమర్శించారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీకి విద్యాశాఖకు సంబంధం ఏమిటో తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే రామకృష్ణకు ఉద్యోగం వచ్చిందంటూ చేస్తున్న ప్రచారం కూడా అవాస్తవమని కొట్టిపారేశారు. జగన్ కుటుంబ సభ్యులు రాజకీయాల్లో ఉండి పదవులు అనుభవించవచ్చు కానీ, పేద కుటుంబాల యువత మెరిట్‌తో ఉద్యోగాలు సాధించకూడదా అని ప్రశ్నించారు.

### గ్రూప్-1 కేసు నుంచి దృష్టి మళ్లించేందుకే..

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 కుంభకోణంపై ఈ నెల 17న హైకోర్టులో కీలక తీర్పు రానున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేయిస్తున్నారని రాంగోపాల్‌రెడ్డి ఆరోపించారు. హైకోర్టు ఆధ్వర్యంలో సిట్ విచారణ జరుగుతున్న కేసులో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎలా ఆదేశిస్తుందో తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను తాము బహిరంగంగా చూపిస్తామని, దమ్ముంటే జగన్ తన ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్లను ప్రజల ముందు పెట్టాలని సవాల్ విసిరారు. డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారం మానుకోవాలని, మెరిట్‌తో ఉద్యోగాలు సాధించిన యువతకు అన్యాయం చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని రాంగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా

# 'నిజం గెలిచింది'

- పార్టీ జాతీయ కార్యాలయం నుంచి బూత్‌స్థాయి వరకు 53 కొవ్వొత్తులతో ప్రజలకు సందేశం
- 175 నియోజకవర్గాల్లో కొవ్వొత్తులు వెలిగించి చీకటి రోజులను గుర్తు చేసిన టీడీపీ శ్రేణులు
- పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ కార్యకర్తలు, చంద్రబాబు అభిమానులు

అమరావతి (చైతన్య రథం): చంద్రబాబు నాయుడు అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా 'నిజం గెలిచింది' అనే సందేశంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో జాతీయ పార్టీ కార్యాలయం నుంచి బూత్ స్థాయి వరకు కార్యక్రమం జరిగింది. 21 మంది మంత్రులు, 113 మంది ఎమ్మెల్యేలు, 41 మంది నియోజకవర్గ ఇంచార్జీల ఆధ్వర్యంలో నిజం గెలిచింది కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించబడింది. చంద్రబాబు జైలులో గడిపిన 53 రోజులకు గుర్తుగా 53 కొవ్వొత్తులు వెలిగించి నాడు జరిగిన ఘటనను, ఆ తర్వాత ప్రజా తీర్పుతో నిజం గెలిచిన విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐదుగురు జోనల్ కోఆర్డినేటర్లు, 23 మంది పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, ఆర్గురు ఎంపీలు, 110 మంది కార్పొరేషన్ ఛైర్మన్లు పాల్గొన్నారు. వీరితో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 53 కొవ్వొత్తులు నాటి చీకటి రోజులకు గుర్తుగా, చివరకు నిజం గెలిచిందనే విజయానికి ప్రతీకగా వెలిగించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరిగిన ఈ కార్యక్రమం ద్వారా నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం గెలిచింది.. ప్రజల తీర్పు గెలిచింది అనే సందేశాన్ని టీడీపీ శ్రేణులు చాటిచెప్పారు.

## బీసీలకు ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణకు ప్రముఖ శిక్షణా సంస్థల నుండి టెండర్ల ఆహ్వానం

**సంచాలకులు మల్లికార్జున వెల్లడి**

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలోని బీసీ భవన్ నందు 'ఏపీ స్టేట్ స్టడీ సర్కిల్' ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి బీసీ అభ్యర్థులకు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్ మరియు మెయిన్స్) ఉచిత శిక్షణ (3వ బ్యాచ్) అందించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని సంచాలకులు ఏ మల్లికార్జున తెలిపారు. ఇందుకు సంబంధించి అర్హతగల ప్రముఖ శిక్షణా సంస్థల నుండి ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానిస్తున్నారన్నారు. ఆన్‌లైన్ షార్ట్ టెండర్ నోటిఫికేషన్ ఈనెల10న విడుదల కానుండగా, టెండర్ దాఖలుకు ఈనెల సెప్టెంబర్ 17 ఆఖరి తేదీ అన్నారు. ఇందుకు సంబంధించిన ప్రీ-బిడ్ సమావేశం అక్టోబర్ 1న నిర్వహిస్తామని, టెండర్ల పరిశీలన మరియు ఖరారు అక్టోబర్ 5న జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చునని బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు ఏ.మల్లికార్జున ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాడు అక్రమ అరెస్ట్..
# నేడు ప్రజాశీర్వాదంతో కూటమి

- రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులు..
- లోకేష్ ఢిల్లీస్థాయిలో న్యాయపోరాటం
- 53 రోజుల జైలు జీవితం తర్వాత వైసీపీ పతనం..
- 164 సీట్లతో ప్రజల తీర్పు
- కోర్టు తీర్పుతో నిజం గెలిచింది..
- వైసీపీ నేతలు సిగ్గుతో తలదించుకోవాలి
- శాసన మండలి చీఫ్ విప్ అనురాధ

మంగళగిరి (చైతన్య రథం): నంద్యాలలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రంగా స్పందించారు. సెప్టెంబర్ 9 తెలుగువారందరికీ ఒక చీకటి రోజని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాల మచ్చలేని ప్రజా జీవితాన్ని గడిపిన చంద్రబాబును రాజకీయ కక్షతోనే అప్పటి వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసుల్లో ఇరికించిందని ఆరోపించారు. పార్టీ కార్యక్రమం కోసం నంద్యాలకు వెళ్లిన చంద్రబాబు బస చేసిన బస్సు తలుపులను అర్ధరాత్రి బాది నిద్రలేపి, కారణం లేకుండా అరెస్టు చేశారని ఆమె మండిపడ్డారు. జగన్ ఆదేశాలతో పోలీసు వ్యవస్థ చెంచాల్లా వ్యవహరించిందని ఆరోపించారు. ఈ ఘటనపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురైనా, చంద్రబాబు సంయమనం పాటించాలని, న్యాయస్థానాలపై నమ్మకం ఉంచాలని పిలుపునివ్వడంతో ప్రజలు శాంతియుతంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. రాజకీయ ప్రయోజనాల కోసమే జగన్ చంద్రబాబుపై కక్ష సాధించారని అనురాధ విమర్శించారు. తాను జైలుకు వెళ్లినందున చంద్రబాబును కూడా జైలుకు పంపితే ఇద్దరూ సమానమనే భావన ప్రజల్లో వస్తుందనే కుంచిత బుద్ధితోనే కుట్ర చేశారని ఆరోపించారు. చంద్రబాబు వంటి విజనరీ నేతకు, జగన్‌కు మధ్య నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు.

**కష్టకాలంలో నారా కుటుంబం అండ**

చంద్రబాబు అరెస్టు సమయంలో నారా కుటుంబం చూపిన ధైర్యం, చేసిన పోరాటం టీడీపీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అనురాధ అన్నారు. అరెస్టు వార్త తెలియగానే నారా లోకేష్ తన పాదయాత్రను ఆపి కార్యకర్తలకు అండగా నిలిచారని, అదే సమయంలో ఢిల్లీస్థాయిలో న్యాయపోరాటం చేశారని తెలిపారు. భువనేశ్వరి, బ్రాహ్మణి రాజమండ్రికి వచ్చి కుటుంబానికి అండగా నిలిచారని, చంద్రబాబు అరెస్టు కారణంగా మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు భువనేశ్వరి 'నిజం గెలవాలి' పేరుతో 96 నియోజకవర్గాల్లో



పర్యటించారని గుర్తుచేశారు. 53 రోజుల అనంతరం చంద్రబాబు జైలు నుంచి విడుదలైనప్పుడు రాజమండ్రి నుంచి అమరావతి వరకు 72 గంటల పాటు ప్రజలు రోడ్లపైకి వచ్చి నీరాజనాలు పలికారని తెలిపారు. అదే వైసీపీ పతనానికి నాంది అని పేర్కొన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రజలు కూటమికి 164 సీట్లు కట్టబెట్టి వైసీపీకి గట్టి తీర్పునిచ్చారని అన్నారు. గత వైసీపీ పాలన రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టిందని, చంద్రబాబు, నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

**ప్రజల తీర్పుతో వైసీపీకి చరమగీతం**

వైసీపీ పాలనలోని అరాచకాలను చూసిన ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని అనురాధ అన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా ప్రజలు తీర్పు ఇచ్చినా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయలేదని, పైగా రూ.700 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తూ సరిహద్దు రాళ్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మలు వేయించుకున్నారని మండిపడ్డారు. స్మశానాలు, సమాధులపై కూడా జగన్ బొమ్మలు వేయించుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలో ప్రజలకు గౌరవప్రదంగా పాస్ పుస్తకాలు అందించే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పుట్టిన పార్టీ కాదని, తమ అక్రమాలను కాపాడుకోవడానికి ఏర్పడిన ముఠాలాంటిదని అనురాధ తీవ్రంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై ఆ పార్టీకి గౌరవం లేదని విమర్శించారు. న్యాయస్థానం తీర్పుతో చివరకు నిజమే గెలిచిందని ఆమె పేర్కొన్నారు. అక్రమ కేసులు బనాయించిన వైసీపీ నేతలు సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. డీఎస్సీని అడ్డుకునేందుకు కోర్టులకు వెళ్లి అక్షింతలు వేయించుకున్న చరిత్ర వైసీపీదేనని, దమ్ము, ధైర్యం ఉంటే మళ్లీ కోర్టుకు వెళ్లి తేల్చుకోవాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ప్రజామోదం పొందిన కూటమి ప్రభుత్వమే సుదీర్ఘకాలం కొనసాగుతుందని, ఈ విషయాన్ని వైసీపీ నేతలు రాసి పెట్టుకోవాలని పంచుమర్తి అనురాధ స్పష్టం చేశారు.

# గొడ్డలి పార్టీ వ్యూహామే.. గోబెల్స్ ప్రచారం

- 16,347 మందికి 148 రోజుల్లో ఉద్యోగాలు..
- రికార్డు సృష్టించిన మెగా డీఎస్సీ
- మాజీ సైనికుడిని 'నకిలీ టీచర్'గా చిత్రీకరించి వేధింపులు..
- చట్టపరమైన చర్యలు తప్పవు
- లోకేష్ ఎదుగుదలను చూసి ఓర్వలేకే విష ప్రచారం
- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ధ్వజం

మంగళగిరి (చైతన్య రథం): మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్నది హిట్లర్, గోబెల్స్ తరహా దుష్ప్రచారమేనని టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీపై ఆధారాలు లేకుండా పదేపదే ఆరోపణలు చేయడం ద్వారా ఉద్యోగాలు సాధించిన వేలాది మంది యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని శ్రీకాంత్ అన్నారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ పనులతో పాటు పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ, ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదని, చంద్రబాబు తొలి సంతకంతో మెగా డీఎస్సీ చేపట్టారని చెప్పారు. వైసీపీ నేతలు కోర్టుల్లో 200కు పైగా కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేసినా, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పట్టుదలతో 148 రోజుల్లో 16,347 మందికి నియామక పత్రాలు అందేలా చేశారని తెలిపారు. రాష్ట్రాన్ని 21 పారిశ్రామిక క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని, రాయలసీమను ఆటోమొబైల్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా, ఉత్తరాంధ్రను ఐటీ, పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల



రాకతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

**లోకేష్‌ను బద్నాం చేసేందుకే విష ప్రచారం**

జాతీయ, అంతర్జాతీయ వేదికలపై లోకేష్‌కు వస్తున్న గుర్తింపును చూసి ఓర్వలేకే వైసీపీ డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేస్తోందని శ్రీకాంత్ ఆరోపించారు. మెగా డీఎస్సీలో ఏ చిన్న తప్పు జరిగినా నిరూపించాలని లోకేష్ విసిరిన సవాల్‌కు వైసీపీ వద్ద సమాధానం లేదన్నారు. డీఎస్సీపై కోర్టులను ఆశ్రయించిన వైసీపీ నేతలకు హైకోర్టు కూడా మొట్టికాయలు వేసినావారితీరు మారలేదని విమర్శించారు. కుప్పం నియోజకవర్గానికి చెందిన మాజీ సైనికుడు చక్రపాణి రెడ్డిని సాక్షి మీడియా ప్రతినిధులు వేధించారని శ్రీకాంత్ ఆరోపించారు. దాదాపు 20ఏళ్లు సైన్యంలో సేవలందించిన చక్రపాణిరెడ్డి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని టెట్, బీఎడ్ పూర్తిచేసి స్పోర్ట్స్ కోటాలో అర్హతతో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారని తెలిపారు.ఆయనను 'దొంగ సర్టిఫికెట్లు' అంటూ ఫోన్‌లో వేధించడంతో పాటు, గురుపూజోత్సవం రోజున పాఠశాలలోకి వెళ్లి అవమానించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత కూడా బెదిరింపులు కొనసాగాయని, 'ఊళ్లో తిరగనివ్వం, చంపుతాం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి ఉద్యోగం ఊడగొడతాం' అంటూ బెదిరించినట్లు బాధితుడు చెప్పారని పేర్కొన్నారు. దేశం కోసం సరిహద్దుల్లో సేవలందించిన మాజీ సైనికుడిని, ఉపాధ్యాయుడిని అవమానించడం దారుణమని, దీనిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం**

ఏళ్ల తరబడి కష్టపడి మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 16 వేల మందికిపైగా అభ్యర్థులను వైసీపీ నేతలు అనుమానాస్పదంగా చిత్రీకరించడం క్షమించరాని విషయమని శ్రీకాంత్ అన్నారు. తమ కష్టాన్ని కించపరుస్తున్న వైసీపీ వైఖరికి నిరసనగా కర్నూలు, విశాఖపట్నం, విజయవాడల్లో డీఎస్సీ అభ్యర్థులు ఆత్మగౌరవ ర్యాలీలు నిర్వహించారని తెలిపారు. క్రీడా కోటాపైనా వైసీపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. 'బ్రిడ్జ్' కేంద్ర ప్రభుత్వం గుర్తించిన అంతర్జాతీయ మైండ్ స్పోర్ట్ అని, దానిని పేకాటగా చిత్రీకరించడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ఒకసారి ఒక క్రీడపై, మరోసారి మరో క్రీడపై ఆరోపణలు చేస్తూ అబద్ధాలను పదేపదే ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

వైసీపీ పాలనలో ఎదురైన పరిస్థితుల కారణంగానే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేసి, కూటమికి 164 సీట్లు కట్టబెట్టారని శ్రీకాంత్ అన్నారు. నారా లోకేష్‌ను రాజకీయంగా అణగదొక్కేందుకు గత ఐదేళ్లుగా వైసీపీ సోషల్ మీడియా దుష్ప్రచారం చేసినా, ఆయన 'యువగళం' పాదయాత్రతో ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని చెప్పారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువత ఏళ్ల తరబడి కష్టపడి సాధించిన ఉద్యోగాలను కించపరిచే హక్కు వైసీపీకి లేదని స్పష్టం చేశారు. డీఎస్సీపై అసత్య ప్రచారం ఆపకపోతే ప్రజలే వైసీపీ నేతలను నిలదీస్తారని హెచ్చరించారు. పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీని, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను కించపరిచే ఎలాంటి ప్రయత్నాన్నీ సహించేది లేదని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తేల్చిచెప్పారు.



# ప్రజల ఆరోగ్యం, ఆనందమే సీఎం లక్ష్యం

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**83 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

తూర్పు నాయుడుపాలెం (చైతన్య రథం): ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 83మంది లబ్దిదారులకు మొత్తం రూ.67.88 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆపద సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి స్వామి అన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో సుదీర్ఘ కాలం కూటమి ప్రభుత్వమే అధికారంలో కొనసాగుతుందని మంత్రి డా.స్వామి ధీమా వ్యక్తం చేశారు.



## విశాఖలో స్లంరీడెవలప్‌మెంట్ ప్రోగ్రాంకు మంత్రి నారాయణ భూమి పూజ

విశాఖ పట్నం (చైతన్య రథం): రాష్ట్రంలో మొదటిసారి స్లం రీడెవల ప్మెంట్ (మురికివాడల పునర్నిర్మాణం) కార్యక్రమానికి మంత్రి నారాయణ శ్రీకారం చుట్టారు. 50ఏళ్లుగా సరైన నివాసాలులేక ఇబ్బందులు పడుతున్న 177 కుటుంబాలకు అపార్ట్మెంట్ నిర్మాణంలో భాగంగా విశాఖ వేలంపేట మురికి వాడ పునఃనిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. విశాఖ ఎకన మిక్ రీజి యన్ డెవలప్మెంట్‌లో భాగంగా స్లం రీడెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను అమల్లోకి ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. వేలంపేట స్లం రీడెవల ప్మెంట్ ప్రాజెక్ట్ వల్ల 177మంది లబ్దిదారులకు మేలు జరుగుతోందన్నారు. 9 నెలల్లో ప్రాజెక్ట్ పూర్తి చేయా లని నిర్ణయించామని, షీర్ వాల్ టెక్నాలజీతో 12అంతస్తులతో నిర్మిస్తామ న్నారు. రాష్ట్రంలోనే తొలి మోడల్ ఇదని, ఈ తరహాలో రాష్ట్రంలో మరిన్ని స్లంల అభివృద్ధికి ప్రణాళిక రచిస్తున్నా మన్నారు. 28.44 కోట్లుతో ప్రాజెక్ట్ చేపడుతున్నామని, ఒక్కో యూనిట్ 16.07లక్షలు విలువ ఉంటుందన్నా రు. పట్టణ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ**



కొండపి (చైతన్య రథం): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం కొండపి మండలం నెన్నూరుపాడులో నిర్వహించిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పబ్లిసిటీ పిచ్చితో నాడు జగన్ పాసు పుస్తకాలపై తమ బొమ్మ వేసుకొని ప్రజాధనం దుర్వినియోగం చేశారు. నేడు రాజముద్రతో రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణీ చేస్తున్నాం, సబ్సిడీకి వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవతో దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్టుబడి సాయం కోసం ఏడాదికి రూ. 20 వేలు ఇస్తున్నాం. అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు రైతు సంక్షేమానికి పాటు పడుతున్నారు. ఎల్ నినో పరిస్థితులను రైతులు అర్థం చేసుకోవాలి. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌ని సూపర్ హిట్ చేశాం. ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# వైసీపీ విషనాగును మళ్లీ లేవనివ్వొద్దు

- ఆ బాధ్యత ప్రతి బీసీపైనా ఉంది..
- బీసీలకు అసలైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు టీడీపీతోనే
- బీసీలకు అవకాశాలు కాలరాచింది జగన్‌రెడ్డే
- నర్సీపట్నం జయహో బీసీ సభలో మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



నర్సీపట్నం (చైతన్య రథం): రాష్ట్రంలో వైసీపీ అనే విషనాగు మళ్లీ లేవకుండా రాష్ట్రంలోని ప్రతి బీసీ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఎంపీ చింతకాయల విజయ్ సమక్షంలో నిర్వహించిన జయహో బీసీ సభలో పాల్గొన్నారు. బీసీ వర్గాల ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీ వర్గాల భవిష్యత్ కోసం చర్చించడమే లక్ష్యంగా ఇలాంటి సభ ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉంది. 1983 ముందు వరకు బీసీలు అంటే ఓటర్లుగా మాత్రమే ఉన్నారు. కానీ అన్న ఎన్టీఆర్ వచ్చాక పటేల్ పట్వారి వ్యవస్థ, కరణం మనసబు వ్యవస్థలను రద్దు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడారు. యువతకు రాజకీయ అవకాశాలు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 20 శాతం రిజర్వేషన్ కల్పించారు. గ్రామ స్థాయిలో నాయకత్వం పెంపొందించే లక్ష్యంతో దేశ చరిత్రలో తొలిసారి 20 శాతం రిజర్వేషన్లు కల్పించారు. తర్వాత చంద్రబాబు 34 శాతం రిజర్వేషన్ కల్పించారు. పంచాయతీ మెట్లు ఎక్కని వర్గాలను సర్పంచుల్ని చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లను జగన్ రెడ్డి నాశనం చేశాడు. బీసీ నాయకత్వాన్ని అణచివేయడం కోసం బీసీలపై అక్రమ కేసులు పెట్టాడు. బీసీలపై కేసులు పెడితే వెనక్కి వెళ్తారని అనుకున్నాడు. బీసీల రక్తంలోనే భయం లేదు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేశాం. రాజీవ్ రంజన్ కమిషన్ ఏర్పాటు చేసి రిజర్వేషన్ అమలు చేయాలని తీర్మానించాం. కేంద్ర ప్రభుత్వ నిధులను సమకూర్చుకోవడమే లక్ష్యంగా స్థానిక ఎన్ని కలు నిర్వహించాలని నిర్ణయించాం. కూటమి ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. కానీ జగన్ రెడ్డి కోర్టుకు వెళ్లి కేసులు వేస్తున్నాడు. రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్న చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి నేటికి మూడేళ్లు పూర్తయ్యాయి. జగన్ ఎన్ని కుట్రలు చేసినా.. తెల్ల కాగితంలా బయటకొచ్చారు. గొడ్డలి పార్టీ విషయంలో రాష్ట్ర ప్రజలు, ప్రత్యేకంగా బీసీలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్రంలో ఎప్పుడూ ఏ ఎన్నికలు జరిగినా కూటమిదే విజయం అనేలా బీసీలు అడుగు వేయాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

# నేడు చరిత్రలో చీకటి రోజు



- చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించిన శాడిస్ట్ జగన్
- జగన్ దుశ్చర్యకు మూడేళ్లు
- చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండించిన ప్రజలు

మంగళగిరి (చైతన్య రథం): నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర, నీతి, నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా, అన్యాయంగా, దుర్బుద్ధితో అరెస్టు చేయించిన చీకటి రోజుగా సెప్టెంబర్ 9 చరిత్రలో నిలు స్తుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు పేర్కొన్నారు. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు నాయుడుపై అవినీతి, అక్రమాలువంటి నిర్దిష్ట ఆరోపణలు ఎన్నడూ లేవన్నారు. అవినీతికి అనకొండ అయిన జగన్ ఇది ఓర్వలేక ఎటువంటి అక్రమాలు జరగకపోయినా, చంద్రన్నపై బురద వేయాలనే అక్కస్సుతో స్కిల్ డవలప్మెంట్‌లో అక్రమాలు జరిగాయని తప్పుడు కేసులు నమోదు చేయించి, 53 రోజుల పాటు జైల్లో పెట్టి వేధింపులకు గురి చేశారన్నారు. దీనిపై తెలుగుజాతితో పాటు దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వెల్లు వెత్తాయన్నారు. జగన్ గ్యాంగ్ చేసిన చర్యలన్నీ న్యాయస్థానాలు గట్టిగానే తిప్పి కొట్టాయన్నారు. ఆయనపై నమోదైన కేసులను కొట్టివేశారన్నారు. ఎటు వంటి అవినీతి మరకాలేని, నీతివంతమైన నేతగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలుస్తారన్నారు. ఆయన నీతి, నిజాయితీలను గుర్తించిన రాష్ట్ర ప్రజలందరూ ఆయనకి బ్రహ్మరథం పట్టారన్నారు. ఘన విజయాన్ని అందించారన్నారు. దీంతో రాష్ట్రంలో రాజధాని, పోలవరం, అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తున్నాయన్నారు. జగన్ కు బాగా బుద్ధి చెప్పి 11 సీట్ల కే పరిమితం చేశారన్నారు. అయినా సిగ్గు.. ఎగ్గు లేకుండా నిత్యం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యలకే ఆయన పాల్పడుతున్నారన్నారు. పథకాలు అడ్డుకుంటున్నారన్నారు. అభివృద్ధి పనులు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. చివరకు పక్కాగా జరిగిన డీఎస్సీ పరీక్షల్లో కూడా ఆరోపణలు చేస్తూ అందరి తిట్లు, శాపనార్థాలకు బలి అవుతున్నారన్నారు. ఇకపై రాష్ట్రంలో జరగనున్న అన్ని ఎన్నికల్లోనూ గొడ్డలి పార్టీకి గట్టిగానే బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పనులకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలన్నారు. రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి అందరూ సహకరిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుప్పిలి జగన్మోహన్ (మాజీ కౌన్సిలర్), మారిశెట్టి భాస్కరరావు, సంతోష్ (మాత దేవస్థానం చైర్మన్, బీజేపీ), హరిబాబు (గవర కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన), బొడ్డేడ దేవయ్య, మల్ల గణేష్, కర్రి మల్లేశ్వరరావు, సాలాపు నాయుడు, పలమరశెట్టి సూరిబాబు (పాల డైరీ చైర్మన్), పలమరిశెట్టి అప్పలనాయుడు, దాడి రాము తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పైశాచిక పాలనకు పరాకాష్ట

## నంద్యాలలో కాల్వ సారథ్యంలో ప్రత్యేక కార్యక్రమం



నాగలాపురం (చైతన్య రథం): మూడేళ్లనాడు నంద్యాలలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును జగన్ పైశాచిక పాలనకు పరాకాష్టగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభివర్ణించారు. డి.హీరేహాల్ మండలం నాగలాపురం గ్రామంలో బుధవారం "నిజం గెలిచింది" పేరుతో చంద్రబాబునాయుడు అరెస్టుకు మూడేళ్లు నిండిన సందర్భంగా ఆయన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వందలాది పార్టీ కార్యకర్తలు, మహిళలతో కాగడాల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదు దశాబ్దాల నిష్కళంక రాజకీయ జీవితం చంద్రబాబు సొంతమని కొనియాడారు. ఏ తప్పు చేయకపోయినా... ఎలాంటి ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకపోయినా అన్యాయంగా ఆరోజు జగన్ ఆదేశాలతో చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఆ రోజంతా తాను స్వయంగా అక్కడే ఉన్నానని, చంద్రబాబు అరెస్టుకు కారణాన్ని అప్పటి ఐజీ రఘురాంరెడ్డిని పదేపదే ప్రశ్నించినా సమాధానం చెప్పలేకపోయారన్నారు. అరెస్టుకు కారణాలు కోర్టులో చెబుతామని, వాట్సాప్‌లో పంపుతామని ఓసారి దొంకతిరుగుడు సమాధానం చెప్పారని గుర్తు చేసుకున్నారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినా తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబును 53 రోజులు రాజమండ్రి జైల్లో నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలకు మాయని మచ్చగా నిలుస్తుందన్నారు. సమకాలీన రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకుడికి లభించనంత ప్రాధాన్యత అరెస్టు సమయంలో చంద్రబాబుకు దక్కిందన్నారు. 60కి పైగా దేశాల్లో ఉద్యోగులు, మేధావులు, యువత, అన్ని వర్గాల ప్రజలు ఎవరికి తోచిన విధంగా వారు సంఘీభావం ప్రకటించడం ఒక అరుదైన రికార్డుగా పేర్కొన్నారు. ఇన్ని దేశాల్లో ప్రజలకున్న అభిమానం, ఆయన నిజాయితీ పట్ల వారికి ఉన్న నమ్మకం ఆ సమయంలో ప్రస్ఫుటమ య్యాయన్నారు. అకారణంగా తనను అరెస్టు చేసినా ఏమాత్రం చలించని చంద్ర బాబు చట్టాన్ని గౌరవిస్తూ ఆనాటి పోలీసులకు సహక రించారన్నారు. తరువాత కాలంలో న్యాయస్థానంలో జగన్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు వీగిపోయి నిజం గెలిచిందని ఎమ్మెల్యే కాలవ పేర్కొన్నారు.

## చీకటి రోజులు ఎన్ని వచ్చినా.. చివరికి గెలిచేది నిజమే! : ఎమ్మెల్యే వసంత



మైలవరం (చైతన్యరథం): చీకటి రోజులు ఎన్ని ఎదురైనా చివరికి గెలిచేది నిజమేనని మైలవరం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టు, 53 రోజుల నిర్బంధాన్ని గుర్తుచేసుకుంటూ సెప్టెంబర్ 9న నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, వారి సతీమణి శిరీష, కుటుంబ సభ్యులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు. చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు నిర్బంధంలో ఉంచిన ఘటనను గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆ 53 రోజుల నిర్బంధం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుకు ప్రతీకగా కొవ్వొత్తులు వెలిగించి నిజం గెలిచిన విజయాన్ని చాటారు. "చీకటి రోజులు ఎన్ని వచ్చినా.. చివరికి గెలిచేది నిజమే. 53 రోజుల నిర్బంధం చరిత్రలో ఒక చీకటి అధ్యాయం. సెప్టెంబర్ 9 మాత్రం నిజం గెలిచిన రోజు. ఆ చీకటి రోజులను గుర్తుచేసుకుంటూ కొవ్వొత్తులు వెలిగిద్దాం.. నిజం గెలిచిన విజయాన్ని చాటుదాం" అని పిలుపునిచ్చారు.

## ధర్మాన్ని ఎవరూ జైలులో పెట్టలేరు : కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు గురుమూర్తి

మచిలీపట్నం (చైతన్యరథం): ధర్మాన్ని నమ్మినవాడికి ప్రజలే అండ.. ప్రజలను నమ్మిన నాయకుడికి దేవుడే అండ అని ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి అన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ధర్మం కోసం నిలబడిన వ్యక్తిని దేవుడు ఎప్పటికీ ఒంటరిగా వదిలిపెట్టడని, శ్రీరాముడి ఆలయం నిర్మించాలనే సంకల్పంతో రామదాసు అహర్నిశలు కష్టపడ్డారని, భగవంతుడిపై ఉన్న భక్తితో ఆలయ నిర్మాణానికి సొమ్ము సమకూర్చారని, కానీ ఆయనపై నిందలు మోపి తప్పు చేశాడని చెప్పి జైలులో పెట్టారని గుర్తుచేశారు. అయితే రామదాసు నిజాయితీని ఆ శ్రీరాముడు ఎలా కాపాడారో మన చరిత్ర చెబుతోందని, శ్రీరాముడే స్వయంగా తానీషా వద్దకు వెళ్లి నిధులు చెల్లించి రామదాసు నిర్దోషి అని నిరూపించారని అన్నారు. నిజం ఎంతకాలం జైలులో ఉన్నా ధర్మాన్ని ఎవరూ జైలులో పెట్టలేరని పేర్కొన్నారు.

**53 రోజులు పాటు నిర్బంధం**

అదే చరిత్రను మన కళ్ల ముందే మరోసారి చూశామని, మన చంద్రబాబు కూడా రాష్ట్రం కోసం, యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు ఆలోచించిన నాయకుడని గురుమూర్తి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా మన రాష్ట్రంలోని వేలాది మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని చంద్రబాబు ప్రయత్నించారని, యువతకు ఉద్యోగాలు రావాలి, వారి జీవితాలు మారాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి అన్నదే ఆయన ఆలోచన అని అన్నారు. కానీ ఆ సేవను కూడా నేరంగా చిత్రీకరించి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు.



**2023 సెప్టెంబర్ 9 ఓ దుర్దినం**

సెప్టెంబర్ 9 అనేది ఆంధ్ర రాష్ట్ర చరిత్రలోనే ఓ దుర్దినం అని ఆయన అన్నారు. ప్రజల కోసం పనిచేసిన నాయకుడిని జైలులో పెట్టారని, యువత భవిష్యత్తు కోసం పనిచేసిన నాయకుడిని జైలులో పెట్టారని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించిన నాయకుడిని జైలులో పెట్టారని అన్నారు. అయితే చంద్రబాబుని జైలులో పెట్టగలిగారు కానీ ప్రజల గుండెల్లో ఉన్న చంద్రబాబుని మాత్రం జైలులో పెట్టలేకపోయారని అన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు... నిజం గెలిచింది- ప్రజాస్వామ్యం గెలిచింది

విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని మల్లిఖార్జునపేట బుద్దా వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "నిజం గెలిచింది" కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచిన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా పాల్గొని చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని ఆరోపించారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన నాయకుడిని జైల్లో పెట్టడం ద్వారా ఆయనను రాజకీయంగా అణచివేయాలని ప్రయత్నించినప్పటికీ, ప్రజల మద్దతుతో నిజం చివరకు గెలిచిందని అన్నారు. చంద్రబాబును 53 రోజులు జైల్లో ఉంచినంత మాత్రాన ఆయన ప్రజా ప్రస్థానాన్ని ఆపలేకపోయారని, కుట్రలు, కక్ష సాధింపులు ఎన్నాళ్లు కొనసాగినా ప్రజా తీర్పు ముందు నిలవలేవని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టు ఘటనను గుర్తు చేసుకుంటూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. "నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం గెలిచింది.. చంద్రబాబునాయుడు నాయకత్వం గెలిచింది" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు భూ హక్కులకు ప్రభుత్వ భరోసా..! : ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన (చైతన్యరథం): పెడన మండలం శేరివర్తపల్లి గ్రామంలో నిర్వహించిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అర్హులైన రైతులకు నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... రైతులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భూ హక్కుల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతుకు స్పష్టమైన హక్కు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు అందడం ద్వారా వారి భూ హక్కులకు మరింత భద్రత, స్పష్టత లభిస్తుందన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు అందుబాటులో ఉండటం వల్ల బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందడం వంటి అంశాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు ఈ కార్యక్రమం ద్వారా న్యాయం జరిగేలా, వారి భూ హక్కులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పంచికర్ల సురేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టులో నిజమే గెలిచింది

**● విశాఖలో కొవ్వొత్తులు వెలిగించి భారీ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో ఉంచిన ఘటన యావత్ రాష్ట్రం మర్చిపోలేదని ఎప్పటికైనా నిజమే గెలిచి తీరుతుందని విశాఖ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వ్యాఖ్యానించారు. బుధవారం సాయంత్రం కార్యాలయం వద్ద కొవ్వొత్తులు వెలిగించి "నిజం గెలిచింది" అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేసిన విధానాన్ని గుర్తు చేస్తూ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ... "చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు ఇబ్బంది పెట్టినా, చివరికి న్యాయమే గెలిచిందని, ప్రజలు ఆనాడే వైకాపా అరాచకాన్ని గమనించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు ప్రెసిడెంట్లు, వార్డు సెక్రటరీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు చరిత్రలో ఓ చీకటి రోజు



చీపురుపల్లి (చైతన్యరథం): స్కిల్ కేసులో నారా చంద్రబాబును గత వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేసి మూడేళ్లయిన సందర్భంగా 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని చీపురుపల్లిలోని టీడీపీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు, పార్టీ నాయకులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల అరాచక పాలన సాగించిందన్నారు. జగన్ వ్యవస్థలను నాశనం చేసి చట్టాలను చేతుల్లోకి తీసుకొని పాలన సాగించారన్నారు. ఏ ఆధారాలు లేని స్కిల్ కేసులో చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేయడంతో ఆ కేసును కోర్టు కొట్టేసిందన్నారు. 73 ఏళ్ల వయసులో 53 రోజులపాటు జైల్లో ఉంచడం అన్యాయమన్నారు. చంద్రబాబు అరెస్టును అప్పట్లో ప్రపంచంలో ఉన్న తెలుగు వారంతా ఖండించారన్నారు. ఎన్నికల్లో వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా తగిన తీర్పు ఇచ్చారన్నారు. అసెంబ్లీకి రానివారికి ఎమ్మెల్యే పదవి ఎందుకని ప్రశ్నించారు.

## జగన్ ఓ శాడిస్ట్... దుర్బుద్ధితోనే నాడు చంద్రబాబు అరెస్టు

**● వైసీపీ గ్యాంగ్ చర్యలకు ఫలితం 11 సీట్లు**

**: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు**



విశాఖపట్నం (చైతన్యరథం): నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర, నీతి, నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా, అన్యాయంగా, దుర్బుద్ధితో అరెస్టు చేయించిన చీకటి రోజుగా సెప్టెంబర్ 9 చరిత్రలో నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పేర్కొన్నారు. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబునాయుడుపై ఒక్క అవినీతి, అక్రమాలు వంటి నిర్దిష్ట ఆరోపణలు ఎన్నడూ లేవన్నారు. అవినీతికి అనకొండ అయిన జగన్ ఇది ఓర్వలేక ఎటువంటి అక్రమాలు జరగకపోయినా, చంద్రన్నపై బురద వేయాలనే అక్కస్సుతో స్కిల్ డెవలప్మెంట్‌లో అక్రమాలు జరిగాయని తప్పుడు కేసులు నమోదు చేయించి, 53 రోజుల పాటు జైల్లో పెట్టి వేధింపులకు గురి చేశారన్నారు. దీనిపై తెలుగుజాతితో పాటు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లు వెత్తాయన్నారు. జగన్ గ్యాంగ్ చేసిన చర్యలన్నీ న్యాయస్థానాలు గట్టిగానే తిప్పి కొట్టాయన్నారు. ఆయనపై నమోదైన కేసులను కొట్టివేశారన్నారు. ఎటువంటి అవినీతి మరకాలేని, నీతివంతమైన నేతగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలుస్తారన్నారు. ఆయన నీతి, నిజాయితీలను గుర్తించిన రాష్ట్ర ప్రజలందరూ ఆయనకి బ్రహ్మరథం పట్టారన్నారు. ఘన విజయాన్ని అందించారన్నారు. దీంతో రాష్ట్రంలో రాజధాని, పోలవరం, అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తున్నాయన్నారు. జగన్‌కు బాగా బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. అయినా సిగ్గు.. ఎగ్గు లేకుండా నిత్యం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యలకే ఆయన పాల్పడుతున్నారన్నారు. పథకాలు అడ్డుకుంటున్నారన్నారు. అభివృద్ధి పనులు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. చివరకు పక్కాగా జరిగిన డీఎస్సీ పరీక్షల్లో కూడా ఆరోపణలు చేస్తూ అందరి తిట్లు, శాపనార్థాలకు బలి అవుతున్నారన్నారు. ఇకపై రాష్ట్రంలో జరగనున్న అన్ని ఎన్నికల్లోనూ గొడ్డలి పార్టీకి గట్టిగానే బుద్ధి చెబుతారన్నారు.

## సీవీఏపీయూ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమీక్ష



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుధవారం యోజకవర్గ స్థాయి విజన్ అండ్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాన్ని సందర్శించి, అధికారులు మరియు సిబ్బందితో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్, పీ4 కార్యక్రమాల పురోగతి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలు, అధికారుల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. అలాగే ఆగస్టు నెలకు సంబంధించిన 'స్వర్ణ రాజమహేంద్రవరం' సిటీ మాస పత్రికను పరిశీలించారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, రోజువారీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగేపై అంశాలపై రేపు సంబంధిత అధికారులతో CVAPU కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

## హాజీల ఆరోగ్య భద్రతే లక్ష్యం : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్) లోని నాట్కో సెంటర్ లో ప్రత్యేక ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 500 మంది హజ్ యాత్రికులకు (హాజీలకు) బుధవారం స్థానిక జీజీహెచ్ లో ఉచితంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సౌదీ అరేబియా ప్రభుత్వం, భారత హజ్ కమిటీ నిబంధనల ప్రకారం ప్రతీ యాత్రికుడు తప్పనిసరిగా వ్యాక్సిన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఒకే చోట కలిసే సమయంలో ఇన్ఫెక్షన్లు వ్యాపించకుండా నిరోధించేందుకు ముందస్తుగా వ్యాక్సినేషన్ చేయిస్తున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో హాజీలకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున అందిస్తున్నామన్నారు.

## బాపట్ల మండలం మురుకొండపాడులో రైతుల కోసం ఎలక్ట్రిక్ పంప్ హౌస్ ప్రారంభం



బాపట్ల (చైతన్యరథం): వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల మండలం మురుకొండపాడు కుంకలమర్రు రోడ్డులో రైతుల సౌకర్యార్థం ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ పంప్ హౌస్‌ను బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతుల సాగునీటి అవసరాలను తీర్చేందుకు మరియు వ్యవసాయాన్ని మరింత సులభతరం చేసేందుకు ఈ పంప్ హౌస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుపాటి కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి జాషువా డానియేల్, బెనహర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ నూతన అధ్యక్షుడు డాక్టర్ పి. గురు రాజా, సెంట్రల్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.గురు రాజాకి, సెంట్రల్ కమిటీ సభ్యులకు మన్నవ మోహనకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి నాయకత్వంలో గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ మరింత బలోపేతమై, ప్రపంచవ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులను మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## 2023 సెప్టెంబర్ 9 రాష్ట్ర చరిత్రలోనే ఒక చీకటి రోజు : ప్రత్తిపాటి

**●చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నాడు చిలకలూరిపేటలో జరిగిన మెరుపు ధర్నా జగన్‌నే కలవరపరిచింది**



చిలకలూరిపేట (చైతన్యరథం): "2023 సెప్టెంబర్ 9.. రాష్ట్ర చరిత్రలోనే ఎప్పటికీ మరువలేని ఒక చీకటి రోజు. దేశ రాజకీయాల్లోనే ఒక దుర్దినం. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో వెలకట్టలేని ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్న, మచ్చలేని నాయకుడైన చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయడం ద్వారా నాటి ముఖ్యమంత్రి జగన్ తన అప్రజాస్వామిక పోకడలకు తానే బలయ్యాడు. 1000 గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలినట్టు.. నూరు తప్పులుచేసిన శిశుపాలుడు పరమాత్ముడైన కృష్ణ భగవానుని చేతిలో హతుడైనట్టు తన నియంత్రత్వ, నిరంకుశ పాలనా విధానాలతో చివరకు జగనే పతనమైపోయాడు. 2023న నాటి దుర్మార్గపు ప్రభుత్వం ప్రజా నాయకుడు చంద్రబాబును అర్థరాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి తన గొయ్యి తానే తవ్వుకుంది. తమ అభిమాన నేత అక్రమ అరెస్టును నిరసిస్తూ నాడు చిలకలూరిపేట ప్రజలు మెరుపుధర్నాతో ఉవ్వెత్తున ఉద్యమించారు. ప్రజా నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు మార్గనిర్దేశకత్వంలో, వీరోచితంగా ముందుకు సాగారు. ఆనాడు వారు చేసిన పోరాటం. చూపిన తెగువ, ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఏకంగా సీఎం స్థానంలో ఉన్న జగన్ నే కలవరపరిచాయనేది ఎప్పటికీ గుర్తుండిపోయే వాస్తవం. నిజం ఎప్పటికీ ఓడిపోదు..నిజాయితీ ఎవరికీ తలవంచదని చిలకలూరిపేట ప్రజలు తమ నిరసనలు, ఆందోళనలతో నిరూపించారు. 2 గంటలపాటు చెన్నై-కోల్ కతా జాతీయ రహదారిని దిగ్బంధించి, చంద్రబాబును తరలిస్తున్న పోలీస్ వాహనశ్రేణిని ముట్టడించారు. జగన్ కు, వైసీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారు చేపట్టిన ఆందోళన నాటి కసాయి ప్రభుత్వాన్ని, వైసీపీ నాయకుల్ని వణికించింది. ఒకానొక దశలో వైసీపీ నాయకులు బయటకు రావడానికే భయపడ్డారంటే పరిస్థితి ఎంతలా అదుపుతప్పిందో అర్థంచేసుకోవచ్చు. ప్రజలిచ్చిన అధికారాన్ని తమ కక్షసాధింపులకు, స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నందునే గత ఎన్నికల్లో వైసీపీ 11 స్థానాలతో ఘోరపరాజయం పాలైందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడించారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లు... న్యాయం, ధర్మం గెలిచింది

**●వైసీపీ కక్షసాధింపు రాజకీయాలకు ప్రజలే చరమగీతం పాడారు: పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న**



విజయవాడ (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి నేటికి మూడేళ్లు అయిందని, ఆ నాటి దుర్మార్గమైన రాజకీయ కక్షసాధింపు చర్యలను ప్రజలు మరోసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి, ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానించేలా అప్పటి వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిని అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేశారు. కానీ చంద్రబాబు పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మాత్రం జైలు గోడలు ఆపలేకపోయాయని అన్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు రోడ్లపైకి వచ్చి సంఘీభావం తెలిపారని గుర్తుచేశారు. ఇది చంద్రబాబునాయుడు పట్ల ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కంటే అక్రమ కేసులకు, ప్రజా పాలన కంటే కక్షసాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. అవినీతికి అవార్డులు ఇచ్చే పరిస్థితి వస్తే జగన్మోహన్‌రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అంటూ బుద్ధా వెంకన్న ఘాటుగా విమర్శించారు. అక్రమ అరెస్టులు, కక్షసాధింపు రాజకీయాలు, రాక్షస పాలనకు ప్రజలు 2024 ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పారని, వైసీపీకి కేవలం 11 సీట్లు ఇచ్చి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. చంద్రబాబునాయుడు జైలులో ఉన్న కష్టకాలంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధైర్యంగా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారని గుర్తుచేశారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ వేసిన అడుగు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి బలమైన పునాది వేసిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ప్రజల ముందుకు వెళ్లి వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాయని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కూటమి పోరాడిందని అన్నారు. న్యాయం గెలిచింది... ధర్మం గెలిచింది... ప్రజాస్వామ్యం గెలిచింది. వైసీపీ రాజకీయంగా అడ్రస్ గల్లంతైంది అని బుద్ధా వెంకన్న వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నామని తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ, తల్లికి వందనం, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం ఎయిర్‌పోర్టు వంటి కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకత్వం ఇచ్చే ఆదేశాల మేరకు కూటమి నాయకులు సమన్వయంతో నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు న్నారని అన్నారు.

## 2023 సెప్టెంబర్ 9 రాష్ట్ర రాజకీయ చరిత్రలో చీకటి రోజు

**●చంద్రబాబు నిజాయితీ ముందు కుట్రలు నిలవలేదు.. నిజమే గెలిచింది : మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): సెప్టెంబర్ 9 రాష్ట్ర రాజకీయ చరిత్రలో చీకటి రోజని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. దేశ రాజకీయాల్లో 45 ఏళ్ల ప్రస్థానంలో నీతి, నిజాయితీ, నిబద్ధతకు చంద్రబాబు నాయుడు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. తప్పుడు కేసులతో చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా నిర్బంధించారని, చివరకు న్యాయం, నిజం గెలిచాయని తెలిపారు. గొల్లపూడి లోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ఒక్కటై కదం తొక్కిందని ఉమా అన్నారు. ప్రజల నిరసన తెలిపే హక్కును సైతం హరించి గత ప్రభుత్వం అరాచక పాలన సాగించిందని ఆరోపించారు. చంద్రబాబుపై పెట్టిన అనేక కేసులు న్యాయస్థానాల్లో నిలబడలేదని పేర్కొన్నారు. గత పాలనలో జరిగిన అరాచకాలకు ప్రజలు ఎన్నికల్లో 11 సీట్లతో బుద్ధి చెప్పారని అన్నారు. డీఎస్సీ విషయంలో ఫేక్ ప్రచారంతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని దేవినేని ఉమా విమర్శించారు. డీఎస్సీని అడ్డుకునేందుకు వందలాది కేసులు వేసినా అన్ని అడ్డంకులను అధిగమించి పారదర్శకంగా పరీక్ష నిర్వహించి 16 వేలకు పైగా పోస్టులు భర్తీ చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందని అన్నారు. క్రీడాకారులు, మాజీ సైనికుల కోటాలో నియామకాలు పొందిన డీఎస్సీ ఉపాధ్యాయులను కూడా బెదిరించి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌కు తాడేపల్లి నుంచి ఇప్పటివరకు సమాధానం రాలేదన్నారు. ఐదేళ్ల పాలనలో చేసిన అరాచకాలను మరిచిపోయి జగన్ నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఉమా వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయకుండా ఎన్నికల్లో అరాచకాలు చేయడానికి ఇది గత పాలన కాదని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన, పారదర్శకమైన పాలన కొనసాగుతోందని చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే జగన్ స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు కూడా చేస్తున్నారని విమర్శించారు.

# కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**• రూ.2.32 కోట్లతో నిర్మించిన ఎస్ఆర్ఆర్ కళాశాల నూతన లైబ్రరీ భవనాన్ని ప్రారంభించిన : ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గం మాచవరం ఎస్ఎస్ఆర్ కళాశాలలో సుమారు రూ. 2.32కోట్లతో నిర్మించిన నూతన లైబ్రరీ భవనాన్ని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. NIRF పైలట్ ప్రాజెక్టు కింద నిర్మించిన నూతన లైబ్రరీ భవనం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో ఇది కీలకంగా నిలుస్తుందని, భవన నిర్మాణంలో ఫ్లోరింగ్, టైల్స్, ఫినిషింగ్, పెయింటింగ్, ఫ్యాన్లు తదితర పనుల్లో నాణ్యతకు ఎక్కడా రాజీ పడలేదని, అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మాణాన్ని పూర్తి చేసిన కాంట్రాక్టర్‌ను అభినందించారు. నిధుల విడుదల, బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం వంటి ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతో నాణ్యత విషయంలో రాజీపడకుండా నిర్మాణాన్ని పూర్తి చేయడం అభినందనీయమన్నారు. కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేట్ యూనివర్సిటీలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయ నియామకాలు చూసి ఓర్వలేకే వైసీపీ విష ప్రచారం

**●16 వేల మంది ఉపాధ్యాయుల నియామకంతో నిరుద్యోగుల కల సాకారం**

**●ఐదేళ్ల పాలనలో మెగా డీఎస్సీ ఎందుకు వేయలేకపోయారో వైసీపీ సమాధానం చెప్పాలి**

**●ధ్రువపత్రాల క్షుణ్ణ పరిశీలన తర్వాతే అర్హులకు ఉద్యోగాలు : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో పారదర్శకంగా జరుగుతున్న ఉపాధ్యాయ నియామకాలను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్యాలు, విష ప్రచారాలకు తెరలేపారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసత్యాలు, దుష్ప్రచారాలకు వైసీపీ నేతలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారారని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ ఎందుకు నిర్వహించలేకపోయారో ముందుగా సమాధానం చెప్పాలని నిలదీశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో నిరుద్యోగుల కలలను సాకారం చేస్తూ 16 వేల మంది ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను వేగవంతం చేశామని జీవీ తెలిపారు. మెరిట్‌ను నమ్ముకున్న ప్రతి అభ్యర్థికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. గత వైకాపా పాలనలో యువతకు హామీలు, మోసాలు తప్ప ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఇప్పుడు వేలాది మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు వస్తుంటే చూసి ఓర్వలేక నియామక ప్రక్రియపైనే బురదజల్లడం దుర్మార్గమన్నారు.

**స్పోర్ట్స్ కోటాపై తప్పుడు ఆరోపణలు సిగ్గుచేటు.. క్రీడాకారుల ప్రతిభకు కూటమి పెద్దపీట**

స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను జీవీ తీవ్రంగా ఖండించారు. రూ. 15 లక్షల నుంచి రూ.30 లక్షలు తీసుకుని నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు ఇచ్చారంటూ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభకు పెద్దపీట వేస్తోందని, అధికారిక రికార్డుల్లో ఉన్న ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత నిర్ధారించిన తర్వాతే నియామకాలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే బయటపెట్టాలని, అసత్య ప్రచారాలతో యువతను గందరగోళానికి గురిచేయొద్దని హితవు పలికారు.

**ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన వైకాపాకు విద్యావ్యవస్థపై మాట్లాడే అర్హత లేదు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదని జీవీ గుర్తుచేశారు. ఉపాధ్యాయులకు కనీస గౌరవం ఇవ్వని వారు ఇప్పుడు విద్యావ్యవస్థ, ఉపాధ్యాయ నియామకాల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కూటమి ప్రభుత్వంలో నిర్వహించే డీఎస్సీ నియామకాలు పారదర్శకత, ప్రతిభ, అర్హత ప్రాతిపదికగానే జరుగుతాయని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు.

# వైసీపీ చేసిన అవాస్తవాలపై 'నిజం గెలిచింది' : ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అనురాధ




విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై స్కిల్ సెంటర్ల కుంభకోణం పేరుతో అవాస్తవమైన అంశాలపై కేసు నమోదు చేసి 53 రోజులు అన్యాయంగా ఆయన్ను జైలులో పెట్టారని, చివరకు నిజం గెలిచిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం వద్దనున్న జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గద్దె దంపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి విజన్‌తో పనిచేస్తున్న నారా చంద్రబాబునాయుడిని జైలు పెట్టాలనే ఆలోచనతో మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అప్పటి వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయించిందని తెలిపారు. చివరకు నిజం గెలిచిందని పేర్కొన్నారు. నారా చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసిన ఆ రోజును టీడీపీ 'బ్లాక్ డే'గా పాటిస్తోందన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న తూర్పు నియోజకవర్గంలోని లయోలా, ప్రభుత్వ పాలిటెక్నిక్, సిద్ధార్థ కళాశాలలో నిర్మించిన స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లను తాను స్వయంగా పరిశీలించానని, అక్కడ ఉన్న సెంటర్లల్లో ట్రైనింగ్ పొందిన వారి జాబితాను సెంటర్ల నిర్వాహకులు తనకు అందచేశారన్నారు. ఆ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లల్లో శిక్షణ పొందిన వారు స్వచ్ఛందంగా బయటకు వచ్చి తాము లక్షల రూపాయల్లో జీతాలు తీసుకున్నామంటే, అందుకు కారణం ఆ స్కిల్ సెంటర్లేనని చెప్పారని వివరించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 16 నెలల పాటు జైలులో ఉన్నాడని, 46 వేల కోట్ల రూపాయాలను సీజ్ చేశారని, ఈడీ కేసులు కూడా జగన్‌పై నమోదు అయ్యాయని గుర్తుచేశారు.

**టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ...** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసిన రోజును తెలుగుదేశం పార్టీ చీకటి రోజుగా పాటిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ అన్యాయంగా, కక్షపూరితంగా లేనిపోని ఆరోపణలు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసి, 53రోజులపాటు జైలులో ఉంచారన్నారు. 73 సంవత్సరాల వయస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలులో ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. అయినా చివరకు 'నిజం గెలిచింద'న్నారు. చీకటి రోజున వెలుగులు నింపేందుకు 53 కొవ్వొత్తులను వెలిగించామన్నారు.

# రాష్ట్ర చరిత్రలో సెప్టెంబర్ 9 చీకటి రోజు

**● 2023 సెప్టెంబర్ 9 దేశ రాజకీయాల్లో ఒక దుర్దినం**



పెదకూరపాడు (చైతన్యరథం): 2023 సెప్టెంబర్ 9 రాష్ట్ర చరిత్రలోనే ఒక చీకటి రోజు, దేశ రాజకీయాల్లో ఒక దుర్దినమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... నాలుగున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబునాయుడు నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవ చేశారని తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడిని నాటి వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని విమర్శించారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా చంద్రబాబునాయుడిని 53 రోజుల పాటు రాజమండ్రి జైలులో నిర్బంధించారని అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఏకతాటిపైకి వచ్చి ప్రజాస్వామ్యానికి అండగా నిలిచారని తెలిపారు. నిజం ఎప్పటికీ ఓడిపోదు.. నిజాయితీ ఎవరికీ తలవంచదు అన్న విషయం చంద్రబాబునాయుడు రాజకీయ ప్రస్థానంలో స్పష్టమైందన్నారు. ప్రజాబలం ఉన్న చంద్రబాబునాయుడిని అణగదొక్కాలని చేసిన ప్రయత్నాలకు 2024 ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో సమాధానం చెప్పారని పేర్కొన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడిన జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. అయినప్పటికీ వైసీపీ నేతల వైఖరిలో మార్పు రాలేదని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 16 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ నిర్వహిస్తుంటే కోర్టుల్లో కేసులు వేసి నిరుద్యోగ యువతకు నష్టం కలిగించే ప్రయత్నం చేశారని అన్నారు. అమరావతి, పోలవరం, వెలిగొండ, పట్టిసీమ వంటి కీలక ప్రాజెక్టులను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలకు చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వైసీపీ ఫేక్ ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు.

# గుడివాడలో మున్సిపల్ ఎన్నికలు 100% జరుగుతాయి

**● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో తొలిగిన అడ్డంకులు**



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ మున్సిపల్ ఎన్నికలు, పట్టణ అభివృద్ధి, నిలిచిపోయిన నిధులపై పట్టణ టీడీపీ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, సీనియర్ నాయకులు లింగం ప్రసాద్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, పార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, గద్దం ప్రకాష్ దాస్, తదితర నేతలు మాట్లాడారు. గుడివాడలో మున్సిపల్ ఎన్నికలు వంద శాతం జరుగుతాయని, ఎన్నికలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఎన్నికలకు ఉన్న అడ్డంకులను తొలగించి ఎన్నికలు జరిగేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఎవరి రాజకీయాలు వారు చూసుకుందామని, కానీ ఎన్నికలు జరిగే వరకు గుడివాడ అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభివృద్ధి విషయంలో రాజకీయ విభేదాలను పక్కన పెట్టాలని కోరారు.ఎన్నికలు లేకపోవడంతో గుడివాడకు రావాల్సిన అభివృద్ధి నిధులు నిలిచిపోతున్నాయని నాయకులు తెలిపారు. ఈ పరిస్థితి ఇకపై కొనసాగకూడదని, గుడివాడకు రావాల్సిన నిధులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి అభివృద్ధి పనులు వేగవంతం కావాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఉన్న కోర్టు కేసులు, ఇతర అడ్డంకుల పరిష్కారంపై దృష్టి సారించడంతో పాటు, ఎన్నికలు లేకపోవడం వల్ల గుడివాడకు జరుగుతున్న నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే రాము తీసుకువెళ్లారని చెప్పారు. విలీన గ్రామాలను కలుపుకుని 48 వార్డులతో మున్సిపల్ వ్యవస్థ ముందుకు వెళితే గుడివాడ మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు మెరుగైన పాలన, మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని నాయకులు అన్నారు. గుడివాడ ప్రజలకు ఒకటే విజ్ఞప్తి.. మున్సిపల్ ఎన్నికలు 100 శాతం జరుగుతాయనీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాం అని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. మార్పు లేని గుడివాడను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతూ ఎన్నికల్లో పోటీ చేసిన వెనిగండ్ల రామును ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు. అన్న ఎన్టీఆర్ పురిటిగడ్డ గుడివాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఎమ్మెల్యే రాము నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని అన్నారు. టీడీపీకి మేనిఫెస్టో పవిత్ర గ్రంథంతో సమానమని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తమ పార్టీ విధానమని పేర్కొన్నారు. కూటమి నాయకుల స్ఫూర్తితో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ అభివృద్ధికి పనిచేస్తున్నారని అన్నారు.

# వైసీపీలో తన వెంట ఎవరూ లేని ఏకాకి అనిల్

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎద్దేవా



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఇంట్లో అనిల్ సంగతి తెలుస్తా అని వేమిరెడ్డి అన్నారని ప్రెస్ మీట్ లో చెప్పారని దీనిలో ఎంతమాత్రం వాస్తవం లేదని ఖంచించారు. మా ఇంట్లో జరిగిన సమావేశంలో అనిల్ కుమార్ యాదవ్ ప్రస్తావన రాలేదన్నారు. చీమకు కూడా అపకారం చెయ్యని వ్యక్తులు జేకే రెడ్డి, మాగుంట సుబ్బరామిరెడ్డి, తరువాత వీపీఆర్ అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. వేమిరెడ్డి అంటే ఎందుకు అనిల్ కి అంత కోపం, కక్ష... ఇది పద్ధతి కాదు. రాజకీయ విమర్శలు పర్వాలేదు కానీ, వ్యక్తిగత దూషణలు తప్పు అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హితవు పలికారు.వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ ఇంచార్జ్ విజయ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు టీడీపీ నేతల గురించి మాట్లాడుతూ ఉంటారని తెలిపారు. వాళ్ళు కూడా వేమిరెడ్డి గురించి ఎక్కడా మాట్లాడటం లేదు... అనిల్ మాట్లాడే మాటలు నిరాధారమైనవి అని వాళ్ళకి తెలుసని అన్నారు. సాధారణంగా విమర్శలు, ప్రతి విమర్శలకు తాను దూరం, కానీ రేపటి నుంచి కొత్త నిర్ణయం తీసుకున్నా. టీడీపీ కార్యకర్త నుంచి ముఖ్యమంత్రి వరకు ఎవరి గురించి వైసిపి శృతి మించిన వ్యాఖ్యలు చేసినా నేను స్పందిస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. వైసీపీలో వీపీఆర్ ఉన్నప్పుటి నుంచే అనిల్‌కి వేమిరెడ్డికి మధ్య విబేధాలు ఉన్నాయన్నారు. వీపీఆర్ అజాత శత్రువు... అలాంటి వ్యక్తి గురించి మాట్లాడేందుకు అనిల్ కి నోరెలా వస్తుందని నిలదీశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అంటే నీకు ఎందుకంత ద్వేషం అని ప్రశ్నించారు. జిల్లాలో మా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల మధ్య ఫెవికాల్ బంధం ఉందన్నారు. మా మాట చంద్రబాబు మాట, మా బాట లోకేష్ బాట అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. తమ మధ్య విబేధాలు సృష్టించాలని అనిల్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. జిల్లాలో ఏ వైసీపీ నేత నీ వెంట ఉన్నారు చెప్పు అనిల్ అని నిలదీశారు. తమ లక్ష్యం ఒక్కటే. ఎన్నికల్లో ఎలా గెలవాలని, మీ లక్ష్యం ఏమిటి ఎన్నికలు ఎలా ఆపాలని. వందకి వంద శాతం త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ గెలవబోతోంది. అని స్పష్టం చేశారు. 72 కి 72 కొడతాము కూటమి మేయర్ అభ్యర్థి లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తారు. కూటమి మేయర్ అభ్యర్థి లక్ష ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# చరిత్రలో చీకటిరోజు... జగన్‌కు మూడిన రోజు!



బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధనరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



నందికొట్కూరులో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో ప్రదర్శన

# సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు



నెల్లూరు (చైతన్యరథం):టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాజకీయ కక్షతో తప్పుడు కేసులో అక్రమంగా అరెస్ట్ చేసి నేటికి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నెల్లూరు నగరంలోని గుప్తా పార్క్ సెంటర్‌లో "చీకటి రోజు" కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు, 47, 48 క్లస్టర్ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారావు, 47 డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా నిజాయితీ, విలువలు, ప్రజాసేవకు కట్టుబడి రాజకీయాల్లో కొనసాగుతున్న చంద్రబాబు నాయుడును, రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయమని అన్నారు. 53 రోజుల నిర్బంధ సమయంలో రాష్ట్రంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు చంద్రబాబు నాయుడుకు, అండగా నిలిచారని తెలిపారు."చంద్రబాబును, ఇబ్బందులకు గురిచేయాలని ఎన్ని కుట్రలు చేసినా చివరకు సత్యమే గెలిచిందన్నారు. ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల అండ, న్యాయవ్యవస్థపై విశ్వాసంతో ఆయన మరింత బలంగా ప్రజల ముందుకు వచ్చారన్నారు. ఆ చీకటి రోజులను టీడీపీ శ్రేణులు ఎప్పటికీ మరచిపోవని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం టీడీపీ ఎల్లప్పుడూ పోరాడుతుంది" అని ధర్మవరం సుబ్బారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ టీం , మహిళాశక్తి వింగ్ , స్థానిక మహిళలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలిపారు. "నిజం గెలిచింది.. న్యాయం నిలిచింది.. ప్రజా సంకల్పం విజయం సాధించింది" అంటూ నినాదాలు చేశారు.

# నిజం గెలిచింది... న్యాయం గెలిచింది!

## రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు




రాయచోటి (చైతన్యరథం): చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు మూడేళ్లు దాటిన సందర్భంగా రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి, రోడ్డు మార్గంలో కోర్టుకు తరలించి, 53 రోజుల పాటు జైల్లో నిర్బంధించిన ఘటనను గుర్తు చేసుకుంటూ... టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 53 దీపాలు వెలిగించి ప్రజాస్వామ్య పరిరక్షణకు, న్యాయానికి, సత్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని 53 దీపాలను వెలిగించారు. అక్రమాలు ఎన్నాళ్లు దాగవు... సత్యం ఎన్నటికీ ఓడిపోదు. చంద్రబాబుపై ఎన్ని కుట్రలు, ఎన్ని ఆరోపణలు చేసినా చివరకు న్యాయమే గెలిచింది. నిజమే గెలిచింది. కోర్టులు, దర్యాప్తు సంస్థల నిర్ణయాలు చంద్రబాబు విషయంలో వాస్తవాలు వెలుగులోకి రావడానికి దోహదపడ్డాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ప్రజాస్వామ్య చరిత్రలో ఒక బ్లాక్ డేగా గుర్తు చేసుకుంటూ, ఆ చీకటి రోజులను తలుచుకుంటూ 53 దీపాలతో వెలుగులు నింపారు. చంద్రబాబు ఏ తప్పూ చేయలేదు... అందుకే చివరికి నిజం గెలిచింది. ప్రజల కోసం పోరాడే నాయకుడిని ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఆయనపై ప్రజల నమ్మకం చెక్కుచెదరలేదన్నారు.

# నిజం గెలిచింది... చంద్రబాబు సీఎం అయ్యారు!

కనిగిరి (చైతన్యరథం): అమరావతి గ్రౌండ్స్‌లో 2023 సెప్టెంబర్ 9న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసిన ఘటనకు, 53 రోజుల అనంతరం 2023 అక్టోబర్ 31న రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి ఆయన విడుదలైన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా "నిజం గెలిచింది" స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 53 కొవ్వొత్తులు వెలిగించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల తమ సంఘీభావాన్ని చాటుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# ఆ చీకటి రోజును తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు

## నిజం గెలిచింది కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): 2023 సెప్టెంబర్ 09వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లైన సందర్భంగా స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించారు. ఆ రోజు జరిగిన సంఘటనలను ఆమె గుర్తు చేసుకున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు ఎలాగో ఇక గెలవలేమన్న ఉద్దేశ్యంతో అప్పటి సైకో సీఎం జగన్ రెడ్డి చంద్రబాబును అత్యంత దుర్మార్గంగా అరెస్ట్ చేయించారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన 73 ఏళ్ల సీనియర్ నాయకుడిని ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారన్నారు. దీనిపై ప్రతి తెలుగు వాడి గుండె గాయపడిందన్నారు. పెద్దాయన అరెస్ట్ తో కొందరు గుండె ఆగి చనిపోయారన్నారు. అనంతపురం జిల్లాలో మరీ ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి ప్రజలు కదిలి వచ్చి నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. 53రోజుల పాటు అలుపెరగకుండా దీక్షలు, నిరసనలు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు మహిళలని కూడా చూడకుండా తీవ్రంగా అమానించారని గుర్తు చేశారు. మహిళలపై కూడా కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. చివరకు నిజం గెలిచిందని.. ఆయన తప్పు చేయలేదని అప్పట్లో కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత కేసు కూడా కొట్టివేశారన్నారు. ఒక అబద్ధాన్ని నిజం చేయాలన్న ఉద్దేశ్యంతో




చంద్రబాబును అరెస్ట్ చేయించారని ఆ ఫలితాన్ని జగన్ అనుభవించాడని.. ఆయన్ని 11స్థానాలకు ప్రజలు పరిమితం చేశారన్నారు. భవిష్యత్ లో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితిలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ రాష్ట్ర ప్రజలు మొత్తం అండగా ఉన్నారని.. ఆయన చేసిన సేవకు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# పైశాచిక పాలనకు పరాకాష్ట జగన్

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం): మూడేళ్ల నాడు నంద్యాలలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును జగన్ పైశాచిక పాలనకు పరాకాష్టగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభివర్ణించారు. డి.హీరేహాల్ మండలం నాగలాపురం గ్రామంలో బుధవారం "నిజం గెలిచింది" పేరుతో చంద్రబాబునాయుడు అరెస్టుకు మూడేళ్లు నిండిన సందర్భంగా ఆయన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది పార్టీ కార్యకర్తలు, మహిళలతో కాగడాల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదు దశాబ్దాల నిష్కలంక రాజకీయ జీవితం చంద్రబాబు సొంతమని కొనియాడారు. ఏ తప్పు చేయకపోయినా... ఎలాంటి ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకపోయినా అన్యాయంగా ఆరోజు జగన్ ఆదేశాలతో చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఆ రోజంతా తాను స్వయంగా అక్కడే ఉన్నానని, చంద్రబాబు అరెస్టుకు కారణాన్ని అప్పటి ఐజీ రఘురాంరెడ్డిని పదేపదే ప్రశ్నించినా సమాధానం చెప్పలేకపోయారన్నారు. అరెస్టుకు కారణాలు కోర్టులో చెబుతామని, వాట్సాప్‌లో పంపుతామని ఓసారి దొంకతిరుగుడు సమాధానం చెప్పారని గుర్తు చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినా తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబును 53 రోజులు రాజమండ్రి జైల్లో నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలకు మాయని మచ్చగా నిలుస్తుందన్నారు. సమకాలీన రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకుడికి లభించనంత ప్రాధాన్యత అరెస్టు సమయంలో చంద్రబాబుకు దక్కిందన్నారు. 60కి పైగా దేశాల్లో ఉద్యోగులు, మేధావులు, యువత, అన్ని వర్గాల ప్రజలు ఎవరికి తోచిన విధంగా వారు సంఘీభావం ప్రకటించడం ఒక అరుదైన రికార్డుగా పేర్కొన్నారు. ఇన్ని దేశాల్లో ప్రజలకున్న అభిమానం, ఆయన నిజాయితీ పట్ల వారికి ఉన్న నమ్మకం ఆ సమయంలో ప్రస్ఫుటమయ్యాయన్నారు. అకారణంగా తనను అరెస్టు చేసినా ఏమాత్రం చలించని చంద్రబాబు చట్టాన్ని గౌరవిస్తూ ఆనాటి పోలీసులకు సహకరించారన్నారు. తరువాత కాలంలో న్యాయస్థానంలో జగన్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు వీగిపోయి నిజం గెలిచిందని ఎమ్మెల్యే కాలవ పేర్కొన్నారు.

# ఆ చీకటి రోజుకు మూడేళ్లు!

**అంతిమంగా నిజం గెలిచింది, నీతి నిలిచింది**
**చంద్రబాబు అక్రమ అరెస్ట్.. సైకో జగన్ పతనానికి పునాది**
**గత ఎన్నికల్లో అఖండ విజయమే నిదర్శనం**
**టీడీపీ సీనియర్ నేత లుక్కా సాయిరాం గౌడ్**




విజయవాడ (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి సెప్టెంబర్ 9వ తేదీ మరిచిపోలేని చీకటిరోజుగా టీడీపీ మాజీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, పౌరసరఫరాల సంస్థ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అభివర్ణించారు. ఐదు దశాబ్దాల పాటు మచ్చలేని ప్రజా జీవితాన్ని గడిపిన నేత, స్వర్ణాంధ్ర సృష్టికర్త, అపర భగీరథుడు, దేశం మెచ్చిన ఆదర్శనాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మూడేళ్ల క్రితం సరిగ్గా సెప్టెంబర్ 9వ తేదీ, తెల్లవారుజామున నంద్యాలలో అప్పటి సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆదేశాలతో అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. గొడ్డలిపార్టీ పతనానికి నాడే పునాది పడిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశదేశాల్లోని తెలుగువారందరూ తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారన్నారు. అనంతరం ఉవ్వెత్తున ఎగసిన ప్రజాగ్రహ జ్వాలలకు తరువాత జరిగిన ఎన్నికల్లో సైకో నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం భూస్థాపితం అయిందన్నారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసిన అనుభవం కలిగిన నాయకుడు, ఐదు దశాబ్దాలు ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి దేశ రాజకీయాల్లోనే చరిత్ర సృష్టించిన నాయకుడి గళాన్ని అణచివేయాలనే కుట్రతో అక్రమంగా అరెస్ట్ చేయించి జగన్ రెడ్డి తన గొయ్యి తానే తవ్వుకున్నాడన్నారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాత్రం ఆ సమయంలో దేశం వెలుపల ఉండి ఈ కుట్రను నడిపించారని విమర్శించారు. చంద్రబాబు జైలుపాలయిన విషయం తెలిసి తెలుగువారం గుండెలు బద్దలయ్యాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు, ఐటీ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి, చంద్రబాబు నాయుడు ఈ అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని నినదించారు. పల్లె, పట్నం తేడా లేకుండా రోడ్లన్నీ జనాందోళనలతో నిండిపోయాయని, మహిళలు, యువకులు, వృద్ధులు అని తేడా లేకుండా వేలాది మంది రహదారులపైకి కదలివచ్చారన్నారు.

ఆ తర్వాత జరిగింది ఒక చరిత్ర. అక్రమ అరెస్టుతో ఒక నాయకుడిని, ఆయన ఆశయాలను బంధించలేరని కాలం నిరూపించిందన్నారు. రాజమండ్రి జైలు గోడల మధ్య ఆయన ఉన్న ప్రతి రోజు, బయట ప్రజల్లో ఆగ్రహ జ్వాల రగిలింది. జైల్లో ఎన్ని వేధింపులకు గురిచేసినా, ధైర్యం సడలని ఆ మహానాయకుడి పట్టుదలే ప్రజలకు కొండంత అండగా నిలిచింది. న్యాయస్థానాల్లో వాదనలు, వీధుల్లో ప్రజాపోరాటాలు ఒకటై అన్యాయంపై సమరం చేశాయి. ఆంధ్రాలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు నిరసన జ్వాలలు పాకాయి. అది చూసిన ప్రపంచం ఆ నాయకుడి గొప్పతనాన్ని మరోసారి గుర్తుచేసుకుందన్నారు. జగన్ రాక్షస పాలనతో భయకంపితులై ఉన్న ప్రజల్లో తిరుగుబాటు తీసుకువచ్చి యావత్తు ప్రజానీకం చంద్రబాబుకి అండగా నిలిచారు. అరాచకాన్ని ప్రశ్నించేందుకు కుల, మత, ప్రాంత, వర్గ భేదం లేకుండా తెలుగు జాతి మొత్తం గళమెత్తింది. అంతిమంగా నిజమే గెలిచింది. రాజ్యాంగబద్ధమైన న్యాయస్థానాలు ఆ కేసుల వెనుక ఉన్న అసలు రంగును గుర్తించి ఆయనకు విముక్తి ప్రసాదించాయి. ఐదు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితంలో అన్ని రోజులు ప్రజలకు దూరంగా ఉన్న సందర్భం ఎన్నడూ లేదు. జైలు నుండి విడుదలైన ఆయనను చూసేందుకు రాజమండ్రి నుండి అమరావతి వరకు జనం బారులు తీరారు. మధ్యాహ్నం మొదలైన ఆయన ప్రయాణం మరుసటి రోజు వరకు సాగిందంటే ప్రజలు ఏ స్థాయిలో రోడ్లపైకి వచ్చారో అర్థం చేసుకోవచ్చు. అక్రమ అరెస్టుతో ఒక నాయకుడిని జైల్లో పెట్టిన కుట్రదారులకు ప్రజలే తమ తీర్పుతో కోలుకోలేని దెబ్బ కొట్టారు. కుట్రలు, కుతంత్రాలు తాత్కాలికంగా భయాన్ని కలిగించవచ్చేమో కానీ, నిజాయితీ, ప్రజాదరణ ముందు అన్యాయం ఎప్పుడూ తలవంచక తప్పదని ఈ ఘట్టం నిరూపించింది. అంతిమంగా నిజం గెలిచిందని సాయిరాం గౌడ్ అన్నారు. ప్రజలే ఫస్ట్ అని భావించే సీఎం చంద్రబాబు నాటి అరెస్టును మరిచిపోయి ఉండొచ్చు.....కానీ తెలుగు జాతి మాత్రం మరిచిపోదు. ఆ అక్రమ అరెస్టును గుర్తుచేసుకుని మరింత కసిగా, పట్టుదలగా ఆయన కోసం మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చంద్రబాబు చేస్తున్న పోరాటానికి, ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని లుక్కా కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, కార్యకర్తలపై ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపు ఇచ్చారు.

# రాష్ట్రానికి చీకటి రోజు.. జగన్‌కు మూడిన రోజు




అనంతపురం (చైతన్యరథం): నిజాయితీకి సంకెళ్లు వేసి సైకో జగన్ రెడ్డి రాక్షసానందం పొందారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నిజం గెలిచింది పేరుతో నగరంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారితో పాటు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిజం గెలిచిందంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. టవర్ క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. సామాన్య ప్రజలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులకు తమ సంఘీభావాన్ని తెలిపారు.

ప్రవాసాంధ్ర
చైతన్యరథం




అంగరంగ వైభవంగా

# గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## మంత్రి లోకేష్ సమక్షంలో ప్రమాణం చేయించిన కొండపల్లి

**మంగళగిరి (చైతన్యరథం):** మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. 45 మందితో నూతనంగా ఏర్పాటైన కార్యవర్గంతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రమాణం చేయించారు. అనివార్య కారణాలతో రాలేకపోయిన కొందరు సభ్యులు జూమ్ కాల్ ద్వారా ప్రమాణం చేశారు. కార్యక్రమానికి టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు.

### నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ఎన్‌ఆర్‌ఐలు భాగస్వాములు కావాలి
### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు, ఆత్మగౌరవం కల్పించాలనే సంకల్పంతో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. తెలుగుజాతి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన నాయకుడు చంద్రబాబు అన్నారు. ఐటీ, ఇంజినీరింగ్ రంగాల్లో చంద్రబాబు తీసుకొచ్చిన సంస్కరణలు, విధానాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది తెలుగువారికి బంగారు భవిష్యత్తు లభించిందన్నారు. ప్రస్తుతం నష్టపోయిన నవ్యాంధ్రప్రదేశ్‌ను తిరిగి అభివృద్ధి బాటలో నిలిపేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. విదేశాల్లో స్థిరపడిన ఎన్‌ఆర్‌ఐలు రాష్ట్రంతో, తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలతో తమ అనుబంధం కొనసాగించాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టడంతో పాటు తమ విజ్ఞానం, నైపుణ్యాలను రాష్ట్ర అభివృద్ధికి వినియోగించాలని కోరారు. ప్రతిభావంతులు, చదువుకున్న వారిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రజాసేవలో భాగస్వాములను చేయడంలో నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. గ్రామస్థాయిలోని సామాన్య ప్రజల నుంచి విదేశాల్లోని పారిశ్రామికవేత్తల వరకు అందరితో సమానంగా అనుసంధానమయ్యే నాయకత్వం లోకేష్‌దని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ఎన్‌ఆర్‌ఐలు అందించిన సహకారం మరువలేనిదని, తనకు వ్యక్తిగతంగా పరిచయం లేకపోయినా తన నియోజకవర్గానికి వచ్చి తన గెలుపు కోసం పనిచేసిన ప్రవాసాంధ్రులు ఉన్నారని గుర్తు చేశారు. తెలుగు జాతి కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎన్‌ఆర్‌ఐలు చేస్తున్నది విప్లవాత్మకమైన కృషి.

### నిస్వార్థ సేవ, ప్రజా సేవకు ఎన్‌ఆర్‌ఐ టీడీపీ ప్రతీక: కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్

దూరం పెరిగినా దేశభక్తిని, దేశం దాటినా తెలుగుదేశం జెండాను వదలని వారు ఎన్‌ఆర్‌ఐ టీడీపీ నాయకులని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.



ఎన్నో ఏళ్లుగా నిశ్శబ్దంగా పార్టీ కోసం పనిచేసిన డాక్టర్ పిల్ గురు రాజా గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమన్నారు. చంద్రబాబు దూరదృష్టి, విప్లవాత్మక నిర్ణయాల ఫలితంగానే నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ఐటీ, టెక్నాలజీ రంగాలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యతతో అనేక మంది తెలుగు వారు ప్రపంచంలోని దిగ్గజ సంస్థల్లో సీఈవోలు, డైరెక్టర్లు, ఉన్నత స్థాయి నిపుణులుగా ఎదిగారని తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కార్యకర్తలు చూపించిన అంకితభావం స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్రంలో తెలుగువారు నిద్రిస్తున్న సమయంలో విదేశాల్లో మేల్కొని పార్టీ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడారని కొనియాడారు. ఒక్క ఓటు కోసం సుదూర ప్రాంతాల నుంచి స్వదేశానికి వచ్చి పార్టీ విజయానికి కృషి చేశారని తెలిపారు. ఎన్‌ఆర్‌ఐలకు టీడీపీ ఎప్పుడూ అవకాశాలు కల్పిస్తుందని... ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, వివిధ ప్రభుత్వ సంస్థలు, దేవాలయాల బోర్డుల్లో బాధ్యతలు అప్పగిస్తున్నామని చెప్పారు. ఈ పదవులు అనుభవించడానికి కాదు.. ప్రజలకు సేవ చేయడానికి లోకేష్ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. విదేశాల్లో సంపాదించిన విజ్ఞానం, పెట్టుబడులు, టెక్నాలజీని రాష్ట్రానికి తీసుకురావాలని ఎన్‌ఆర్‌ఐలకు పిలుపునిచ్చారు. స్వరాష్ట్రంలో వ్యాపారాలు, పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

### 2029 లక్ష్యంగా పార్టీ బలోపేతానికి కృషి
### కోమటి జయరాం



ఎన్‌ఆర్‌ఐ టీడీపీ గత 30ఏళ్లుగా పార్టీకి అండగా నిలుస్తోందని ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్‌ఆర్‌ఐ టీడీపీ శ్రేణులను నారా లోకేష్ విజన్‌తో ఒకే యూనిట్‌గా తీర్చిదిద్దే కొత్త అధ్యాయానికి ఈ



కార్యక్రమం నాంది అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అందరూ సమన్వ యంతో పనిచేసి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని, భావితరాలకు ఉపయోగ పడేలా పార్టీని తీర్చిదిద్దాలని అన్నారు. 2029 లక్ష్యంగా ప్రతి ఎన్‌ఆర్‌ఐ పార్టీ పటిష్టత కోసం కష్టపడి పని చేస్తారని, నారా లోకేష్ నాయకత్వానికి సంపూర్ణంగా అండగా నిలుస్తామని తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, బొజ్జల సుధీర్‌రెడ్డి, గౌతు శిరీష, గల్లా మాధవి, ఏపీఎన్‌ఆర్‌టీఎస్ చైర్మన్ డాక్టర్ వేమూరి రవికుమార్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్, ఏపీ నాట్య మండలి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ప్రవాసాంధ్రులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సేవా భావం ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ వేదిక

గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ నూతన అధ్యక్షుడు డాక్టర్ పిల్ గురు రాజా మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ, పార్టీ మనుగడ కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్‌ఆర్‌ఐలు చేసిన పోరాటం అమోఘమన్నారు. నిరసనలకే పరిమితం కాకుండా పార్టీ శ్రేణులకు అండగా నిలవడం, సోషల్ మీడియా ద్వారా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎన్‌ఆర్‌ఐలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడటం గర్వకారణమని, ఇప్పుడు తమ ముందున్న ప్రధాన లక్ష్యం నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో భాగస్వాములు



కావడమే అన్నారు. ఎన్టీఆర్ చైతన్యరథం యాత్రతో యువకుడిగా తన తెలుగుదేశం ప్రయాణం ప్రారంభమైందని, డాక్టర్‌గా వృత్తిరీత్యా అమెరికా వెళ్లినా తన పార్టీ, సిద్ధాంతం మారలేదని తెలిపారు. "దేశం మారింది కానీ నా పార్టీ మారలేదు.. స్థలం మారింది కానీ నా సిద్ధాంతం మారలేదు. జీవితం అమెరికాలో ఉన్నా నా మనసు మాత్రం తెలుగుదేశంతోనే ఉంది" అని డాక్టర్ పిల్ గురు రాజా అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్‌ఆర్‌ఐ టీడీపీ శ్రేణులను ఒకే తాటిపైకి తీసుకురావాలన్న లోకేష్ ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన బాధ్యత అన్నారు. ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కేవలం రాజకీయ విభాగం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులకు-ఆంధ్ర ప్రదేశ్‌కు మధ్య వారధి అన్నారు. 165 దేశాల్లో ఉన్న తెలుగువారిని అనుసంధానం చేస్తూ Global Telugu Talent-Andhra Pradesh Development అనే లక్ష్యంతో పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తామని తెలిపారు. విదేశాల్లో ఉన్నా తమ మూలాలను మరవకుండా, సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి ఎన్‌ఆర్‌ఐపైనా ఉందన్నారు. "Viability లేకపోతే Sustainability రాదు. Sustainability వచ్చిన తర్వాత Charity పెరగాలి" అనే స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని తెలిపారు. తనకు గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ టీడీపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకి, యువ నేత నారా లోకేష్‌కి గురు రాజా కృతజ్ఞతలు తెలిపారు.

## మెల్‌బోర్న్‌లో ఎన్‌ఆర్‌ఐల కొవ్వొత్తుల ప్రదర్శన

**మెల్‌బోర్న్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగరంలో ఎన్‌ఆర్‌ఐలు నిరసన తెలిపారు. 2023 సెప్టెంబరు 9న చంద్రబాబును చట్టవిరుద్ధంగా నిర్బంధించిన చీకటి రోజును గుర్తుచేసుకుంటూ ఏపీఎన్‌ఆర్‌టీ సమన్వయకర్తల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. యువ నేత నారా లోకేష్ పిలుపు మేరకు 'నిజం గెలిచింది' అనే నినాదంతో '53' సంఖ్య రూపంలో కొవ్వొత్తులను అమర్చి వెలిగించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రవాసాంధ్రులు తమ సంఘీభావం తెలిపారు. నాటి ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టి అరెస్టు చేశారని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజల కోసం నిబద్ధతతో, నిజాయితీగా పనిచేసే నాయకుడిని అప్రజాస్వామికంగా అణచివేయాలని చూసినా, అంతిమంగా న్యాయమే గెలిచిందని స్పష్టం చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా నిప్పులాంటి రాజకీయం చేసిన చంద్రబాబు ప్రజాక్షేత్రంలో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ప్రజల విజయమని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీఎన్‌ఆర్‌టీ సమన్వయకర్తలు లగడపాటి సుబ్బారావు, కిషోర్ బలుసు, రామ్ ముప్పనేని, అరవింద్, నరేంద్రబాబు కుక్కపల్లి, శ్రీచరణ్, భరత్ రావులపల్లి, దర్నేష్ యడ్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

'నిజం గెలిచింది' అంటూ చంద్రబాబుకు సంఘీభావం



# ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్‌పై భారత్ ఫోకస్

## త్వరలో జరగనున్న మోదీ, పుతిన్ భేటీలో కీలక చర్చలు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ జరగనుంది. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశంలో రక్షణ, వాణిజ్యం, ఇంధనం, అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రక్షణ రంగంలో ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్ కోనుగోళ్లపై భారత్ కీలక చర్చలు జరపనున్నట్టు సమాచారం. భారత్, రష్యా రక్షణ సహకారంలో ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ కీలకమైనది. భారత్ గతంలో రష్యాతో ఐదు ఎస్-400 వ్యవస్థల కోసం ఒప్పందం చేసుకుంది. వాటిల్లో మూడింటిని ఇప్పటికే రష్యా నుంచి డెలివరీ తీసుకుంది. మిగిలిన రెండింటినీ ఈ ఏడాది చివర్లో అందుకోవాల్సి ఉంది. వాటి గురించి, భవిష్యత్ రక్షణ అవసరాల గురించి కూడా మోదీ-పుతిన్ చర్చించే అవకాశం ఉంది. మోదీ, పుతిన్ భేటీలో అత్యంత ఆసక్తికరమైన అంశం రష్యా ఎస్‌యు-57 ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్. భారత్‌కు ఎస్‌యు-57 విమానాలను విక్రయించే అంశం చర్చల అజెండాలో ఉందని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అయితే భారత్ కేవలం విమానాలను కొనుగోలు చేయడంపైనే కాకుండా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌పై కూడా ఆసక్తి చూపుతోంది. ఎస్‌యు-57 తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత్‌లోకి తీసుకురావడం ద్వారా దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నది ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇక, భారత్-రష్యా సంయుక్త రక్షణ సహకారానికి ప్రతీకగా నిలిచిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైల్‌ను కూడా మరింత అభివృద్ధి చేయాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. బ్రహ్మోస్‌కు అదనపు సామర్థ్యాలు, కొత్త ఫీచర్లు జోడించి దాని పనితీరును పెంచడం గురించి చర్చలు జరుగుతున్నాయని పెస్కోవ్ తెలిపారు. ఇది కేవలం భారత సైనిక సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్తులో రక్షణ ఎగుమతులకు కూడా ఉపయోగపడే అవకాశం ఉంది. మోదీ, పుతిన్ చర్చలు రక్షణ రంగానికే పరిమితం కావు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, అణుశక్తి సహకారం, అరుదైన ఖనిజాల అన్వేషణ వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. భారత్-రష్యా సంబంధాలను సాంప్రదాయ ఆయుధ కొనుగోళ్లకు మించి సంయుక్త తయారీ, టెక్నాలజీ భాగస్వామ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో మరింత విస్తరించాలనే ప్రయత్నం కనిపిస్తోంది. సెప్టెంబర్ 12-13 తేదీల్లో న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. దీనికి ఒక రోజు ముందు మోదీ, పుతిన్ ద్వైపాక్షిక భేటీ జరగనుంది.

## గ్రేటర్ నొయిడా మేజిస్ట్రేట్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనల్లో పాల్గొన్నందుకు ఓ విద్యార్థికి గ్రేటర్ నొయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసు జారీచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తాము స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. వాటిని ఉల్లంఘించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. 'ఓ విద్యార్థికి మేజిస్ట్రేట్ నోటీసు ఎలా ఇస్తారు? విద్యార్థులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని మా ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. అయినప్పటికీ ఓ మేజిస్ట్రేట్‌కు అలా చేయడానికి ఎంత ధైర్యం?' అని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మండిపడింది. సుప్రీంకోర్టు తన అసాధారణ అధికారాలను ఉపయోగిస్తూ జూలైలో జరిగిన సీజేపీ ఆందోళనలకు సంబంధించి విద్యార్థులపై నమోదైన అన్ని కేసులనూ కొట్టివేయాలని ఈ నెల 1న ఆదేశాలు జారీ చేసింది. జూలై 20 నుంచి 25 మధ్య దేశ వ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఇకపై కొనసాగించరాదని, వాటిని అన్నిరకాలుగా క్లోజ్ చేస్తున్నట్టుగా పరిగణించాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఆ ఆందోళనలకు సంబంధించి భవిష్యత్తులో ఏ విద్యార్థిపైనా కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని పేర్కొంది. ఈ నేపథ్యంలో గ్రేటర్ నొయిడాకు చెందిన ఓ విద్యార్థి విషయంలో మేజిస్ట్రేట్ నోటీసు జారీచేసిన విషయాన్ని బిశ్వజిత్ భట్టాచార్య అనే సీనియర్ న్యాయవాది సుప్రీం న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనను దేశంలోని విద్యార్థులపై జరుగుతున్న ఓ ప్రయోగంగా అభివర్ణించారు భట్టాచార్య. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ధర్మాసనం జోక్యం చేసుకోవాలని కోరారు. దీనిపై సీజేఐ స్పందిస్తూ.. గౌతమ్‌బుద్ధ నగర్ జిల్లా మేజిస్ట్రేట్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ల నుంచి వివరణ కోరనున్నట్లు తెలిపారు. కాగా.. గౌతమ్‌బుద్ధ యూనివర్సిటీలో చదువుతున్న ఓ విద్యార్థికి ఈ నెల 4న ఈ నోటీసు జారీ అయింది. ప్రభుత్వ వ్యతిరేక సమాచారాన్ని ప్రచారం చేయడం సహా జంతర్‌మంతర్ వద్ద జరిగిన సీజేపీ ఆందోళనలో పాల్గొనాలని ఇతర విద్యార్థులను ప్రోత్సహించారంటూ ఆ నోటీసులో ఆరోపించారు. అయితే.. మరుసటి రోజే ఆ నోటీసును ఉపసంహరించుకున్నట్లు కోర్టుకు తెలిపారు.

## వారిపై ఉగ్ర కేసు ఎత్తివేయలేదు : ఎన్ఐఏ

### అమెరికా దేశస్థుడు మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ సహా ఏడుగురు విదేశీయులపై కేసు విచారణ కొనసాగుతోందని వెల్లడి




అమెరికా దేశస్థుడు మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ సహా ఏడుగురు విదేశీయులపై ఉగ్రవాద ఆరోపణలను పూర్తిగా ఉపసంహరించుకోలేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఇప్పటివరకు నిందితులపై దేశంలోకి అక్రమంగా ప్రవేశం, నివాసం, సంచరించడం వంటి నేరాలు రుజువు అయ్యాయన్నారు. దీనికి సంబంధించి ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారెనర్స్ యాక్ట్ (ఐఎఫ్ఏ) కింద ఎన్ఐఏ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిందని వెల్లడించారు. భారత్‌లోని సాయుధ గ్రూపులతో సంబంధాలు, ఉగ్ర కుట్ర ఆరోపణలతో వాన్‌డైక్‌తో పాటు మరో ఆరుగురు విదేశీయులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఈ కేసులో మంగళవారం నాడు ఏడుగురిపై ఐఎఫ్ఏ చట్టంలోని సెక్షన్లు 21, 23 కింద ఆ సంస్థ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఇందులో ఉపా నిబంధనలను ప్రస్తావించకపోవడంతో ఉగ్రవాద ఆరోపణలను ఎన్ఐఏ ఎత్తివేసిందన్న ప్రచారం మొదలైంది. ఈ ప్రచారంపై ఎన్ఐఏ వర్గాలు స్పందిస్తూ నిందితులపై ఉగ్రవాద దర్యాప్తును నిలిపివేయలేదని స్పష్టం చేశాయి. వారందరిపై యూఏపీఏ కింద దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నాయి. దర్యాప్తులో ఇప్పటివరకు స్పష్టంగా నిర్ధారణ అయిన నేరాలకు సంబంధించి మాత్రమే ప్రస్తుత ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు తెలిపాయి. ఉపా కింద నేరం రుజువయ్యే ఆధారాలు దర్యాప్తులో వెలుగులోకి వస్తే తదుపరి దశలో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉందని ఎన్ఐఏ వర్గాలు చెబుతున్నాయి. అంటే.. ప్రస్తుత ఛార్జ్‌షీట్‌లో ఉపా సెక్షన్లు లేకపోవడం కేసులోని ఉగ్రవాద కోణం పూర్తిగా ముగిసిందని అర్థం కాదని పేర్కొన్నాయి. సరైన ఆధారాలు లభిస్తే భవిష్యత్తులో ఉపా నిబంధనలనూ చేర్చే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నాయి.




## రైల్వే మౌలిక వసతులు మరింత బలోపేతం

### కేంద్ర కేబినెట్ కీలకనిర్ణయం

దేశంలో రైల్వే మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వేలో అత్యంత రద్దీగా ఉండే ఏడు హైడెన్సిటీ కారిడార్లను నాలుగు లైన్లుగా విస్తరించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు సుమారు రూ.11 వేల కోట్ల విలువైన మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేంద్రం తాజా నిర్ణయంతో ఢిల్లీ, హౌరా, హౌరా,ముంబై, ఢిల్లీ-ముంబై, ఢిల్లీ, గువాహటి, ఢిల్లీ, చెన్నై, హౌరా, చెన్నై, ముంబై-చెన్నై మార్గాల్లో ప్రస్తుతం ఉన్న రైల్వే నెట్‌వర్క్‌ను నాలుగు లైన్లకు పెంచనున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో దేశంలోని అనేక ప్రధాన నగరాలకు ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా ఐదు రాష్ట్రాల్లోని 14 జిల్లాలకు లబ్ధి చేకూరనుంది. దాదాపు 4,790 గ్రామాలకు రైలు కనెక్టివిటీ, రవాణా సామర్థ్యం పెరగనుంది. అలాగే సుమారు 56 లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రయోజనం కలగనుంది. కాగా, ఢిల్లీ, హౌరా మార్గంలో కాన్పూర్, ప్రయాగ్‌రాజ్, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్, పాట్నా, ఆసన్‌సోల్ వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి. ఢిల్లీ, ముంబై మార్గం మథుర, కోటా, రత్లాం, వడోదర, సూరత్‌లను కలుపుతుంది. ఢిల్లీ, చెన్నై మార్గంలో ఆగ్రా, గ్వాలియర్, ఝాన్సీ, భోపాల్, నాగ్‌పూర్, విజయవాడ వంటి నగరాలు ఉన్నాయి.

అలాగే ముంబై, చెన్నై మార్గం పుణె సహా పలు ముఖ్యమైన ప్రాంతాలను కలుపుతుంది. అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గాల్లో ఇకపై రైళ్ల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గనున్నాయి. అదనపు రైల్వే లైన్లు అందుబాటులోకి వస్తే ప్రస్తుతం ఉన్న మార్గాల్లో రైళ్ల సంఖ్యను పెంచేందుకు అవకాశం ఏర్పడుతుంది. దీంతో ప్రయాణికుల రైళ్లతోపాటు సరకు రవాణా రైళ్లనూ మరింత సమర్థమంతంగా నడిపేందుకు వీలు కలుగుతుంది. ముఖ్యంగా ఈ మార్గాలు బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు తదితర కీలక వస్తువుల రవాణాకు అత్యంత కీలకమైనవి. మల్టీట్రాకింగ్ పనులు పూర్తయితే అదనంగా ఏడాదికి 27 మిలియన్ టన్నుల మేర సరకు రవాణా సామర్థ్యం పెరగనుంది. ఈ సందర్భంగా రైల్వే మౌలిక వసతుల విస్తరణపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 12 ఏళ్లుగా రైల్వే ఆధునికీకరణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉన్న ఏడు ప్రధాన రైల్వే కారిడార్లను నాలుగు లైన్లుగా విస్తరించడంతోపాటు భవిష్యత్తులో అధిక రవాణా అవసరం ఉన్న మరిన్ని మార్గాల అభివృద్ధిపైనా దృష్టి సారిస్తున్నామని ఆయన చెప్పారు.

# ఇరాన్ చేతిలో యూఎస్ అండర్ వాటర్ డ్రోన్!




ఇరాన్: ఇరాన్ నావికాదళం తాజాగా సంచలన ప్రకటన చేసింది. యూఎస్‌కు చెందిన డైవ్-ఎల్‌డీ అనే మానవరహిత సబ్‌మెరైన్‌ను హోర్ముజ్ జలసంధిలో స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. ఇది ఒక స్వల్ప శ్రేణి సబ్‌మెరైన్ అని, నిఘా కార్యకలాపాల కోసం వినియోగిస్తారని చెప్పుకొచ్చింది. ఈ విషయాలు ఇరాన్ సైన్యానికి చెందిన పత్రిక సెపాహ్ న్యూస్‌లో తాజాగా ప్రచురితమయ్యాయి. అత్యాధునిక సాంకేతికతలు ఉన్న ఈ సబ్‌మెరైన్‌ను ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ ద్వారా స్వాధీనం చేసుకున్నామని ఇరాన్ ఘనంగా ప్రకటించింది. ఇరాన్‌కు చెందిన ఐదు ఆయిల్ ట్యాంకర్లను ధ్వంసం చేశామని అమెరికా నేవీ ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యాన్ని సంతరిం చుకుంది. ఈ వార్తలపై అమెరికా ఆచితూచి స్పందించింది. సముద్ర జలాల్లో నిఘా కార్యకలాపాల కోసం ఉద్దేశించిన అండర్ వాటర్ డ్రోన్‌లో నిన్న సాంకేతిక లోపం తలెత్తినట్టు పేర్కొంది. కానీ సాంకేతికలోపం తలెత్తిన అండర్ వాటర్ డ్రోన్ ఇరాన్‌కు చిక్కిందా? అన్న విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అయితే, ఆ డ్రోన్ పాతదని, అందులో అత్యాధునిక సాంకేతికతలు ఏవీ లేవని కూడా అమెరికా రక్షణ శాఖ కార్యాలయం పెంటగాన్ ప్రతినిధి పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిలో కార్యకలాపాల కోసం అమెరికా ఇటీవల కాలంలో మానవరహిత డ్రోన్లు, బోట్లపై ఎక్కువగా ఆధారపడుతోంది. తక్కువ ఖర్చుతో యుద్ధ చర్యలు చేపట్టడంతో పాటు తమ సైనికులకు ముప్పు తగ్గించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తోంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం డైవ్-ఎల్‌డీ పది రోజుల పాటు నిర్విరామంగా తన కార్యకలాపాలు నిర్వహించగలదు. నీటిలో గరిష్ఠంగా 19,700 అడుగుల లోతున సంచరిస్తూ నిఘా కార్యకలాపాలు చేపట్టగలదు. ఒక సబ్‌మెరైన్ ధర 2.5 మిలియన్ డాలర్లని సమాచారం.

## యుద్ధం గెలిచాక చమురు ధరలు డౌన్



వాషింగ్టన్ డీసీ: ఇరాన్‌తో జరుగుతున్న సైనిక ఘర్షణలో అమెరికా విజయం సాధించిన వెంటనే అంతర్జాతీయంగా చమురు ధరలు విపరీతంగా పడిపోతాయని యూఎస్ అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో గ్యాసోలిన్ (పెట్రోల్) ధరలు గ్యాలన్‌కు 2 డాలర్ల కంటే దిగువకు చేరుకుంటాయని ఆయన జోస్యం చెప్పారు. తన 'ట్రూత్ సోషల్' ప్లాట్‌ఫామ్‌లో ట్రంప్ ఈ మేరకు ఓ పోస్ట్ చేశారు. 'ఇరాన్‌తో యుద్ధంలో మనం విజయం సాధించిన వెంటనే మిగతా అన్ని ధరల్లాగే చమురు ధరలు కూడా వేగంగా కిందకు పడిపోతాయి. మొదట గ్యాలన్ వి3కు, ఆ తర్వాత ఏకంగా వి2 కంటే తక్కువకు చేరుకుంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు. అణు అస్త్రం ఉండనివ్వం: ఇరాన్ దగ్గర ఎట్టిపరిస్థితుల్లోనూ అణు ఆయుధాలు లేకుండా చేస్తామని ట్రంప్ స్పష్టం చేశారు. 'ఇదంతా చాలా వేగంగా జరుగుతుంది. ఇరాన్ ఎప్పటికీ అణు ఆయుధాన్ని కలిగి ఉండలేదు అని ఆయన రాసుకొచ్చారు.

### ఇరాన్ ప్రతీకార హెచ్చరికలు

మరోవైపు అమెరికా హెచ్చరికలపై ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాకర్ ఖాలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ ఇంధన వనరులపై అమెరికా ఎలాంటి సాహసాలకు ఒడిగట్టినా తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ చమురు, గ్యాస్ ఉత్పత్తి వ్యవస్థలు విశాలమైనవని.. దాడికి అవకాశమున్న ప్రాంతాల్లో ఉన్నాయని చెప్పారు. అలాగే పర్షియన్ గల్ఫ్ పరిసర ప్రాంతాల్లోని అమెరికా చమురు, గ్యాస్ కంపెనీలకు కూడా అంతే ముప్పు ఉందని గుర్తుచేశారు.'మాపై దాడి చేస్తే.. మీపై దాడి తప్పదు' తమ ఆస్తులపై దాడి చేస్తే తిరిగి అమెరికా ఆస్తులను దెబ్బతీస్తామని, ఇప్పటికే పనికిరాకుండా పోయిన అమెరికా సైనిక స్థావరాలను చూస్తే తమ సామర్థ్యం ఏంటో అర్థమవుతుందని ఖాలిబాఫ్ హెచ్చరించారు.

## టిబెట్‌లో భూప్రకంపనలు

### నేపాల్‌లో కంపించిన భూమి

నేపాల్: టిబెట్‌లో బుధవారం భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.3గా నమోదైందని యూరోపియన్ మెడిటేరియనియన్ సెస్మొలాజికల్ సెంట్రల్ తెలిపింది. భూమికి 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. టిబెట్‌లో వచ్చిన భూకంపం కారణంగా నేపాల్‌లో భూప్రకంపనలు సంభవించాయని వెల్లడించింది. అయితే, టిబెట్‌లో వచ్చిన భూకంపం తాలూకా తీవ్రత 5.0 మాత్రమేనని ఇండియాకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ తెలిపింది. భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందా లేదా అన్నదానిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. గత గురువారం కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.1గా నమోదైందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది.

## కాగ్నిజెంట్‌కు షాకిచ్చిన యూఎస్

*- పీఈఆర్ఎమ్ దరఖాస్తుల నిలిపివేత*

అమెరికా: ప్రముఖ టెక్ సంస్థ కాగ్నిజెంట్‌కు అమెరికా షాకిచ్చింది. నూతన పీఈఆర్ఎమ్ దరఖాస్తులను సమర్పించేందుకు కంపెనీకి అనుమతి నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంథొనీ డీఎస్పోసీతో ఈ విషయాన్ని ప్రకటిం చారు. కోల్డెరా అనే మరో సంస్థకు అనుమతిని కూడా నిలిపివేశామని చెప్పారు. ఉద్యోగ ఆధారిత వీసాలకు సంబంధించి ఇప్పటికే విస్తృత దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ విషయంలో తమ శాఖ అధికారులు శ్వేత సౌధం టాస్క్ ఫోర్స్‌తో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. వీసా నిబంధనల దుర్వినియోగంతో అమెరికా వర్కర్లకు ముప్పు ఎదురవుతుంటే సహించబోమని ఆంథొనీ డీఎస్పోసీతో స్పష్టం చేశారు. తప్పు చేసిన వారికి బేడీలు తప్పవని కూడా ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. తమ ఉద్యోగులకు అమెరికాలో గ్రీన్ కార్డు కోసం ప్రయత్నించే సంస్థలు ముందుగా కార్మిక శాఖ అనుమతి కోసం పీఈఆర్ ఎమ్ సర్టిఫికేషన్‌కు దరఖాస్తు చేస్తాయన్న విషయం తెలిసిందే. కార్మికశాఖ తాజా ఆదేశాల నేపథ్యంలో కాగ్నిజెంట్‌కు కొత్త పీఈఆర్ఎమ్ దరఖాస్తులను సమర్పించేందుకు అనుమతి ఉండదు. అయితే, ఇప్పటికే సమర్పించిన దరఖాస్తులపై తాజా ఆదేశాలు ప్రభావం ఉండబోదని కూడా తెలుస్తోంది. హెచ్-1బీ వీసా, పీఈఆర్ఎమ్ సర్టిఫికేషన్ల దుర్వినియోగం అవుతున్నాయన్న ఆరోపణలపై కార్మిక శాఖ ఇటీవల దర్యాప్తు ప్రారంభించింది. వీసా దరఖాస్తుల్లో మోసాలు, జీతాల విషయంలో మోసాలు, విదేశీ వర్కర్ల శ్రమ దోపిడీ తదితర ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నామని కార్మిక శాఖ గతంలో పేర్కొంది.







బ్రిటన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లో సమస్య

## 1000 విమానాల రద్దు

బ్రిటన్: ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లో సాంకేతిక సమస్య కారణంగా బ్రిటన్ వ్యాప్తంగా భారీ సంఖ్యలో విమానాలు రద్దు య్యాయని ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 తెలిపింది. మంగళవారం ఒక్కరోజే 1000 విమానాలు రద్దయ్యాయని వెల్లడించింది. విమానాలు రద్దు కావటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొంది. ఎయిర్‌పోర్ట్ రన్‌వేలపై, టెర్మినల్స్‌లో గంటలపాటు ఎదురు చూడాల్సి వచ్చిందని తెలిపింది. బ్రిటన్ నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీస్ అధికారులు స్పందిస్తూ.. మంగళవారం సాయంత్రానికి ఫ్లైట్ ప్రాసెసింగ్ సిస్టమ్‌లోని సమస్యను పరిష్కరించామని తెలిపారు. యూకే వ్యాప్తంగా రద్ద యిన విమానాలను క్లియర్ చేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. జోసీ డోనోగ్ అనే ప్రయాణికురాలు మీడియాతో మాట్లాడుతూ 'ఎయిర్‌పోర్టు నుంచి బయటపడటం.. ద్వీపం నుంచి బయటపడినట్లుగా అని పించింది. ఆ అనుభవం గురించి ఒక్కమాటలో చెప్పాలంటే.. పీడకల అని చెబుతాను' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. విమానాలు రన్‌వేపై ఆగిపోవటంతో లోపల ఉన్న ప్రయాణికు లు నరకం చూశారు. హీత్రూ నుంచి బాల్టిమోర్ వెళ్లాల్సిన బ్రిటీష్ ఎయిర్‌వేస్‌కు చెందిన విమానం రన్‌వేపై ఆగిపోయింది. లాంగ్ డిలే కారణంగా విమాన సిబ్బంది ప్రయాణికులకు పాస్తా, చికెన్ కర్రీ తినడానికి ఇచ్చారు. కిందకు దిగే అవకాశం లేకపోవటంతో కొంతమంది ప్రయాణికులు నిద్రపోగా.. మరి కొందరు సినిమాలు చూస్తూ గడిపారు.

# మరో పదేళ్లలో మనుషుల్ని ఏఐ చంపేయొచ్చు

### ఆంత్రోపిక్ పరిశోధకుడి సంచలన హెచ్చరిక



అమెరికా: కృత్రిమ మేధ అభివృద్ధిపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్‌కు చెందిన పరిశోధకుడు జాకబ్ కాక్సన్ సంచలన హెచ్చరిక చేశారు. మనుషులకంటే తెలివైన, తనను తాను నిరంతరం అభివృద్ధి చేసుకునే ఏఐ వ్యవస్థలు దశాబ్దం ముగిసేలోపే మానవాళికి తీవ్ర ముప్పుగా మారే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ ఆందోళనల కారణంగానే ఆంత్రోపిక్ నుంచి వైదొలుగుతున్నట్లు కాక్సన్ ప్రకటించారు. కాక్సన్ గత మూడు సంవత్సరాల్లో ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్ సంస్థల్లో ఏఐ మోడళ్ల శిక్షణకు సంబంధించిన పరిశోధనలు చేశారు. ఈ రెండు సంస్థలూ అత్యంత శక్తిమంతమైన, స్వయం-అభివృద్ధి చెందగల ఏఐని తయారు చేసేందుకు ప్రమాదకర పోటీలో పడ్డాయని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న ఏఐ మోడళ్ల గురించి కాకుండా.. భవిష్యత్తులో తనను తాను మెరుగుపరుచుకునే సూపర్ ఇంటెలిజె న్స్ ఏర్పడటమే తన ప్రధాన ఆందోళన అని ఆయన వివరించారు. అలాంటి వ్యవస్థలు మనుషుల సామర్థ్యాలను మించి వేగంగా అభివృద్ధి చెందితే వాటిని నియంత్రించడం కష్టమవుతుందని హెచ్చరించారు. ఆంత్రోపిక్ అలైన్‌మెంట్ సైన్స్ లీడ్‌గా ఉన్న ఇవాన్ హుబింగర్ కూడా కాక్సన్ తరహాలోనే స్పందించారు. తన వ్యక్తిగత అంచనా ప్రకారం, వచ్చే పదేళ్లలో మానవాళిని ఏఐ అంతం చేసే అవకాశం 10 శాతానికి మించి ఉందని అభిప్రాయ పడ్డారు. రికర్సివ్ సెల్ఫ్-ఇంప్రూవ్‌మెంట్ వల్ల సూపర్ ఇంటెలిజెన్స్ ఏర్పడటం మానవాళికి నిజమైన సవాల్ అని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఏఐ సంస్థలు పరస్పరం సమన్వయం చేసుకుని భద్రతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఆరంగేట్రంలోనే రికార్డ్

## వన్డే మ్యాచ్‌లో నమీబియాపై దక్షిణాఫ్రికా ఓపెనర్ సెంచరీ



దక్షిణాఫ్రికా యువ ఓపెనర్ జోర్డన్ హెర్మన్ చరిత్ర సృష్టించాడు. బుధవారం వన్డే అరంగేట్రంలో అత్యధిక స్కోరు చేసిన ప్రపంచ రికార్డును సమం చేశాడు. విండ్‌హోక్ వేదికగా నమీబియాతో జరిగిన తొలి వన్డేలో ప్రోటీస్ తరపున ఓపెనర్‌గా బరిలో దిగిన ఈ 24 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. హెర్మన్ 126 బంతుల్లో 150 పరుగులు చేయగా.. ఇందులో 17 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. 2025 ఫిబ్రవరి 10 సౌతాఫ్రికాకే చెందిన మాథ్యూ బ్రీట్జ్కీ తన వన్డే అరంగేట్రంలో న్యూజిలాండ్‌పై 148 బంతుల్లో 150 పరుగులు చేశాడు. తాజాగా అతడి ప్రపంచ రికార్డును హెర్మన్ సమం చేశాడు. వన్డే అరంగేట్రంలో వీరిద్దరి మినహా మరెవరూ 150 పరుగుల మార్కును తాకలేదు. ఈ ఘనత సాధించిన ఇద్దరూ ప్రోటీస్ ప్లేయర్లే కావడం విశేషం. వీరి తర్వాత వెస్టిండీస్ దిగ్గజం డెస్మండ్ హేన్స్ రెండో స్థానంలో ఉన్నాడు. 1978 ఫిబ్రవరి 22న ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో తన వన్డే అరంగేట్రంలో హేన్స్ 136 బంతుల్లో 148 పరుగులు చేశాడు. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 348 పరుగుల భారీ స్కోర్ చేసింది. 27 పరుగులకే ఓపెనర్ కానర్ ఎస్టర్‌హుయిజన్ (10) వికెట్ కోల్పోయినప్పటికీ.. మరో ఓపెనర్ అయిన హెర్మన్, టోనీ డి జోర్జి (72) కలిసి భారీ స్కోర్‌కు బలమైన పునాది వేశాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 166 బంతుల్లో 190 పరుగులు జోడించారు. అయితే వీరిద్దరూ ఔటైన తర్వాత సౌతాఫ్రికా స్కోర్ కాస్త నెమ్మదించింది. స్వల్ప వ్యవధిలోనే ఆ జట్టు నాలుగు వికెట్లు కోల్పోవడంతో కాస్త తడబాటుకు లోనైంది. అయినా 47వ ఓవర్‌లో 300 పరుగుల మార్కును క్రాస్ చేసింది.

చివరకు సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల కోల్పోయి 348 పరుగులు చేసింది. నమీబియా బౌలర్లలో పేసర్ రూబెన్ ట్రంపెల్మన్ 4 వికెట్లతో సత్తా చాటాడు. జె.జె.స్మిత్, గెర్హార్డ్ ఎరాస్మస్ చెరో వికెట్ సాధించారు. కాగా, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం సౌతాఫ్రికా నమీబియాలో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా జరిగిన టీ20 ట్రై సిరీస్‌లో సౌతాఫ్రికా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే.

**వన్డే అరంగేట్రం**
**అత్యధిక పరుగులు టాప్-5**

---

- మాథ్యూ బ్రీట్జ్కీ(దక్షిణాఫ్రికా)-150
- జోర్డాన్ హెర్మన్(దక్షిణాఫ్రికా)-150
- డెస్మండ్ హేన్స్(వెస్టిండీస్)-148
- రహ్మనుల్లా గుర్బాజ్(అఫ్ఘానిస్థాన్)-127
- మార్క్ చాప్‌మన్(హాంగ్‌కాంగ్)-124



## 25 బంతులు..డకౌట్

సాధారణంగా ఎవరైనా ప్రారంభంలో పరుగుల చేసేందుకు ఇబ్బంది పడతారు. కానీ ఓ బ్యాటర్ మాత్రం 25 బంతులు ఆడినా ఒక్క పరుగుకు కూడా చేయలేదు. చివరకు డకౌట్‌గా పెవిలియన్ చేరాడు. అది కూడా భారత వెటరన్ బ్యాటర్ కావడం గమనార్హం. ప్రస్తుతం ఇంగ్లండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్ డివిజన్-2 టోర్నీ జరుగుతుంది. ఇందులో డర్హమ్ జట్టు తరపున ఆడుతున్న భారత వెటరన్ మయాంక్ అగర్వాల్ ఆడుతున్నాడు. ఈ టోర్నీలో అగర్వాల్ ఆశించిన మేర రాణించడం లేదు. తాజాగా చెస్టర్-లె-స్ట్రీట్ వేదికగా మిడిలెక్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మయాంక్ తీవ్ర నిరాశపరిచాడు. సెకండ్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన అగర్వాల్.. బౌలర్లను ఎదుర్కొనేందుకు తీవ్ర ఇబ్బందిపడ్డాడు. 25 బంతులు ఎదుర్కొన్న మయాంక్.. తన ఇన్నింగ్స్ ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. మిడిలెక్స్ బౌలర్ సెబాస్టియన్ మోర్గాన్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి.. అగర్వాల్ పెవిలియన్ చేరాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. కాగా 35 ఏళ్ల ఈ కర్ణాటక ప్లేయర్ చివరగా 2022లో శ్రీలంకపై భారత్ తరపున మ్యాచ్ ఆడాడు. మొత్తంగా అతడు టీమిండియా తరపున 21 టెస్టు మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 36 ఇన్నింగ్స్‌లలో 1,488 పరుగులు సాధించాడు. ఇందులో ఆరు అర్ధ శతకాలు, నాలుగు సెంచరీలు ఉన్నాయి. అతడి కెరీర్ బెస్ట్ స్కోర్ 243 పరుగులగా ఉంది.

# యూఎస్ ఓపెన్‌లో అల్కరాజ్ ఔట్

- సెమీస్‌కు అమెరికా టెన్నిస్ స్టార్ షెల్టన్



యూఎస్ ఓపెన్ డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్‌కు ఊహించని షాక్ తగిలింది. అమెరికా టెన్నిస్ స్టార్ బెన్ షెల్టన్ చేతిలో ఐదు సెట్ల హోరాహోరీ పోరులో ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించాడు. నాలుగు గంటల 28 నిమిషాల పాటు జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో షెల్టన్‌పై 6-7(5), 6-1, 6-3, 1-6, 7-6(7) తేడాతో అల్కరాజ్ పరాజయం పాలయ్యాడు. అయితే అల్కరాజ్‌పై షెల్టన్‌కు ఇదే తొలి విజయం కావడం విశేషం. తొలి సెట్ నుంచే ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. టై బ్రేక్‌లో 7-5తో పైచేయి సాధించిన అల్కరాజ్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే ఆ తర్వాత షెల్టన్ తన పవర్ గేమ్‌తో విరుచుకుపడ్డాడు. రిటర్న్ పొజిషన్‌ను ముందుకు మార్చి.. బలమైన ఫోర్‌హ్యాండ్ షాట్లతో అల్కరాజ్‌ను ఇబ్బందుల్లోకి నెట్టాడు. రెండో సెట్‌ను ఏకంగా 6-1తో గెలుచుకున్నాడు. మూడో సెట్‌లోనూ అదే దూకుడును కొనసాగించిన షెల్టన్.. కీలక బ్రేక్ సాధించి 6-3తో సెట్‌ను సొంతం చేసుకున్నాడు. దీంతో మ్యాచ్‌లో 2-1 ఆధిక్యంలోకి వెళ్లాడు. మ్యాచ్ చేజారిపోతున్న దశలో అల్కరాజ్ తనదైన ఆటను చూపించాడు. నాలుగో సెట్‌లో బేస్‌లైన్ నుంచి షాట్లు కొడుతూ షెల్టన్‌పై ఒత్తిడి పెంచాడు. వరుస పాయింట్లతో దూసుకెళ్లి 6-1తో సెట్‌ను గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లాడు. ఉత్కంఠ భరితంగా సాగిన ఐదో సెట్‌లో సర్వ్‌ను ఎవరూ బ్రేక్ చేయలేకపోయారు. దీంతో మ్యాచ్ సూపర్ టై బ్రేక్‌కు చేరింది. చివరకు 10-7 తేడాతో షెల్టన్ సంచలన విజయాన్ని నమోదు చేశాడు. అయితే నాలుగు గంటల 28 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్ పూర్తి అయ్యే వరకు తెల్లవారు జామున 3.33 నిమిషాలు అయింది. దీంతో యూఎస్ ఓపెన్ చరిత్రలోనే అత్యంత ఆలస్యంగా ముగిసిన మ్యాచ్‌గా ఇది రికార్డుకెక్కింది. ఈ విజయంతో షెల్టన్ తన కెరీర్‌లో రెండోసారి గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. అల్కరాజ్ మాత్రం యూఎస్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకునే అవకాశాన్ని కోల్పోయి టోర్నీ నుంచి నిష్క్రమించాడు.

## ఆస్ట్రేలియా సిరీస్‌కు భారత్ 'ఏ' జట్టు

### హార్దిక్ పాండ్యకు అవకాశం



ఆస్ట్రేలియా-ఏ జట్టుతో మల్టీ డే, వన్డే సిరీస్‌లకు సంబంధించి బీసీసీఐ సెలక్షన్ కమిటీ భారత-ఏ జట్లను ప్రకటించింది. సెప్టెంబర్ 22 నుంచి పుదుచ్చేరి వేదికగా ఈ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. వన్డే సిరీస్‌లో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యకు అవకాశం కల్పించారు. అయితే తుది జట్టులో స్థానం దక్కించుకోవాలంటే అతను తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాలని బీసీసీఐ షరత్ పెట్టింది. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా బీసీసీఐ సీనియర్ ప్లేయర్లపై దృష్టి సారిస్తోంది. ఈ తరుణంలో హార్దిక్ ఫిట్‌నెస్, మ్యాచ్ ఆడే సన్నద్ధతపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బ్యాటింగ్, బౌలింగ్ పరంగా అతను జట్టుకు ఎంతవరకు ప్రయోజనం చేకూరుస్తాడనే దానిపై సెలక్టర్లు పరిశీలిస్తున్నారు. పుదుచ్చేరి వేదికగా సెప్టెంబర్ 22 నుంచి మల్టీ-డే మ్యాచ్‌లు ప్రారంభం కానుండగా, అక్టోబర్ 6 నుంచి వన్డే సిరీస్ షురూ కానుంది. మరోవైపు గిల్ సేన వెస్టిండీస్‌తో సెప్టెంబర్ 27, 30, అక్టోబర్ 3 తేదీల్లో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో హార్దిక్ పాండ్య దేశవాళీ 'ఏ' మ్యాచ్‌ల ద్వారా రాణించాలని, త్వరలో సీనియర్ జట్టులోకి రావాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.

**భారత వన్డే-ఎ జట్టు:**

ప్రియాంశ్ ఆర్య, సాయి సుదర్శన్, పడిక్కల్, రుతురాజ్, రజత్ పాటిదార్, కుష్‌గ్రా, నిశాంత్ సంధు, విప్రాజ్, అర్షిన్ కులకర్ణి, అర్షద్, నమన్ ధీర్, హార్దిక్, ప్రభుసిమ్రన్ సింగ్, గుర్నూర్‌నీత్ సింగ్, యశ్ ఠాకూర్

# తిలక్ వర్మ సెంచరీ మిస్

## ఈస్ట్ జోన్‌కు భారీ ఆధిక్యం



దులీప్ ట్రోఫీలో భాగంగా చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా ఈస్ట్-సౌత్ జోన్ జట్లు ఫైనల్ పోరులో తలపడుతున్నాయి. నాలుగో రోజు సౌత్ జోన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 336 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ తిలక్ వర్మ(99) ఒక్క రన్ తేడాతో సెంచరీ మిస్ చేసుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఈస్ట్ జోన్ 708 పరుగుల భారీ స్కోర్ చేసిన సంగతి తెలిసిందే. ఛేదనలో సౌత్ జోన్ బ్యాటర్లు తీవ్రంగా తడబడ్డారు. దీంతో ఈస్ట్ జోన్‌కు 372 పరుగుల ఆధిక్యం దక్కింది. దేవదత్ పడిక్కల్(62), తిలక్ వర్మ(99) మినహా ఎవరూ రాణించలేకపోయారు. సీవీ మిలింద్(43), నారాయణ్ జనదీశన్(32) పర్వాలేదనిపించారు. ఈస్ట్ బౌలర్లు ముకేశ్ కుమార్ 3, షమి, కురేషి, శిఖర్ మోహన్ తలో 2 రెండు వికెట్లు తీశారు. అంతకుముందు ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్ ఇషాన్ కిషన్(270) డబుల్ సెంచరీ, కుమార్ కుష్‌గ్రా(101) సెంచరీలతో ఆ జట్టు భారీ స్కోర్ చేసింది. భారీ ఆధిక్యమే ఉండటంతో ఈస్ట్ జోన్ జట్టు ఫాలో ఆన్ ఆడిస్తుందా? లేక వారే బ్యాటింగ్‌కు దిగుతారా? అనేది చూడాల్సి ఉంది.



## ఆసియా క్రీడల ప్రాంతంలో భారీ వరదలు

సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరగనున్న ఆసియా క్రీడలకు సర్వం సిద్ధమవుతోంది. సమ్మర్ ఒలింపిక్స్‌ను తలపించేలా ఈ మహా క్రీడా వేడుకకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అయితే పోటీల ప్రారంభానికి ముందే క్రీడలు జరిగే ప్రాంతాన్ని భారీ వర్షాలు ముంచెత్తడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. రికార్డు స్థాయి వర్షపాతం కారణంగా నగరంలోని పలు రోడ్లు, నివాస ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలో బస్సులు, సబ్‌వే సర్వీసులను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. అత్యవసర పునరావాస కేంద్రాలకు సుమారు 3,500 మంది తరలివెళ్లినట్లు సమాచారం. ఈ వరదల గురించి నగోయా నగర మేయర్ ఇచిరో హిరోసావా మీడియాతో మాట్లాడుతూ క్రీడాకారులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని స్పష్టం చేశారు. ఆసియా క్రీడల కోసం ముందుగానే నగోయా పట్టణానికి చేరుకున్న అథ్లెట్లు అందరూ క్షేమంగా ఉన్నారని వెల్లడించారు. తాత్కాలిక వసతి కోసం కంటైనర్లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల్లో సుమారు 400 మంది అథ్లెట్లు, సిబ్బందిని ఉన్నారని వెల్లడించారు.

# సంక్రాంతి రేసులోకి ప్రభాస్ ఫౌజీ?



పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. ఆయన నటిస్తోన్న చిత్రాలలో ఫౌజీ ఒకటి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాను మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి కథానాయికగా పరిచయం కాబోతోంది. 1940ల కాలం నాటి ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో ప్రభాస్ ఒక సైనికుడి పాత్రలో కనిపిస్తుండగా, ఇప్పటికే టాకీ పార్ట్‌తో పాటు రామోజీ ఫిల్మ్ సిటీలోని ప్రత్యేక సెట్స్‌లో భారీ అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణ కూడా శరవేగంగా జరిగింది. మొదట మేకర్స్ ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 3న విడుదల చేయడానికి అధికారికంగా రిలీజ్ డేట్‌ను లాక్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఫౌజీ అనుకున్న సమయానికి థియేటర్లలోకి రాకపోవచ్చు అనే వార్తలు సినీ వర్గాల్లో ఊపందుకున్నాయి. ఇంకా కీలకమైన భారీ షెడ్యూల్స్, విజువల్ ఎఫెక్ట్స్, వర్క్ బ్యాలెన్స్ ఉండటంతో మేకర్స్ అవుట్‌పుట్ విషయంలో ఎలాంటి తొందరపాటు పడకూడదని భావిస్తున్నా రట. అందుకే క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా ఉండేందుకు చిత్రాన్ని డిసెంబర్ స్లాట్ నుంచి వాయిదా వేయాలని చూస్తున్నట్లు టాక్. ఈ వాయిదా వల్ల సినిమా ఏకంగా డిసెంబర్ నుంచి ఒక నెల వెనక్కి జరిగి సంక్రాంతి రేసులోకి వెళ్లే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. నిజం చెప్పాలంటే ప్రభాస్ ఏ ఒక్క సినిమా కూడా అనుకున్న సమయానికి రాలేదు అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. బాహుబలి దగ్గర నుంచి రాజాసాబ్ వరకు వాయి దాల మీద వాయిదాలు పడుతూ రిలీజ్ అవుతూ ఉంటాయి. ప్రభాస్ సినిమాలకే ఎందుకు ఇలా అవుతుంది అనేది తెలియడం లేదని ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఫౌజీ ఖాళీ చేసిన డిసెంబర్ 3 రిలీజ్ డేట్‌ను దక్కించుకోవడానికి పలు మిడ్ రేంజ్ సినిమాలు పోటీ పడుతున్నాయి. టాలీవుడ్‌లో ఇప్పటికే విశ్వక్ సేన్ లెగసీ ఇప్పటికే డిసెంబర్ 4న వస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. నాగ చైతన్య వృషకర్మ, అలాగే దుల్కర్ సల్మాన్ శ్రీశ్రీ చిత్రాల మేకర్స్ ఈ స్లాట్‌పై కన్నేశారని, ఆయా చిత్రాలను డిసెంబర్ రేసులో నిలిపేందుకు ప్లాన్ చేసుకుంటున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. మరి ఈ సినిమాలు ఎలాంటి విజయాలను అందుకుంటాయి అనేది చూడాలి.


చైతన్య రథం సినిమా

గురువారం 10 సెప్టెంబర్ 2026 X


# ఓవర్సీస్‌లో 'ది ప్యారడైజ్' మాస్ జాతర



నేచురల్ స్టార్ నాని.. ఈ పేరుకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. విభిన్న కథలతో ప్రేక్షకులను అలరిస్తూనే, బాక్సా ఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేకమైన సామ్రాజ్యాన్ని సృష్టించుకు న్నారు. ముఖ్యంగా నానికి బలమైన మార్కెట్‌లలో ఓవర్సీస్, అందునా యూఎస్ మార్కెట్ చాలా ప్రధానమైంది. ఇక్కడ నాని క్రేజ్ మామూలుగా ఉండదు. మన దేశంలో కలెక్షన్ల పరంగా కాస్త అటుఇటుగా నిలిచిన సినిమాలు కూడా, యూఎస్‌లో మాత్రం సులభంగా 1 మిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను దాటేస్తుంటాయి. ఆ రేంజ్ స్టామినాను నాని అక్కడ సొంతం చేసుకున్నారు. ఇలాంటి సాలిడ్ స్టార్ పవర్ ఉన్న నాని నుంచి ఇప్పుడు ఒక మాస్ అండ్ పవర్ ప్యాక్డ్ ప్రాజెక్ట్ వస్తోంది. అదే 'ది ప్యారడైజ్'. ఇప్పటికే దసరా వంటి కల్ట్ హిట్ ఇచ్చిన టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు తారాస్థాయికి చేరా యి. నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్, భారీ తారాగణంతో ఈ చిత్రం రూపుదిద్దుకుం టోంది. ఈ సినిమా తాలూకా ప్రభావం అప్పుడే బాక్సాఫీస్ వద్ద స్పష్టంగా కనిపించడం ప్రారంభమైంది. సినిమాకు సంబంధించిన యూఎస్ మార్కెట్ అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కావడమే ఆలస్యం, అక్కడ టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడైపోతున్నాయి. ట్రేడ్ వర్గాలు కూడా ఊహించని విధంగా, చాలా తక్కువ సమయంలోనే ఈ సినిమా లక్ష డాలర్ల మార్క్‌ను అవలీలగా దాటేసి.. ఓవర్సీస్‌లో సరికొత్త సెన్సేషన్ సృష్టించింది. ఈ జోరు చూస్తుంటే, సినిమా థియేటర్లలోకి వచ్చే నాటికి 'ది ప్యారడైజ్' ఊహించని రేంజ్ ఓపె నింగ్స్ సాధించడం పక్కా అని ట్రేడ్ పండితులు ఖరారు చేస్తున్నారు. ఈ సినిమాపై అంచనాలు ఇంతలా పెరగడానికి మరో ప్రధాన కారణం మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్. ఇప్పటి వరకు రిలీజైన 'ఆయాషేర్, యేషనాగులు' సాంగ్స్ యూట్యూబ్ రికార్డులను బ్రేక్ చేస్తున్నాయి. శ్రీకాంత్ ఓదెల టేకింగ్, నాని రగ్గడ్ లుక్, దానికి తోడు అనిరుద్ అందించే మ్యూజిక్ ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనవ సరం లేదు. ఈ కాంబినేషన్ అనౌన్స్ అయినప్పటి నుంచే యూత్ లో విపరీతమైన క్రేజ్ వైబ్స్ క్రియేట్ అయ్యాయి. అన్ని హంగుల ను పూర్తి చేసుకుంటూ, ఈ సెప్టెంబర్ 24న 'ది ప్యారడైజ్' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో మొదలైన ఈ హవా చూస్తుంటే, నాని తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ కొట్టడానికి సిద్ధమవుతున్నారని స్పష్టమవుతోంది. మరి ఈ 'ప్యారడైజ్' బాక్సాఫీస్‌ను ఏ రేంజ్‌లో షేక్ చేస్తుందో చూడాలి.

# రణబాలి టీజర్ వచ్చేసింది

విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రం రణబాలి. టాక్సీవాలా వంటి విజయవంతమైన చిత్రంతర్వాత విజయ్ దేవరకొండ-రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కావడం వల్ల ఈ కాంబినేషన్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాను వచ్చే ఏడాది అక్టోబర్ 16న రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఇక ఈ చిత్రంలో హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లే విలన్‌గా నటించాడు. ఇప్పటికే ఈ చిత్రం నూకణిహా రిలీజైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా రణబాలి టీజర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. టీజర్ ఆద్యంతం ఆకట్టుకుం టుంది. 1876-1878 కాలంలో భారతదేశాన్ని కుదిపేసిన దారుణమైన కరువు, బ్రిటిష్ పాలన నేపథ్యంలో రణబాలి తెరకెక్కినట్లు టీజర్ ని చూస్తుంటే అర్థమవుతోంది. ఇది అన్నపూర్ణ దేశంరా.. అన్నానికి కరువేంది అనే డైలాగ్.. ఆ విజువల్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. అన్నపూర్ణ లాంటి భూమిపై ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే, బ్రిటిష్ వారి అణిచివేతకు, అన్యాయాలకు వ్యతిరేకంగా తన ప్రజలను కాపాడుకోవడానికి.. తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే ఒక తెగింపు ఉన్న యోధుడి ప్రయాణాన్ని టీజర్‌లో ఆవిష్కరించారు. సింగనమల బొబ్బిలి రణబాలిగా విజయ్ నట విశ్వరూపం చూపించాడు. రణబాలి భార్యగా రష్మిక కూడా ప్రాధాన్యత ఉన్న పాత్రలో మెరిసింది. టీజర్ అంతా ఒక ఎత్తు అయితే.. అజయ్-అతుల్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్ పీరియాడిక్ వాతావరణాన్ని చాలా ప్రభావవంతంగా ఆవిష్కరించాయి. విజయ్ దేవరకొండ రఫ్ అండ్ మాస్ లుక్‌తో పాటు ఆయన చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌లు టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచి సినిమాపై అంచనాలను పెంచే శాయి. ముఖ్యంగా సింగనమల బొబ్బిలి రణబాలిరా నీయక్కా అనే డైలాగ్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈసారి విజయ్ కచ్చితంగా హిట్ కొట్టేలా ఉన్నాడని నెటిజన్స్ చెప్పుకొస్తున్నారు. మరి విజయ్ కి రణబాలి ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



## కింగ్ 100 వర్సెస్ దాదా

# క్రిస్మస్‌కి.. మాస్ వార్!



టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త సమరానికి వేళయింది. దశాబ్దాలుగా వెండితెరను ఏలుతున్న ఇద్దరు సీనియర్ దిగ్గజాలు ఒకేసారి బరిలోకి దిగుతుండటంతో సినీ వర్గాల్లో ఉత్కంఠ తారా స్థాయికి చేరింది. ఒకవైపు నటసింహం నందమూరి బాలకృష్ణ.. మరోవైపు కింగ్ అక్కినేని నాగార్జున. రాబోయే క్రిస్మస్ సీజన్ కానుకగా డిసెంబర్ 24న ఈ ఇద్దరు స్టార్ హీరోలు బాక్సాఫీస్ రేసులో ముఖాముఖీ పోటీ పడబోతున్నారు. దీంతో థియేటర్లలో ఏ స్థాయి రికార్డులు బద్దలవుతాయోనని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రం కింగ్ 100తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. రా కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 24న రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రాగా, నాగార్జున మార్క్ స్టైలిష్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. దేవి శ్రీ ప్రసాద్ ఇస్తున్న బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ గా నిలవనుంది. గత ఏడాది నాగార్జున నటించిన 'కుబేర', 'కూలీ' సినిమాల్లో ఆయన పూర్తిస్థాయి సోలో హీరోగా కనిపించలేదు. అందుకే ఈ 100వ సినిమాపై అక్కినేని అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. పైగా ప్రస్తుతం అక్కినేని కాంపౌండ్‌లో మంచి టైమ్ నడుస్తోంది. 'తండేల్'తో నాగచైతన్య, 'లెనిన్'తో అఖిల్ వంద కోట్ల క్లబ్‌లో చేరడంతో, ఇప్పుడు కింగ్ నాగార్జున కూడా 'కింగ్ 100'తో బాక్సాఫీస్ వద్ద జెండా పాతడం ఖాయమని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. మరోవైపు నటసింహం నందమూరి బాలకృష్ణ 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత గోపీచంద్ మలినేని తో కలిసి చేస్తున్న చిత్రం దాదా. వృద్ధి సినిమాస్ పతా కంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే బయటకు వచ్చిన గ్లింప్స్ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఇందులో బాలయ్య బాబు మరోసారి పవర్‌ఫుల్ అండ్ స్టైలిష్ డాన్ పాత్రలో కనిపిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మాస్ ఎలిమెంట్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే గోపీచంద్ మలినేని-బాలయ్య కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో నందమూరి ఫ్యాన్స్ హంగామా మొదలైంది. ఈ 'దాదా' కూడా సేమ్ డిసెంబర్ 24నే థియేటర్లలోకి వస్తుండటంతో పోటీ ఆసక్తికరంగా మారింది.ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. నాగార్జున, బాలకృష్ణ తమ కెరీర్‌లో ఒకే రోజున నేరుగా పోటీ పడింది ఇప్పటివరకు ఒక్కసారే. 1996 సంక్రాంతి రేసులో బాలకృష్ణ 'వంశానికొక్కడు', నాగార్జున 'వజ్రం' సినిమాలు సరిగ్గా ఒకే తేదీన విడుదలయ్యాయి. ఆ పోరులో 'వంశానికొక్కడు' విజయం సాధించింది. మళ్లీ సుదీర్ఘ కాలం తర్వాత డిసెంబర్ 24న ఈ ఇద్దరు దిగ్గజాలు బాక్సాఫీస్ వద్ద ఒకే రోజున ఢీకొనబోతున్నారు. రెండు సినిమాలపై ఉన్న హైప్ చూస్తుంటే ఏ ఒక్కరూ తగ్గడానికి సిద్ధంగా లేరని స్పష్టమవుతోంది. ఒకవైపు కింగ్ 100వ సినిమా ల్యాండ్‌మార్క్ మూవీ కావడం, మరోవైపు బాలయ్య మాస్ స్ట్రైక్ ఉండటంతో క్రిస్మస్ రేసు హాట్ హాట్‌గా మారింది. మరి ఈ ఇద్దరిలో ఎవరి సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

